




# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 105, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 శుక్రవారం - 17 - మే - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

భారత పర్యాటకులకు గుడ్‌న్యూస్..

## శ్రీలంకలో ఫోన్‌పే సేవలు..!




ఢిల్లీ : యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లావాదేవీ సంస్థ ఫోన్‌పే శ్రీలంకలో సేవలను ప్రారంభించింది. లంకాపేతో కలిసి సేవలను అందించనున్నట్లు ఫోన్‌పే ప్రకటించింది. ఇకపై భారతీయులు ఫోన్ పే యాప్‌తో లంకా పే క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ పే చేసి పే చేయచ్చని పేర్కొంది. మిగతా..2లో

## కొవాగ్జిన్ టీకాతోనూ దారుణమైన దుష్ప్రభావాలు!




బెనారస్ హిందూ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి

కౌమారదశలో ఉన్న మహిళలకు ఏఈఎస్ఐ ముప్పు

వెంటాడే శ్వాసకోస సమస్యలు

ఫుట్‌బాల్‌కు భారత దిగ్గజం

## సునీల్ ఛెత్రీ వీడ్కోలు.. జూన్ 6న చివరి మ్యాచ్




ఢిల్లీ : భారత్‌లో ఫుట్‌బాల్‌కు పర్యాయ పదంగా మారిన సునీల్ ఛెత్రి (39) అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు గురువారం వీడ్కోలు ప్రకటించాడు. జూన్ 6న కోల్‌కతాలో కువైట్‌తో జరగనున్న ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫైయింగ్ మ్యాచ్ తనకు చివరిదని పేర్కొ న్నాడు. రెండు దశాబ్దాల కెరియర్‌లో భారత్ జట్టుకు అత్యధిక కాలం కెప్టెన్‌గా వ్యవహరించిన ఛెత్రీ మిగతా..2లో

## సతీసమేతంగా మహారాష్ట్రలో చంద్రబాబు పర్యటన




కొల్హాపూర్ లో శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన చంద్రబాబు దంపతులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చంద్రబాబు, నారా భువనేశ్వరి

అనంతరం షిరిడీ పయనం

అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు సతీసమేతంగా మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు నేడు కొల్హాపూర్ లోని మిగతా..2లో

## మాట మీద కట్టుబడి ఉండేలా

# 'మాఫీ'పై రేవంత్ పట్టు

- అవసరమైన నిధులను సమీకరించే ప్రయత్నాల్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు టార్గెట్లు
- పంద్రాగస్టు నాటికి రుణమాఫీని అమలు చేయాల్సిందేనని తేల్చేశారు
- రేవంత్ చెప్పినట్లుగా రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయగలిగితే పెద్ద ఎత్తున మైలేజీ ఖాయమన్న మాట వినిపిస్తోంది




హైదరాబాద్ : మాట ఇవ్వటం ఒక ఎత్తు. దాన్ని నెరవేర్చటం మరో ఎత్తు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుల్ క్లారిటీతో ఉన్నారు. ఎన్నికల వేళ పలువురు దేవుళ్ల పేరుతో మొక్కు పెట్టి మరీ.. పంద్రాగస్టు నాటికి రైతు రుణమాఫీని మిగతా..2లో

## మళ్లీ జగనే సీఎం.. కేంద్రంలో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకూడదని కోరుకుంటున్నాం




23 ఎంపీ స్థానాలను వైసీపీ గెలుచుకుంటుందన్న అమర్ నాథ్

జగన్ కోసం వైసీపీ శ్రేణులు ఎంతో కష్టపడ్డాయని కితాబు

ఏపీలో కేఏ పాల్, కాంగ్రెస్ పార్టీ ప్రభావం ఒకటేనని ఎద్దేవా

అమరావతి: ఏపీ ఎన్నికల్లో వైసీపీ వన్ సైడ్ విక్టరీని సాధించబోతోందని మిగతా..2లో

## 35 స్థానాల్లో కూటమి గెలుస్తుంది





అమరావతి : ఏపీలో కూటమి అధికారంలోకి రాబోతోందని టీడీపీ నేత సోమిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 135 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలవ బోతున్నారని చెప్పారు. వైసీపీకి ఘోర పరాభవం తప్పదని అన్నారు. జగన్ కు తల్లి, ఇద్దరు చెల్లెళ్లు కూడా వ్యతిరేకంగా మిగతా..2లో

## తనలాగే అందరూ కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో రేవంత్ రెడ్డి ఉన్నారు




- విద్యుత్ ఉద్యోగులపై సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండించిన హరీశ్ రావు
- కరెంట్ కోతల విషయంలో సీఎం తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించడం లేదని విమర్శ
- ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేస్తున్నారని ఆగ్రహం

## జగనన్న విద్యా దీవెన, ఆసరా నిధుల విడుదల




డీబీటీ నిధుల విడుదలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

ఒక్కరోజే ఆసరాకు రూ.1480 కోట్లు

జగనన్న విద్యా దీవెనకు రూ.502 కోట్ల నిధులు విడుదల

అమరావతి : డీబీటీ పథకాల నిధుల విడుదలకు ఎన్నికల సంఘం (ఈసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మిగతా..2లో

## టీడీపీ వైసీపీ మధ్య

# హోరాహోరీ పోరు







## మరి ఈ 52 సీట్లలో ఎవరికి ఎక్కువ దక్కుతాయి

అమరావతి : ఈసారి ఎన్నికలు విభిన్నంగా జరిగాయి. ఏపీలో ఉన్న సీట్లు 175 అయితే దాన్ని రీజియన్లుగా చూస్తే నాలుగు కీలకమైన ప్రాంతాలుగా చెప్పుకోవాలి. అవి ఉత్తరాంధ్రా జిల్లాలు, మధ్యాంధ్రా జిల్లాలు, దక్షిణ కోస్తా జిల్లాలు, రాయల సీమ జిల్లాలుగా విభజించాల్సి ఉంటుంది. ఉత్తరాంధ్రా జిల్లాలు 2014లో ఏపీ రాజకీయాలను మలుపు తిప్పాయి. మొత్తం 34 అసెంబ్లీ సీట్లలో పాతిక సీట్లను టీడీపీ కూటమికి ఆనాడు ఇవ్వడం ద్వారా చంద్రబాబు సీఎం అయ్యేలా చూశాయి. మధ్యాంధ్రా అంటే అచ్చంగా గోదావరి జిల్లాలు. ఈ ప్రాంతాలలో మరో ముప్పయి నాలుగు అసెంబ్లీ సీట్లు ఉంటే వీటిని కూడా 2014లో టీడీపీ ఎక్కువ శాతం గెలుచుకుని అధికారంలోకి సులువుగా మిగతా..2లో

# చరిత్ర సృష్టించబోతున్నాం..

ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లిన జగన్

ఐప్యాక్ ప్రతినిధులతో అరగంట సేపు భేటీ

ఎన్నికల తర్వాత యావత్ దేశం మనవైపు చూస్తుందని వ్యాఖ్య




అమరావతతి : ఏపీలో వైసీపీ మరోసారి ప్రభంజనం సృష్టించబోతోందని సీఎం జగన్ అన్నారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని చెప్పారు. గత ఎన్నికల కంటే వైసీపీ అధిక సీట్లలో గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మనం చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. విజయవాడ బెంజ్ సర్కిల్ లో ఉన్న ఐప్యాక్ కార్యాలయానికి జగన్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల ఫలితాలను అంచనా వేశారు. దాదాపు అరగంట సేపు ఐప్యాక్ ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ సీట్లు, 22 ఎంపీ సీట్లను గెలిచామని... ఈసారి అంతకన్నా ఎక్కువ సీట్లు గెలుస్తామని జగన్ అన్నారు. ప్రశాంత్ కిశోర్ ఆలోచించలేనన్ని సీట్లు మనకు వస్తాయని చెప్పారు. జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాల తర్వాత యావత్ దేశం మనవైపు చూస్తుందని అన్నారు. వచ్చే ప్రభుత్వంలో ప్రజలకు మరింత మేలు చేద్దామని చెప్పారు. రానున్న రోజుల్లో వైసీపీ, ఐప్యాక్ ప్రయాణం ఇలాగే ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నికల్లో వైసీపీ కోసం ఐప్యాక్ పొలిటికల్ కన్సల్టెంట్ గా పని చేసిన సంగతి తెలిసిందే.

## ఏపీలో హింసాత్మక సంఘటనలు... బాధ్యులు ఎవరు ?




# ఓటమి భయంతోనే ఈ దాడులు

ఏపీలో ఎన్నడూ లేని విధంగా భారీ పోలింగ్ సాగింది

రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ వంతుగా ప్రయత్నం చేశాయి

ఇపుడు ఒక వైపు పోలింగ్ సాగుతూండగానే ఈ అల్లర్లు

అమరావతి : ఏపీలో ఎన్నడూ లేని విధంగా భారీ పోలింగ్ సాగింది. అది శుభ సూచకం. ప్రజాస్వామ్యానికి ఊతమిచ్చే చర్యగా దానిని అంతా చూస్తున్నారు. దాంతో ఓటర్లలో చైతన్యం తీసుకుని వచ్చి పోలింగ్ బూత్ ల దాకా నడిపించిన కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా మెచ్చుకుంటున్నారు. అలాగే రాజకీయ పార్టీలు మిగతా..2లో

### భారత పర్యాటకులకు గుడ్‌న్యూస్..

# శ్రీలంకలో ఫోన్‌పే సేవలు..!

మొదటి పేజి తరువాయి

లంకాపేతో కలిసి సేవలను అందించ నున్నట్లు ఫోన్‌పే ప్రకటించింది. ఇకపై భారతీయులు ఫోన్ పే యాప్‌తో లంకా పే క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ పే చేసి పే చేయచ్చని పేర్కొంది. శ్రీలంక అంతటా యూపీఐ సేవలను వినియోగించువకోచ్చని పేర్కొంది. శ్రీలంక పర్యటనకు వెళ్లే భారతీయ పర్యటాకులు నగదును తీసుకు వెళ్లనవసరం లేదని చెప్పింది. కరెన్సీ మారకం రేటును చూపుతూ.. మొత్తం భారత రూపాయిలో డెబిట్ అవుతుందని పేర్కొంది. శ్రీలంక వెళ్లే భారతీయ పర్యాటకులకు సురక్షితమైన చెల్లింపు పద్ధతిని ఉపయోగించి లావాదేవీలు జరపవచ్చని ఫోన్‌పే ఇంటర్‌నేషనల్ పేమెంట్స్ సీఈవో రితేష్ పాయ్ పేర్కొన్నారు. లంకాపే సహకారంతో సేవలు అందిస్తున్నామన్నారు. లంకాపే సీఈఓ చన్నా డి సిల్వా మాట్లాడుతూ.. భారతీయ పర్యాటకులు, బిజినెస్ ప్రయాణీకులకు శ్రీలంక పర్యటన సమయంలో చెల్లింపు అనుభవాన్ని మెరుగుపరిచే దిశలో ఇది కీలక అడుగు అన్నారు. ఫోన్ పేతో కలిసి వారికి సేవలు అందిస్తుండడంపై సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ శ్రీలంక గవర్నర్ నందలాల్ వీరసింగ్ సైతం స్పందించారు. పోటీతత్వాన్ని, శ్రీలంక వ్యాపారులకు ప్రయోజనాలను పెంపొందిస్తుందన్నారు. భారత హైకమిషనర్ సంతోష్ ఝా మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య యూపీఐ సేవలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు.

# కొవాగ్జిన్ టీకాతోనూ దారుణమైన దుష్ప్రభావాలు!

ఢిల్లీ : ఆస్ట్రాజెనెకా తయారీ కొవిషీల్డ్ టీకా తీసుకున్న వారిలో త్రోంబోసిస్ వంటి దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయంటూ ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించి అందరినీ షాక్‌కు గురిచేసింది. తాజాగా, భారత తయారీ కొవాగ్జిన్ టీకా కూడా అంత సురక్షితం కాదని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. అలెర్జీ వంటి సమస్యలతో బాధపడుతున్న కౌమార దశలో ఉన్న మహిళలపై ఈ టీకా తీవ్ర దుష్పరిణామాలు చూపిస్తోందని, వారికి అడ్వెర్స్ ఈవెంట్స్ ఆఫ్ స్పెషల్ ఇంటెరెస్ట్ (ఏఈఎస్ఐ) ముప్పు పొంచి ఉందని హెచ్చరించింది. బనారస్ హిందూ యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం వివరాలు 'స్ప్రింగర్ లింగ్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. అధ్యయనంలో భాగంగా కౌమారదశలో ఉన్న 635 మంది, 291 మంది పెద్దలు సహా మొత్తం 1,024 మందిపై అధ్యయనం నిర్వహించారు. ఏడాది పాటు వీరిపై నిర్వహించిన అధ్యయనంలో పలు దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. కౌమారదశలో ఉన్న వారిలో 47.9 శాతం మంది, 42.6 శాతం మంది పెద్దలు వైరల్ అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (శ్వాసకోశ సమస్య)కు గురైనట్టు తేలింది.

ఏఈఎస్ఐ అంటే?

నిపుణులు చెబుతున్న దాని ప్రకారం.. ఏఈఎస్ఐ అనేది ప్రత్యేకమైన ప్రతికూల ఘటనల సమాహారం. టీకాల కారణంగా ఇది సంభవించే అవకాశం ఉంది. కొంతమందికి రోగనిరోధకత తర్వాత కూడా వచ్చే అవకాశం ఉంది. అనాలిలాక్సిస్, మయోకార్డిటిస్, త్రోంబోసిస్ (రక్తం గడ్డకట్టడం, ప్లేట్‌లెట్లు పడిపోవడం) వంటివి ఏఈఎస్ఐకి కొన్ని ఉదాహరణలు. ఇందులోనే కొన్ని కేసుల్లో స్ట్రోక్, గులియన్-బారే సిండ్రోమ్ వంటివి కూడా స్వల్పంగా కనిపిస్తాయి. ఏఈఎస్ఐ బారినపడిన మహిళల్లో రుతుక్రమం, మస్కులోస్కెలటల్ వంటివాటి గతితప్పడం కనిపిస్తాయి. కాబట్టి కొవాగ్జిన్ వ్యాక్సిన్ తీసుకున్న మహిళల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలని కోరారు.

# ఫుట్‌బాల్‌కు భారత దిగ్గజం సునీల్ ఛెత్రీ వీడ్కోలు.. జూన్ 6న చివరి మ్యాచ్

మొదటి పేజి తరువాయి

జూన్ 6న కోల్‌కతాలో కువైట్‌తో జరగనున్న ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫైయింగ్ మ్యాచ్ తనకు చివరిదని పేర్కొ న్నాడు. రెండు దశాబ్దాల కెరియర్‌లో భారత్ జట్టుకు అత్యధిక కాలం కెప్టెన్‌గా వ్యవహరించిన ఛెత్రీ సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్టు ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించాడు. క్వాలిఫయర్స్‌లో గ్రూప్-ఎలో నాలుగు పాయింట్లతో భారత్ రెండో స్థానంలో ఉండగా, ఖతర్ అగ్రస్థానంలో ఉంది. ఈ 19 ఏళ్ల కెరియర్‌లో జ్ఞాపకాలు కర్తవ్యం, ఒత్తిడి, అపారమైన ఆనందం కలయిక అని ఛెత్రీ గుర్తుచేసుకున్నాడు. దేశం కోసం ఇన్ని మ్యాచ్‌లు ఆడతానని ఎప్పుడూ అనుకోలేదన్నాడు. మంచి, చెడు కోసం తానెప్పుడూ ఆడలేదని, దేశాన్ని గెలిపించేందుకే ఆడానని వివరించాడు. దేశం కోసం ఆడిన ప్రతి మ్యాచ్‌ను ఎంజాయ్ చేశానన్న ఛెత్రీ.. కువైట్‌తో మ్యాచ్ చాలా ఒత్తిడితో కూడుకున్నదని, తర్వాతి రౌండ్‌కు అర్హత సాధించేందుకు తమకు మూడు పాయింట్లు అవసరమని పేర్కొన్నాడు. రిటైర్మెంట్ నిర్ణయం బాధాకరమే అయినా నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. మార్చిలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌తో ఛెత్రీకి 150వ మ్యాచ్. గువాహటిలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 1-2తో ఓటమి పాలైంది. 2005లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అరంగేట్రం చేసిన ఛెత్రీ 94 గోల్స్ సాధించి ఇండియా ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా రికార్డులకెక్కాడు. అంతేకాదు, ప్రస్తుత ఆటగాళ్లలో దిగ్గజాలైన క్రిస్టియానో రోనాల్డో, లియోనల్ మెస్సీ తర్వాత అత్యధిక గోల్స్ సాధించిన మూడో ఆటగాడిగా రికార్డు సాధించాడు.

# తనలాగే అందరూ కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో రేవంత్ రెడ్డి ఉన్నారు

హైదరాబాద్ : అందరూ తనలాగే కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కానీ అలాంటి ఆలోచనలు మానుకొని ఆయన పాలనపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యుత్ కోతల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులపై, తనపై ముఖ్యమంత్రి రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేయడం విడ్డూరమన్నారు. విద్యుత్ రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడలేక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఇరవై నాలుగు గంటలూ నిరంతర విద్యుత్ అందించేందుకు... బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు సరిపోయేలా విద్యుత్ సరఫరా చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి నెపాన్ని ఉద్యోగుల పైకి నెట్టాలనే ఆలోచన తప్ప... విద్యుత్ కోతలు లేకుండా సరిదిద్దాలనే ఆలోచన లేదన్నారు. విద్యుత్ ఉద్యోగులను నిందించే చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కాగా, విద్యుత్ కోతలకు కొందరు విద్యుత్ ఉద్యోగులే కారణమని, హరీశ్ రావు వారితో పవర్ కట్స్ చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే!

# జగనన్న విద్యా దీవెన, ఆసరా నిధుల విడుదల

మొదటి పేజి తరువాయి

ఒక్కరోజే ఆసరాకు రూ. 1480 కోట్లు, జగనన్న విద్యా దీవెన కింద రూ. 502 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయవచ్చని ఈసీ జవహర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు పథకాల లబ్ధిదారులకు నిధులు మంజూరు చేశారు. మిగిలిన పథకాలకు కూడా నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. కాగా, గతంలో టీడీపీ ఫిర్యాదులతో పోలింగ్?కు ముందు డీబీటీ కింద నిధుల విడుదలను సీఈఓ ముఖేష్ కుమార్ మీనా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మే 13న పోలింగ్ ముగిసిన తరువాత నిధుల విడుదలకు ఈసీ ఆమోదించింది. దీంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఈసీ ఆదేశాల మేరకు మే 15న ఆసరా, జగనన్న విద్యా దీవెన కింద రూ. 1982 కోట్ల రూపాయలు నగదు లబ్ధిదారుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసింది. మిగిలిన పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు కూడా రెండు, మూడు రోజుల్లో డీబీటీ విధానం ద్వారా నిధులు విడుదల చేస్తామని సీఎస్ తెలిపారు. దీంతో విద్యార్థులు, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సతీసమేతంగా మహారాష్ట్రలో చంద్రబాబు పర్యటన

మొదటి పేజి తరువాయి



చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు నేడు కొల్హాపూర్ లోని శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శిం చారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వర్గాలు చంద్ర బాబు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చంద్రబాబు, నారా భువనేశ్వరి షిరిడీ పయనమయ్యారు. అక్కడ సాయినాథుడి దర్శనం చేసుకోనున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు గతేడాది స్కిల్ కేసులో అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 53 రోజుల పాటు జైల్లో ఉన్న ఆయన, విడుదల అనంతరం తరచుగా ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత రాజకీయ కార్యకలాపాలతో ముమ్మరంగా గడిపిన చంద్రబాబు, పోలింగ్ పూర్తయ్యాక మళ్లీ పుణ్యక్షేత్రాల బాటపట్టారు.

# టీడీపీ వైసీపీ మధ్య హోరా హోరీ పోరు

మొదటి పేజి తరువాయి




అవి ఉత్తరాంధ్రా జిల్లాలు, మధ్యాంధ్రా జిల్లాలు, దక్షిణ కోస్తా జిల్లాలు, రాయల సీమ జిల్లాలుగా విభజించాల్సి ఉంటుంది. ఉత్తరాంధ్రా జిల్లాలు 2014లో ఏపీ రాజకీయాలను మలుపు తిప్పాయి. మొత్తం 34 అసెంబ్లీ సీట్లలో పాతిక సీట్లను టీడీపీ కూటమికి ఆనాడు ఇవ్వడం ద్వారా చంద్రబాబు సీఎం అయ్యేలా చూశాయి. మధ్యాంధ్రా అంటే అచ్చంగా గోదావరి జిల్లాలు. ఈ ప్రాంతాలలో మరో ముప్పయి నాలుగు అసెంబ్లీ సీట్లు ఉంటే వీటిని కూడా 2014లో టీడీపీ ఎక్కువ శాతం గెలుచుకుని అధికారంలోకి సులువుగా రాగలిగింది. ఇక దక్షిణ కోస్తా జిల్లాలలో గుంటూరు క్రిష్ణా ఆనాడు టీడీపీ కొమ్ము కాస్తే వైసీపీకి నెల్లూరు, ప్రకాశం జిల్లాకు అండగా నిలిచాయి. అంతే కాదు రాయలసీమ జిల్లాలు కూడా వైసీపీ వైపే నిలబడ్డాయి. అదే 2019లో చూస్తే కనుక ఆ రీజియన్ ఈ రీజియన్ అన్న తేడా లేకుండా అన్నీ కూడా వైసీపీకి జై కొట్టాయి.అందుకే 151 సీట్లలో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఇపుడు 2024 ఎన్నికల్లో ఏమి జరిగింది అన్నదే చర్చగా ముందుకు వస్తోంది. ఈసారి నెల్లూరు ప్రకాశం జిల్లాలలో టీడీపీ వైసీపీ మధ్య హోరా హోరీ పోరు ఉంది అని అంటున్నారు. అయినా ఒకింత వైసీపీదే ఆధిపత్యం అని అంటున్నారు. గుంటూరు కృష్ణా జిల్లాలలో టీడీపీకి ఆధిపత్యం ఉంటుందని లెక్క వేస్తున్నారు. అయినా 2014 నాటి కంటే వైసీపీ పరిస్థితి మెరుగ్గానే ఉంటుంది అని అంటున్నారు. అదే తీరున గోదావరి జిల్లాలను చూస్తే ఇక్కడ టీడీపీ కూటమి ప్రభావం హెచ్చుగా ఉంది అని అంటున్నారు. అయితే వైసీపీ రహిత రాజకీయం మాత్రం జరగదని ఆ పార్టీ తనదైన వాటాను పొందుతుందని అంటున్నారు. ఉత్తరాంధ్రాలో హోరా హోరీ పోరు సాగుతోంది. అయితే ఇక్కడ ఉన్న ముప్పయి నాలుగు అసెంబ్లీ సీట్లలో రెండు పార్టీలకు బలం ఉంది. ఎస్టీ సీట్లు కూడా అధికంగా ఉన్నాయి. రెండు ఎస్సీ సీట్లు ఉన్నాయి. ఎస్టీ ఎంపీ సీటు కూడా ఉంది. ఇలా అన్నీ చూసుకుంటే ఉత్తరాంధ్రాలోనూ కొన్ని అటూ ఇటూగా రెండు పార్టీలు పంచుకుంటే అపుడు మ్యాజిక్ ఫిగర్ కి ఎవరు చేరువ కావాలన్నా కీలక తీర్పు ఇచ్చేది రాయలసీమ మాత్రమే అవుతుంది అని అంటున్నారు. రాయలసీమలో నాలుగు జిల్లాలు ఉన్నాయి. కడప కర్నూలు, అనంతపురం, చిత్తూరు. ఈ నాలుగింటిలో రెండింట వైసీపీకి ఈ రోజుకీ ఆధిక్యత ఉందని అంటున్నారు. అవి కర్నూల్,కడపగా చెబుతున్నారు. ఇక మిగిలింది చిత్తూరు, అనంతపురం. ఇందులో అనంతపురంలో టీడీపీ బలం పుంజుకుందని, అలాగే చిత్తూరులో 2019లో చంద్రబాబు ఒక్కరే గెలిచారు కానీ ఈసారి 14 అసెంబ్లీ సీట్లకు గానూ టీడీపీ తన వాటాను తీసుకుంటుందని అంటున్నారు. అయితే మొత్తం రాయలసీమలో ఉన్న 52 సీట్లలో మెజారిటీ సీట్లు ఏ పార్టీకి దక్కితే వారే రేపటి ఎన్నికల్లో కింగ్ గా మారే చాన్స్ ఉందని అంటున్నారు. ఎందుకంటే ఇంత పెద్ద ఎత్తున సీట్లు ఇచ్చే రీజియన్ అయితే ఏపీలో లేదు అని అంటున్నారు. మరి ఈ 52 సీట్లలో ఎవరికి ఎక్కువ దక్కుతాయి అంటే కూటమి పెద్దల నుంచి వస్తున్న జవాబు ఈసారి సీన్ మొత్తం మారింది కాబట్టి టీడీపీ కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని చెబుతున్నారు. అంటే ముప్పయి దాకా కూటమి సీట్లు సాధిస్తుంది అని అంటున్నారు. అదే జరిగితే వైసీపీ ఆశలు గల్లంతు అవుతాయి. కానీ వైసీపీకి హార్డ్ కోర్ జిల్లాలు గా ఉన్న రాయలసీమలో అలాంటి పరిస్థితి ఎన్నడూ ఉండదని ఎంత తగ్గినా 35 సీట్లకు వైసీపీ తగ్గదని ఆ పార్టీ నేతలు అంటున్నారు. మరి ఎవరికి ఎన్ని సీట్లు వస్తాయో చూడాల్సి ఉంది. ఎందుకంటే ఈ 52 సీట్లలో ఎవరికి 30 నుంచి 35 దాకా వస్తాయో వారికి మ్యాజిక్ ఫిగర్ అయిన 88 నంబర్ ని టచ్ చేయడం చాలా ఈజీ టాస్క్ అవుతుంది అన్నది ఒక విశ్లేషణ.

# ఏపీలో హింసాత్మక సంఘటనలు... బాధ్యులు ఎవరు ?

మొదటి పేజి తరువాయి

ప్రజాస్వామ్యానికి ఊతమిచ్చే చర్యగా దానిని అంతా చూస్తున్నారు. దాంతో ఓటర్లలో చైతన్యం తీసుకుని వచ్చి పోలింగ్ బూత్ ల దాకా నడిపించిన కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా మెచ్చుకుంటున్నారు. అలాగే రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ వంతుగా ప్రయత్నం చేశాయి. అది ఫలవంతం అయింది. ఇదిలా ఉంటే ఏపీలో పోలింగ్ ఒక పక్కన జరుగుతూంటే పల్నాడు జిల్లాలో మంటలు చెలరేగాయి. మాచర్ల లో మారణ కాండ సాగింది. సత్తెనపల్లి గురజాల ఇలా చాలా చోట్ల చోటు చేసుకున్న సంఘటనలు అన్నీ చూసిన వారికి ఏమి జరుగుతోందో అర్థం కాలేదు. అలాగే చిత్తూరు జిల్లా చంద్రగిరి తిరుపతిలలో కూడా ఉద్రిక్తతలు చెలరేగాయి. మరో వైపు చూస్తే కడప జిల్లాలోని జమ్మలమడుగులో అగ్గి రాజుకుంది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఘర్షణలు భీకరమైన స్థాయిలో జరిగాయి. ఇవన్నీ చూసునపుడు ఏపీలో ఏమి జరుగుతోంది అన్న చర్చ అయితే రాక మానదు, పోలింగ్ రోజుకే ఇది పరిమితం కాలేదు. 13న పోలింగ్ జరిగితే 15వ తేదీ వచ్చినా దాడులు ఉద్రిక్తతలు అలాగే సాగుతున్నాయి. సాధారణంగా పోలింగ్ రోజున గొడవలు జరుగుతాయి. ఆ తరువాత కౌంటింగ్ రోజున ఫలితాలు చూసుకుని తమకు ఓటేయని గ్రామాల మీద కోపం పెంచుకోవడం గతంలో జరిగేది. ఇపుడు ఒక వైపు పోలింగ్ సాగుతూండగానే ఈ అల్లర్లు చూసిన వారు ఆశ్చర్యపోతున్నారు. పల్నాడు జిల్లాలో గొడవలు జరిగితే బాధితులు ఇళ్ళు వదిలి పొలాలలో దాక్కున్నారు. అలాగే ఒక కోవెల ఉంటే అక్కడ తలదాచుకున్నారు. ఇక కేంద్ర పోలీస్ బలగాలు ఉండగానే లెక్కలేని తనంలో పెట్రో బాంబులు వేసుకున్నారు. వాహనాలకు నిప్పటించారు. కర్రలు రాళ్ళు ఇతర మారణాయుధాలతో వీధుల్లో స్వైర విహారం చేశారు. ఈ రకమైన సంఘటననలు టీవీలలో చూసిన వారు ఏపీలోనే ఉన్నామా అని ఒకటికి రెండు సార్లు అనుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఎందుకు ఇంతలా దాడులు జరుగుతున్నాయన్నది చూస్తే కనుక రాజకీయ కక్షలే అని అంటున్నారు ఎలక్షనీరింగ్ లో ఆధిపత్య పోరుతో మొదలైన గొడవలు కాస్తా పాత కక్షలకు బయటకు తీసుకోవడంతో అవి తారస్థాయికి చేరుకున్నాయని అంటున్నారు. ఇదిలా ఉంటే గొడవలకు అధికార వైసీపీ విపక్ష టీడీపీ ఒకరి మీద మరొకరు ఆరోపణలు చేసుకుంటూ వస్తున్నారు. ఓటమి భయంతోనే ఈ దాడులు చేయిస్తున్నారు అన్నది రెండు పార్టీలలోనూ కామన్ పాయింట్ గా ఉంది. అయితే వైసీపీ నేతలు బయటపడ్డారు మీడియా ముందుకు వచ్చి నరసరావుపేట నుంచి పోటీ చేస్తున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అలాగే వైసీపీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కాసు మహేష్ రెడ్డి వంటి వారు అయితే తమ ఓట్లు వేయించుకోకుండా పోలీసుల మద్దతుతో టీడీపీ క్యాడర్ రెచ్చిపోయారు అని ఆరోపించారు. ఇంకో వైపు చూస్తే టీడీపీకి చెందిన నరసారావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు తో పాటు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వంటి వారు వైసీపీకి ఓటమి తప్పదని తెలిసి వచ్చిందని అందుకే ఈ విధంగా అసహనంతో దాడులకు తెర లేపారని విమర్శించారు. తమ ఓట్లు పడనీయకుండా చేయడానికే ఇదంతా అని వారు ఆరోపించారు. ఇక ఇదే విషయం మీద డీజీపీని వైసీపీ నేతలు మంత్రులు కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ పోలీసులు కొందరు టీడీపీకి అనుకూలంగా మారిపోయి వైసీపీకి మద్దతు ప్రాంతాలలో అలజడి సృష్టించారని ఆరోపించారు. మాజీ మంత్రి పేర్ని నాని అయితే ఒక రిటైర్డ్ అధికార్ దీపక్ మిశ్రాను ఏపీలో ఎన్నికల కోసం పోలీస్ అబ్జర్వర్ గా నియమించారని పై స్థాయి నుంచి పోలీసులకు టీడీపీకి అనుకూలంగా పనిచేయమని వత్తిళ్ళు వచ్చాయని చెబుతున్నారని అన్నారు. దాని ఫలితమే అలజడులు ఘర్షణలు చెలరేగాయని, వీటి మీద తగిన చర్యలు కోసం డీజీపీని



ఆశ్రయించామని వారు చెప్పుకొచ్చారు. ఎవరు ఏమి చెప్పినా ఏపీలో లా అండ్ ఆర్డర్ కట్టు తప్పింది అని అంతా అంగీకరిస్తున్న విషయం. ఏపీలో ఆగని హింస మీద కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. సీఎస్ ని డీజీపీని స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఏపీలో చావో రేవో అన్నట్లుగా సాగిన ఈ ఎన్నికల్లో ఘర్షణలు సాగుతాయని అంతా ఊహించారు. దానికి తగినట్లుగా చర్యలు తీసుకోవడంలోనే వ్యవస్థల వైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. ఇక్కడ రాజకీయ పార్టీలు తమ స్వార్ధం కోసం తెగించి పనిచేస్తాయి. ఎందాకైనా వెళ్తాయి. కానీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. కానీ అలా జరగలేదు అని ఎన్నికల తీరు భారీగా జరిగిన హింసాత్మక ఘటనలు తెలియచేస్తున్నాయి. భారీ పోలింగ్ జరిగింది అని సంబరపడాలా లేక ఏపీ పరువు తీసే విధంగా హింస సాగిందని కొబ్బరి కాయల మాదిరిగా తలకాయలు పగిలిపోయాయని బాధపడాలా అన్నది పెద్ద ప్రశ్న. దీనికి బాధ్యులు ఎవరు అంటే ఈ ప్రశ్నకు జవాబు జాగ్రాత్తగా ఆలోచిస్తే ఎవరికి వారికే తోస్తుంది.

# మాట మీద కట్టుబడి ఉండేలా 'మాఫీ'పై రేవంత్ పట్టు

మొదటి పేజి తరువాయి

ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుల్ క్లారిటీతో ఉన్నారు. ఎన్నికల వేళ పలువురు దేవుళ్ల పేరుతో మొక్కు పెట్టి మరీ.. పంద్రాగస్టు నాటికి రైతు రుణమాఫీని అమలు చేస్తామని చెప్పటం తెలిసిందే. ఎన్నికల పర్వంలో కీలకమైన పోలింగ్ ముగిసిన రెండో రోజున అధికారులతో రివ్యూ పెట్టిన ఆయన.. ఎట్టి పరిస్థతుల్లోనూ ఇచ్చిన మాట తప్పకూడదని.. పంద్రాగస్టు నాటికి రుణమాఫీని అమలు చేయాల్సిందేనని తేల్చేశారు. అందుకు అవసరమైన నిధులను సమీకరించే ప్రయత్నాల్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులకు టార్గెట్లు ఇచ్చేశారు. భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలన్న ముఖ్యమంత్రి రేవంత్.. రుణమాఫీకి సంబంధించి రాజస్థాన్.. మహారాష్ట్ర.. ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాల్ని అధ్యయనం చేయాల్సిందిగా కోరారు. ఎన్నికల హామీల్లో భాగంగా రైతుల రుణమాఫీపై రేవంత్ పలు ధఫాలుగా హామీలు ఇవ్వటం తెలిసిందే. అయితే.. భారీ మొత్తం అవసరమైన నేపథ్యంలో రుణమాఫీ హామీ అమలు సాధ్యం కాదన్న మాట బలంగా వినిపిస్తోంది. విపక్షాలు సైతం ఇదే అంశాన్ని ప్రచారం చేయటం తెలిసిందే. అయితే.. తాను ఇచ్చిన మాట మీద నిలబడే వాడినన్న విషయాన్ని అందరికి



అర్థమయ్యేలా చేసేందుకు వీలుగా చేతల్లో పనులు షురూ చేశారు రేవంత్. ఎన్నికల హామీలో భాగంగా రూ.2 లక్షల వరకున్న రుణాన్ని మాఫీ చేస్తామని.. అది కూడా విడతల వారీగా కాకుండా ఏకమొత్తంలో చేస్తామని చెప్పటం తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున ఆశలుపెట్టుకున్నారు అన్నదాతలు. ఎన్నికల వేళ పూర్తిగా ప్రచారం.. రాజకీయ అంశాలతో బిజీగా ఉన్న రేవంత్.. ఇప్పుడు పాలన మీద ఫోకస్ పెంచారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సానుకూల సంకేతాలు పంపేందుకు వీలుగా.. తన ప్రయారిటీ రుణమాఫీ మీదనే అన్న విషయాన్ని తరచూ చెబుతున్నారు. రేవంత్ చెప్పినట్లుగా రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయగలిగితే పెద్ద ఎత్తున మైలేజీ ఖాయమన్న మాట వినిపిస్తోంది.

# మళ్లీ జగనే సీఎం.. కేంద్రంలో ఎవరికీ మ్యాజిక్ ఫిగర్ రాకూడదని కోరుకుంటున్నాం

మొదటి పేజి తరువాయి

అమర్ నాథ్ 23 ఎంపీ స్థానాలను వైసీపీ గెలుచుకోవడం ఖాయమని చెప్పారు. వైసీపీ ఎంపీల అవసరం ఉండే ప్రభుత్వమే కేంద్రంలో ఉండాలని... కేంద్రంలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దాటకూడదని కోరుకుంటున్నామని అన్నారు. ఈ ఎన్నికలను మూడు రాజధానులపై రిఫరెండంగా తీసుకుంటామని చెప్పారు. విశాఖలోనే జగన్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జగన్ మళ్లీ సీఎం కావాలని వైసీపీ శ్రేణులు ఎంతో కష్టపడ్డాయని అమర్ నాథ్ కితాబునిచ్చారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా జగన్ కోసం ప్రచారంలో పాల్గొన్నారని అన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో పోలింగ్ జరిగిందని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు పడిందని ప్రచారం చేసుకుంటున్నారని... ఇందులో వాస్తవం లేదని అన్నారు. ఓటమిని తట్టుకోలేక టీడీపీ దాడులకు తెగబడుతోందని మండిపడ్డారు. జగన్ హయాంలో 85 శాతం మంది లబ్ధి పొందారని... అందుకే తాము విజయంపై ధీమాగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో కేఏ పాల్ ప్రభావం ఎంతో... కాంగ్రెస్ ప్రభావం కూడా అంతేనని ఎద్దేవా చేశారు.

# 35 స్థానాల్లో కూటమి గెలుస్తుంది


మొదటి పేజి తరువాయి

135 స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలవ బోతున్నారని చెప్పారు. వైసీపీకి ఘోర పరాభవం తప్పదని అన్నారు. జగన్ కు తల్లి, ఇద్దరు చెల్లెళ్లు కూడా వ్యతిరేకంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు అహంకారానికి, ఆత్మగౌరానికి మధ్య జరిగినవని చెప్పారు. అరాచక పాలనను తరిమికొట్టేందుకు ఓటింగ్ శాతం కట్టలు తెంచుకుందని అన్నారు. దాడులకు పాల్పడుతూ.. అరాచకం సృష్టిస్తున్న వైసీపీ నేతలు ఇకనైనా తగ్గాలని లేదంటే జూన్ 4 తరువాత తగిన మూల్యం చెల్లించుకుంటారని సోమిరెడ్డి హెచ్చరించారు. చట్టాన్ని జగన్ కాళ్ల కింద నలిపేశాడని... ఐఏఎస్, ఐపీఎస్ లను కూలీల కింద మార్చారని విమర్శించారు. శాసన సభలో తీసుకున్న నిర్ణయాలను చెత్తబుట్టలో పడేశారని అన్నారు. నాడు బీహార్ ఎలా ఉందో నేడు ఏపీని అలా తయరు చేశారని దుయ్యబట్టారు. బయటికి వెళితే ఏపీ అంటే తలదించుకునే పరిస్థితికి జగన్ దిగజార్చారని చెప్పారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వైసీపీ 100 సీట్లలో గెలుస్తుందని ఊకదంపుడు ప్రసారాలు చేసుకుంటోందని విమర్శించారు. దుర్మార్గంగా దాడులు జరుగుతున్నా సాక్షి తప్పుడు కథనాలు ప్రసారం చేయడం సిగ్గుచేటని అన్నారు. ఎలక్షన్ కమిషన్ డీజీపీని, చీఫ్ సెక్రటరీని పిలిచి మందలించిన చరిత్ర ఏ రాష్ట్రంలో జరగలేదని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ ఎవరి చేతిలో ఉంటే బాగుంటుందో ఓటర్లకు తెలుసు, అందుకే వ్యయాన్ని లెక్కచేయకుండా దూర ప్రాంతాల నుండి వచ్చి ఓట్లు వేశారని చెప్పారు. దీన్ని జీర్ణించుకోలని వైసీపీ నేతలు దగ్గర ఉండి దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రావడం పక్కా. 135 సీట్లతో టీడీపీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కడపలో కూడా వైసీపీ ఓడిపోబోతుందని అన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకు నిధులు విడుదల

అమరావతి : సార్వత్రిక ఎన్నికల వేళ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సంక్షేమ పథకాల అమలు నిధుల విడుదలను ఈసీ అడ్డుకుంది. అయితే, ప్రస్తుతం పోలింగ్ ముగిసినందున డీబీటీ పథకాలకు అధికారులు నిధులు విడుదల చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఆసరా పథకానికి రూ.1,480 కోట్లు, జగనన్న విద్యాదీవెన కింద సంపూర్ణ ఫీజు రింబర్స్ మెంట్ కోసం రూ.502 కోట్లు విడుదలయ్యాయి. ఈ పరిణామంతో లబ్ధిదారులకు అందజేస్తున నగదు బదిలీ ప్రక్రి పున: ప్రారంభమైంది. అదేవిధంగా పథకాలకు కూడా మరో రెండు రోజుల్లో నిధులు విడుదల చేయనున్నట్లు ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. కాగా, జనవరి నుంచి మార్చి వరకు ఆరు పథకాలకు సంబంధించి రూ.14 వేల కోట్లను ప్రభుత్వం లబ్ధిదారులకు విడుదల చేసింది. అయితే, ఎన్నికల దగ్గరికి రాగానే నగదు విడుదల చేయకుండా అధికార పార్టీ తీరా పోలింగ్ వరకు చూశారని, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అందరీ ఖాతాల్లో జమ చేసేందుకు సిద్ధమయ్యారని టీడీపీ ఆరోపించింది. ఈ విషయంపై ఈసీకి ఫిర్యాదు చేయగా.. వారు నిధుల విడుదలను పోలింగ్ అయ్యేంత వరకు నిధులు విడుదల చేయకూడదంటూ ఆదేశాలు జారీ చేశారు.

# ఎన్నికల ఎఫెక్ట్.. హైదరాబాద్ కాలుష్యం తగ్గింది!



హైదరాబాద్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణకు చెందిన ఓటర్లు చాలా మంది రెండు, మూడు రోజుల ముందుగానే హైదరాబాద్ వదిలి సొంతూళ్లకు వెళ్లారు. దీంతో మే 13న హైదరాబాద్‌లో కాలుష్యం భారీగా తగ్గింది. ఈ మేరకు తాజాగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు విడుదల చేసింది. మే 11 వ తేదీన గాలిలో పార్టిక్యులేట్ మేటర్ (పీఎం)-2.5 సూక్ష్మకణాలు క్యూబిక్ మీటర్‌కు 45 మైక్రోగ్రాములు కాగా, పోలింగ్‌కు ముందు రోజు 22, పోలింగ్ రోజున 21, మరుసటి రోజు 48 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా గణాంకాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే పార్టిక్యులేట్ మేటర్ (పీఎం)- 10 సూక్ష్మకణాలు మే 11న క్యూబిక్ మీటర్‌కు 130 మైక్రోగ్రాములు కాగా, మే 12న 44, మే 13న 41, మే 14న 80 మైక్రోగ్రాములు ఉన్నది. ఇంధనం కాల్చడం వల్ల వాహనాల నుంచి వెలువడే విషపూరిత వాయువు నైట్ర స్ ఆక్సైడ్ మే 11న క్యూబిక్ మీటర్‌కు 30.3 మైక్రోగ్రాములు ఉండగా, మే 12న 25.9, మే 13న 27.4, మే 14 25.7 మైక్రోగ్రాములు ఉన్నది. సాధారణ రోజుల్లో నగరంలో రోజుకు పీఎం 2.5 సూక్ష్మకణాలు క్యూబిక్ మీటర్‌కు 60, పీఎం 10 సూక్ష్మకణాలు క్యూబిక్ మీటర్‌కు 100 మైక్రోగ్రాములు ఉంటాయని నివేదికలో పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం
# అందచేసిన ప్రముఖ సంఘ సేవకులు
జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్(**గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండల్ చిన్న గొట్టిముక్కల గ్రామం, వార్డు సభ్యుడు బానోతు కిషన్ నాయక్ తండ్రి బానోతు తుక్య నాయక్ మరణించిన సంగతి తెలుసుకున్న మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి వారి సొంత నిధులనుండి 10,000/-ఆర్థిక సహాయం చేశాడు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నువ్వుల దశరథ, మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, వార్డ్ మెంబర్ సలీం, యాదగిరిరావు, పాపయ్య చారి, గుమ్మడి ఎల్లయ్య, గౌస్, నర్సింగ్ నాయక్, బాలు నాయక్, గబ్బర్ తదితరులు పాల్గొన్నారు

# మండల సభ బహిష్కరణ





నల్లబెల్లి (**గౌతమ్ న్యూస్ ):** ఈరోజు ఎంపీపీ ఊడుగుల సునీత అధ్యక్షతన జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. వరి ధాన్యం కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మండల సభ బహిష్కరించిన ప్రజాప్రతినిధులు . రైతులను వంచించిన కాంగ్రెస్ కు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చిన జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఈ సమావేశానికి స్వప్న హాజరు కాగా ఎంపీటీసీ సభ్యులతో కలిసి మండల సభను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ నేడు రైతులను మోసం చేస్తుందన్నారు ప్రస్తుతం రైతులు కష్టపడి పండించిన వరి పంటలో కేవలం సన్నరకం వారి ధాన్యానికి మాత్రమే 500 బోనస్ చెల్లిస్తామని చెప్పడం రైతులను దగా చేయడమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతుల పండించిన ప్రతి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని లేదంటే రైతుల పక్షాన ప్రజా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

## వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టబద్రుల పోటీ దారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి
### జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని, తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలను పాటించాలని, ఎన్నికల సంఘం జారీచేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించి ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇతర ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఒకే విధంగా ఉంటుందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా ఎం సి సి అమల్లో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు వారి ప్రచారంలో కులం, మతం, ఎదుటి వ్యక్తులను దూషించడం, ప్రార్థనా స్థలాలలో ప్రచారం వంటివి చేయకూడదని, ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని, ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం, హోర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని, ర్యాలీలు ఇతర వాటికి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులకు ఆటంకం కలిగించవద్దని, ఎవరిని భయపెట్టకూడదని, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఇచ్చే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలలో ప్రచారం నిర్వహించుకుంటే ఏఆర్వో ములుగు ఆర్డీఓ ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతులు లేకుండా ప్రచారం నిర్వహిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని, వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే సందేశాలు, కులం, మతం, వంటివి లేకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే 1950 ద్వారా తెలియజేయవచ్చని , సి- విజిల్ ద్వారా మద్యం, నగదు వంటివి ఎక్కడైనా పంపిణీ చేస్తున్నట్లయితే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాల పరిధిలో 6587 మంది పురుషులు, 3712 మంది మహిళలు మొత్తం 10299 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. జిల్లాలో 7 సెక్టార్లు, 7 రూట్ లలో విభజించి, జిల్లా వ్యాప్తంగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బ్యాలెట్ జంబో బాక్సులు 17 సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేకున్నప్పటికీ తప్పనిసరిగా అభ్యర్థులు లెక్కలను నిర్వహించాలని, ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఉంటుందని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచంలో ఎక్కువ మరణాలకు కారణం
# అత్యంత చిన్న కీటకం దోమ
మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఈరోజు సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్ గారి ఆధ్వర్యంలో వైద్య మరియు ఐసిడిఎస్ సిబ్బంది తో టేకులపల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి గారు మాట్లాడుతూ ఇప్పటికీ ప్రపంచంలో ఎక్కువమంది మరణానికి కారణం అవుతున్నది అత్యంత చిన్న కీటకం దోమ అని దోమల వృద్ధికి అనుకూలమైన అపరిశుభ్రమైన పారిశుద్ధ్య పరిస్థితులు మానవుడే కల్పిస్తున్నాడని దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలని గ్రామంలోని ప్రతీ ఇల్లు ప్రతీ వీధి అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకుని ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా డ్రైడే పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని కోరారు ఆడ ఎడిస్ఈజిప్టై అనే దోమ కుట్టడం ద్వారా వచ్చే ఈ డెంగ్యూ వ్యాధి తీవ్రమైన జ్వరం తలనొప్పి కనుగుడ్డు వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి కండరాలు, ఎముకలు మరియు కీళ్లల్లోనొప్పులు ఒంటి మీద దద్దుర్లు వాంతులు వంటి లక్షణాలు ఉంటాయని నిర్లక్ష్యం చేసినట్లయితే డెంగ్యూ హేమరేజ్ ఫీవర్ లో ముక్కులో నుండి పండ్ల చిగుళ్లలో నుండి రక్తస్రావం, రక్తస్రావంతో కూడిన మలమూత్రంలు ఉంటాయని కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్దేశించిన దినాలలో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు టీ హబ్ ద్వారా ఉచితంగా చేస్తామని ఈ సందర్భంగా వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ నాగు బండి వెంకటేశ్వర్లు గుజ్జ విజయ ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ సక్కుబాయి, ఏఎన్ఎం లు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి మెజార్టీ సీట్లు కాటమోని కృష్ణ గౌడ్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలు సాధిస్తుందని వనపర్తి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జర్నల్ సెక్రటరీ కాటమోని కృష్ణ గౌడ్ ఆశా భావం వ్యక్తం చేశారు, తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలలో ఎన్నికలు జరిగినా నేపథ్యంలో యువత, విద్యావంతులు, రైతులు మహిళలు, బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపారని అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు, 17 పార్లమెంటు స్థానాలకు గాను 9 స్థానాలు బిజెపి పార్టీ కైవాసం చేసుకుంటుందని ఆయన కంఠాపదంగా చెప్పారు, రోజు రోజుకు తెలంగాణలో బిజెపి గాలి వీస్తుందని గ్రామీణ ప్రాంతాలతో సైతం పట్టణ ప్రాంతాల్లో కూడా బిజెపి ప్రభంజనం తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు, ఇందుకు ప్రధాన కారణం ఈ దేశాన్ని మనం రక్షించుకోవాలని ఉగ్రవాదుల దాడులు ఇతర దేశాల యుద్ధాలు భారతదేశం పైన గత పది సంవత్సర కాలం నుంచి ఎన్నడు కూడా ఈ దేశం అల్లకల్లో లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఈ దేశ ప్రజలు జీవిస్తున్నారంటే ఇందుకు ప్రధాన కారణం ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన ప్రధాన కారణమన్నారు, గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ దేశాన్ని 50 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశంలో ఎమర్జెన్సీ అల్లకల్లోలాలు ఉగ్రవాదుల దాడులు జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనకు ప్రధాన కారణం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశానికి ప్రధానమంత్రిగా చేసిన సందర్భంలో ఉగ్రవాదుల దాడులకు ప్రాణాలు కోల్పోయారని దీని బట్టి చూస్తే ఈ దేశ భద్రతకు ప్రధానమంత్రికే భద్రత లేనప్పుడు దేశ ప్రజలకు ఏ విధంగా భద్రత ఉంటుందని కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగినటువంటి ప్రతి సంఘటన కూడా ఈ దేశ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారని తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో అదే జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు, తెలంగాణలో కూడా గత కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాలు ఈ రాష్ట్రాన్ని మూడు ముక్కలు ఆరు చెక్కలు అనే విధంగా గోకుల్ చాట్ బాంబు పేలుళ్లు, లుంబిని పార్క్ బాంబు పేలులకు ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటే ఈ రాష్ట్రం కూడా మరో పాకిస్తాన్ గా మారక తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అందుకే దేశంలోని యావత్ యువత చదువుకున్న ప్రతి మేధావి బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం తథ్యమని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఊహించని సీట్లు గెలవడం ఖాయమని అన్నారు, ఇప్పటికైనా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నాయకులు తమ తమ తప్పుడు విధానాలను మానుకోవాలని తప్పుడు ప్రచారాలను లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లోటి చేసిన సంగతి ప్రజలకు బాగా తెలుసు అన్నారు,

# అన్నా రేవంతన్న నీ మాటే తుపాకిరన్న!!

## ముఖ్యమంత్రి మాటకు తిరుగులేదు!!
## ప్రజల లో విశ్వాసం ఉంది!
## మాట తప్పుతే అదే గతి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కే , చంద్రశేఖర రావు, మాటల తూటాలకు బలైన ప్రజలు నమ్మకంతో పది సంవత్సరాలు అధికారాన్ని కట్టబెట్టారు, ఇదే తరుణంలో గత



ప్రభుత్వం తప్పు చేసిందా చేయలేదా అన్న సంగతి పక్కన పెట్టినప్పటికీ 2023 డిసెంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా తెలంగాణ రాష్ట్రంలో ఒక ఊపు చంద్రశేఖర రావు అంటే భిన్నంగా మాటలకు తూటాలు పెక్కు పేల్చి "అన్నా రేవంత్ అన్న"నీ మాటే తుపాకీ రన్న అనే పాటకు రేవంత్ రెడ్డి మాటలకు ప్రసంగానికి ప్రజలు ఒక్కసారిగా కెసిఆర్ మాటలను తుపాకి రాముడు మాటలుగా ప్రజలు గమనించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారు, ఎంతో అష్ట కష్టాల మీద కేసీఆర్ ప్రభుత్వానికి గద్దె దింపడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు అది కూడా అష్ట కష్టాలు తక్కువ మెజార్టీతో నా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు, ఓట్ల శాతం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు కలిగిన పార్టీగా అవతరించడం గొప్ప విశేషం, అయినా ప్రభుత్వం మారడం దురదృష్టకరమైన సంఘటన కెసిఆర్ చేసుకున్న చేతులారా పని అన్న సంగతి కూడా ఈ రాష్ట్ర ప్రజలు తెలిసింది, టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, చివరకు గ్రామాల్లో పనిచేస్తే కిందిస్థాయి క్యాడర్ నాయకులు కూడా సర్పంచులు, ఎంపీటీసీలు మండల అధ్యక్షులు, జడ్పిటిసి లో కార్యకర్తలు కూడా మాదే రాజ్యం అనే రీతిలో విర్రవీగడమే టిఆర్ఎస్ పార్టీ ఓటమి కారణం, కానీ అన్ని కష్టాలు నష్టాలు రాజకీయ అనుభవం కలిగిన రేవంత్ రెడ్డి పార్టీలు మారిన కూడా చివరకు తన లక్ష్యాన్ని రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీలో ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఈ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకునిగా ఒకనాటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయవైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో ఆయన పేరు తెచ్చుకోవడం మామూలు విషయం కాదు, వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలో సోనియాగాంధీ ,ఇందిరా గాంధీ ,రాహుల్ గాంధీ అడుగుజాడలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ఈ తెలంగాణ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో కూడా మోసం చేయడని ప్రజలు నమ్మకతో విశ్వాసంతో ఉన్నారు, ఇటీవల పార్లమెంటు ఎన్నికలు ముగిసిన సందర్భంగా వెంటనే రాష్ట్రస్థాయిలో సమీక్ష సమావేశాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసి నూతన విద్యా సంవత్సరం వచ్చే ఖరీఫ్ సీజన్ రైతులకు ఎదుగుంట్ల సమస్యలు, రెండు లక్షల పంట



రుణమాఫీ, ఎకరాకు 7500 రైతు భరోసా నిధులతో పాటు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం గొప్ప విశేషం, పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉన్నప్పటికీ అభివృద్ధి ఉంటూ పడకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు దరి చేరాలని ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఇంటి దొంగలు గోడమీద పిల్లులు పట్ల జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి హెచ్చరించడం శుభపరిణామం, కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కొన్ని దశాబ్దాల కాలం పాటు పనిచేసిన కార్యకర్తలకు నాయకులను తప్పకుండా గుర్తిస్తామని ఇటీవల పార్టీలో చేరిన దొంగలను తరిమి కొడతామని ముఖ్యమంత్రి చెప్పకనే చెప్పారు పరీక్షంగా కాంగ్రెస్ పార్టీలో చాలామంది బిజెపి ,టీఆర్ఎస్ పార్టీ దొంగలు స్వార్థ స్వలాభాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి ముఖ్యమంత్రికి స్పష్టంగా తెలుసు మంత్రులను ఎమ్మెల్యేలను ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని దొంగలను పార్టీలో చేసుకున్న మంత్రులను ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించిన మాటలు ఏ విధంగా ఉంటాయో వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలు ,మున్సిపల్ ఎన్నికల్లో బహిర్గతం కావడం తథ్యం ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ పార్టీలో కండువాళ్ళు తప్పుకొని పార్టీలో చేర్చుకోవడం ఎంతవరకు సమంజసమని కిందిస్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ గత టిఆర్ఎస్ పార్టీ మాదిరిగా ఇష్టారాజ్యంగా మా పార్టీ అధికారంలో ఉందని విర్రవేగితే ప్రజలు తొడలు తీస్తారని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి స్పష్టంగా తెలిపారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే ప్రజలు తక్షణమే హైదరాబాదులోని ప్రజా దర్బార్ ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా ముఖ్యమంత్రి కి ఫిర్యాదు చేసుకునే అవకాశం కూడా కల్పించారు, ఇది చాలా గొప్ప విశేషం ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పని చేస్తున్నాడు, కానీ కిందిస్థాయి నాయకులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల కాలం పాటు తెలంగాణలో అధికారంలో ఉంటుంది లేకుంటే రాబోయే సంవత్సరం కాలంలో ఈ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పడక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, ఎన్ని చెప్పినా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పేరు చెప్పి మంత్రుల పేరు చెప్పుకొని బ్లాక్మెయిల్ చేయడం మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారు, ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తున్న సంగతి ప్రతి ఒక్కరు గమనించాలని సూచిస్తున్నారు,

# జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య స్థానిక ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి వద్ద జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ,డెంగ్యూ వ్యాధి, వ్యాధిగ్రస్తమైన ఆడ ఏడిసు, ఈజిప్ట్ దోమ కాటు వలన వస్తుందని,ఇవి పగటిపూట కుడతాయని తెలిపారు. తీవ్రమైన వేడితో కూడిన జ్వరం, భరించలేని తలనొప్పి, కనుగుడ్లు కదిపితే నొప్పి పెట్టడం, చర్మంపై దద్దుర్లు, జ్వరం ఆగకుండా మూడు నుండి ఐదు రోజులు ఉండటం, కండరాలు ,కీళ్ల నొప్పులు అధికంగా ఉండటం, ఇవి డెంగు వ్యాధి లక్షణాలని, ఇలాంటి లక్షణాలు కనుక ఉన్నట్లయితే మీకు దగ్గరలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించాలని, వైద్యాధికారులచే తగిన చికిత్స పొందాలని తెలిపారు. ఈ సంవత్సరం డెంగు వ్యాధి కి సంబంధించిన నినాదం, సమాజంతో మమేకమై డెంగు వ్యాధి నియంత్రిద్దాం. జాతీయ కేంద్రక కీటక జనిత వ్యాధుల నియంత్రణ వారు ఇవ్వడం జరిగింది. దోమలను నియంత్రించడం, నిర్మూలించడం, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, దీనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇంట్లో ఇంటి చుట్టూ పనికిరాని పాత కూలర్లు, పాత టైర్లు, డ్రమ్ములు, రోలు, కొబ్బరి చిప్పలు పగిలిన కుండలు కాలి సీసాలు, గ్లాసులు లేకుండా చూడాలని, ఇంటి పరిసరాలు చుట్టూ నీరు నిలవకుండా



చూసుకోవాలని, ఓవర్ హెడ్ ట్యాంకులపై, ఇండ్లలోని నీరు నిల్వ ఉంచే పాత్రలపై తప్పక మూతలు ఉంచాలని,సెప్టిక్ ట్యాంక్ గాలి గొట్టానికి మెష్ బిగించాలని కోరారు. అలాగే దోమలు పుట్టకుండా, దోమలు ఇంటిలోకి రాకుండా, కిటికీలకు తలుపులకు మెషలు ఏర్పాటు చేసుకోవాలని, చీకటి పడకముందు తలుపులు, కిటికీలు మూసివేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా నివారించవచ్చని, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని, నిద్రించేటప్పుడు దోమతెరలు వాడాలని, దోమల నివారణకు వేపాకు పొగను, కాయిల్స్ అలాంటివి ఉపయోగించాలని తెలిపారు. సమాజపరంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయటం, గంబూసియా చేపలు వేయడం, సాయంత్రం వేళలో దోమల నిర్మూలనకై ఫాగింగ్ కు సహకరించడం, ప్రజల సహకారము అవసరమని, తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే గా పాటించాలని , ఎడిసుదోమల పుట్టుకను అరికట్టడము, డెంగ్యూ వ్యాధిని తరిమికొట్టడం, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని విజ్ఞప్తి చేశారు. ర్యాలీ అనంతరము ఆపరేషన్ డెంగు ప్రతిజ్ఞ, వైద్య సిబ్బందితో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య చేపించారు. ఇందులో భాగంగా నేను నా ఇంటి వారందరితో కలిసి, ఇంటిలో, ఇంటి పరిసరాల, పరిశుభ్రతకు, నీరు నిల్వకుండా జాగ్రత్త తీసుకుంటానని, దోమల వ్యాధిని అరికట్టడమే కాకుండా మలేరియా, డెంగు, చిక్కును గున్యా తదితర వ్యాధుల నుండి మరియు నన్ను నేను దోమ కాటు నుండి రక్షించుకొనుటకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నానని సమాజంతో మమేకమై డెంగు వ్యాధిని నియంత్రిద్దాం అనే నినాదంతో అవగాహన కల్పిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను అని అందరితో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమము డాక్టర్ శ్రీకాంత్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్స్ సంపత్, భాస్కర్,రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాస్తు కరెంట్ షాక్ మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాలి





నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట్ మండల్ ఉసిరిక పల్లి గ్రామంలో ప్రమాదవశాస్తు కరెంట్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు ఆ కుటుంబాలను పరామర్శించిన మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు ప్రముఖ సంఘ సేవకులు జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేశాడు. అలాగే ఆ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చాడు ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి తాజా మాజీ సర్పంచ్ బాబురావు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు శ్రీనివాస్ గౌడ్ వీరేష్ ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా 21వ మాధవన్న వర్ధంతి

**గౌని ఐలయ్య, జిల్లా కార్యదర్శి, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ**




బయ్యారం**(గౌతమ్ న్యూస్ ):** నక్సల్బరీ స్ఫూర్తితో రివిజనిజానికి వ్యతిరేకంగా మాధవన్న పోరాడడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో మాధవన్న 21వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేద ప్రజల పక్షాన పోరాడుతూ, జిల్లా నాయకుడిగా,ఏరియా నాయకుడిగా, రాష్ట్ర నాయకుడిగా అంచలంచలుగా ఎదిగాడని, ఆదివాసి ప్రజలలో తలలో నాలుకలాగ ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం అయ్యాడని వారు తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు విప్లవోద్యమంలో విద్యార్థి దశ నుండి చనిపోయేంతవరకు కూడా ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి మాధవన్న అని వారు కీర్తించారు. తన విప్లవోద్యమ ప్రయాణంలో ఎన్నో వడిదొడుకులు వచ్చినప్పటికీ నిక్కచ్చిగా విప్లవోద్యమ నాయకుడిగా చివరి వరకు కొనసాగాడని, తోటి సహచరులను హృదయపూర్వకంగా ప్రేమించే గుణం కలిగిన వ్యక్తని వారు అన్నారు. విప్లవోద్యమ కార్యకర్తలకు ఎంతో ఆదర్శప్రాయమని, ఆయన అనుసరించిన బాటలో పయనించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పివోడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఊకే పద్మ, సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పార్టీ జిల్లా నాయకులు పుల్లన్న,,పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ గ్రామ నాయకులు ఏనుగుల మురళి, కూనూరి యుగంధర్, కొదుమూరి నాగేశ్వరరావు, భీమ్లా,ఊకే శేషు, నిడికొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్ లో తప్పులు సరి చేయండి

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ వ్యతిరేకంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో హెడ్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అనాలోచితంగా పార్లమెంట్ ఎన్నికల అయిపోగానే ఎక్స్టర్నల్ ఉద్యోగాల నోటిఫికేషన్ తప్పుల తడాఖాగా విడుదల చేసిందని హైకోర్టు తీర్పు ప్రకారం ఇంటర్నల్ ఉద్యోగాలకి 33% రిజర్వేషన్ ఎక్స్టర్నల్ అభ్యర్థులకు 66% సింగరేణిలో ఖాళీలను భర్తీ చేయాలని చాలా పోస్టులను సింగరేణి యాజమాన్యం ఇంటర్నల్ అభ్యర్థులతో నింపడం వలన చదువుకున్న యువత మహిళలు చాలా అన్యాయమైపోతారని ఈ నోటిఫికేషన్ ని వెంటనే ఆపివేయాలని లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని వెంటనే నోటిఫికేషన్ లో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులు పెంచాలని వెల్డర్ మోల్డర్ పోస్ట్ నోటిఫికేషన్ లో జత చేయాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో మరణించిన బాదావత్.రాజేందర్ కుటుంబానికి

**30 వేల ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం అందించిన బంధువులు**






నర్సంపేట**(గౌతమ్ న్యూస్ ):** చెన్నారావుపేట మండల్ ముదుంపురం గ్రామంలో బాదావత్ పూల్య నాయక్. తల్లి సాలమ్మ. బాదావత్ రాజేందర్ అనారోగ్యం వల్ల.15/05/2024. సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు తుది శ్వాస విడిచారు.. ఈ నిరుపేద కుటుంబానికి అదే గ్రామానికి చెందిన తండ పెద్దమనిషి చాందావత్ వెంకట్ నాయక్ మరియు చాందావత్. తిరుపతి నాయక్ మాజీ ఉపసర్పంచ్.చాందావత్. ఈర్య సొసైటీ డైరెక్టర్ ఇస్లావత్ గోపి నాయక్ మరియు చాందావత్ అంజన్ కుమార్. మరియు ఇస్లావత్ నరన్ నాయక్ సహకారంతో చందు బంజారా కమ్యూనిటీ ఆధ్వర్యంలో మరియు గ్రామస్తులు మరియు బంధుమిత్రులు కలిసి వారి కుటుంబానికి నగదు రూపాయలు.. 30.000/- మరియు 50 కేజీల బియ్యం. ఆర్థిక సహాయం చేయడం జరిగింది..

## వినతులు అందజేస్తున్న మొక్కాళ్ళ శ్రీనివాసరావు

**రెండోవ పీఆర్సీ కమీషన్ చైర్మన్ను కలిసిన ఏటీఎఫ్ నాయకులు**



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర 2వ పీఆర్సి కమీషన్ చైర్మన్ ఎన్.శివశంకర్ ఆహ్వానం మేరకు టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొకాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏజన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు,ఉద్యోగుల హెచ్ఎస్ఏ,ఏహెచ్ఎస్ఏ, ఎస్సీఏ పెంపుదలపై ప్రతినిధుల సభ్యులు చర్చలు నిర్వహించారు. గురువారం టీఎస్ఏటీఎఫ్ ప్రతినిధి సభ్యులు పీఆర్సి కమీషన్ చైర్మన్ ఎన్.శివశంకర్ ఆహ్వానం మేరకు హైద్రాబాద్ వెళ్లి కలిసి ఏజన్సీ ప్రాంతంలోని ప్రత్యేక పరిస్థితులను వివరించి 42 శాతం ఫీట్మెంట్ తదితరు అంశాలను కమీషన్ ముందు ఉంచారు.ఈ కార్యక్రమంలో ఏజన్సీ ఉద్యోగుల కమిటీ టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మొకాళ్ళ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కుంజ క్రిష్ణ, జిల్లా అధ్యక్షులు పాయం ఆనందరావు,ఊకె క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కాగలరు....

**ఉదయం 7 గంటలకు ప్రతిరోజు అభిషేక అర్చన పూజలు!!!!**

**శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్,**


**హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్**

నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** భగవాన్ శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ ఆశీస్సుల తో శ్రీమతి జిన్నారం పెద్దగోని రమాదేవి శ్రీ శివకుమార్ గౌడ్- శివ్వంపేట మండల గూడూరు గ్రామం లో నిర్మిస్తున్న షిరిడి సాయి దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మీ అన్ని శుభ కార్యాల రోజున, జన్మదినం రోజున, పెళ్లి రోజున శ్రీ గురు పీఠం గూడూరులో నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయిబాబా మరియు దత్తాత్రేయ స్వామి దేవాలయాలకు మీ స్తోమతను బట్టి కొన్ని ఇటుకల ను విరాళంగా ఇవ్వండి దేవాలయ నిర్మాణంలో భాగస్వాములు అవ్వండి. విరాళాలు ఆలయ నిర్వాహకులు సూర్య కుమార్ గౌడ్ కు అందచేయండి. ఉదయం 7 గంటలకు ప్రతిరోజు జరిగే అభిషేక అర్చన లో పాల్గొని గురుదేవుల ఆశీస్సులు పొందండి. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.



# పట్టభద్రుల ఎలక్షన్ లో భారీ మెజార్టీ తోటి ఏనుగుల రాకేష్ రెడ్డి నీ గెలిపించాలి

నర్సంపేట**(గౌతమ్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో బిఆర్ఎస్



పార్టీ తరపున మే 27న జరగనున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేస్తున్న "శ్రీ ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ క్లస్టర్ భాద్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థు ఏనుగుల రాకేశ్ రెడ్డి హాజరుకావడం జరిగింది.



**మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

అభ్యర్థికి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా నియోజకవర్గం మేధావులకు ఉద్యోగ ఉపాధ్యాయులకు యువతకు విద్యావంతులను కోరడం జరిగింది. సుదీర్ఘకాలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితో తెలంగాణను సమగ్రంగా అభివృద్ధి చేయడం జరిగింది. మే 22న నర్సంపేట మున్సిపాలిటీలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న "పట్టభద్రుల ఓటర్ల సమావేశానికి పార్టీ ప్రతినిధులు, పట్టభద్రుల ఎన్నికల ఓటర్లు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరు.. బ్యాలెట్ పేపర్ క్రమ సంఖ్యలోని మూడవ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మన అభ్యర్థి "ఏనుగుల రాకేష్ రెడ్డి" అత్యధిక మెజారిటీతో గెలిపించగలరు. ఈ సమావేశంలో నియోజకవర్గ జెడ్పి వైస్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, క్లస్టర్ భాద్యులు, మాజీ సర్పంచ్ లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిభూ సేకరణ వేగవంతం చేయాలి!!

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్**



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న జాతీయ రహదారి 167వ నిర్మాణ పనులు, భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్వకుర్తి వయా నాగర్ కర్నూల్, పెద్దకొత్తపల్లి ,కొల్లాపూర్ మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి 167వ పనులు వేగవంతం చేయాలని ఇప్పటివరకు 33 కిలోమీటర్ల జాతీయ రహదారి పనులు పూర్తయినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు, మొత్తం 79 కిలోమీటర్ల వరకు ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని అందులో కొన్ని చోట్ల భూసేకరణ పనులు పెండింగ్లో ఉన్నందున వెంటనే నష్టపోయిన రైతులకు బాధితులకు ప్రభుత్వపరంగా చెల్లించే భూసేకరణ నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాలని ఆదేశించారు, కొల్లాపూర్ సమీపంలో వరిదేల దగ్గర భూసేకరణ పనులు పెండింగ్లో ఉన్నాయని అక్కడ వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు, కేంద్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణం పనులకు అవసరమైన నిధులను మంజూరు చేసిందని పనులలో కెప్టెన్ జరగకుండా రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జాతీయ రహదారుల శాఖఎస్సీ ధర్మారెడ్డి, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు,

## గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమ కళ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలి..

**ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్**



హనుమకొండ కలెక్టరేట్ **(గౌతమ్ న్యూస్ ):** గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీర వెంకట్ మాట్లాడుతూ... హనుమకొండ, జనగామ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ప్రేమకళ గత మూడు సంవత్సరాల నుండి గిరిజన సంక్షేమ శాఖను భ్రష్టు పట్టించిందని,అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ నుండి ఒక వార్డెన్ మధ్యవర్తిత్వం ద్వారా లక్షల రూపాయలు వసూలు చేస్తూ, డబ్బులు మూట చెప్పిన వారికి ఒక హాస్టల్ ఉండగా అదనముగా ఇంకొక హాస్టల్ ఇస్తూ .. వేరే వార్డెన్లు అడిగితే వారికి టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. జనగామ, హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్నటువంటి ఒక్కొక్క వార్డెన్ కు రెండు, మూడు హాస్టల్లో ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి వారి నుండి హాస్టల్ లో ప్రతినెల డైట్ బిల్స్ లో 20 శాతం తీసుకొని, పిల్లల హాజరు శాతం 100 శాతం వేసుకోండని వార్డెన్లకు చెపుతూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించిన ప్రేమ కళ పై ఏసీబీ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొంతమంది వార్డెన్లను, ప్రిన్సిపాల్ లను హనుమకొండ లో ఉన్న డి టి డి ఓ ఆఫీస్ లో ఖాళీగా కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారన్నారు. ప్రతి అంశం పై సమగ్రమైన విచారణ జరిపించాలని ప్రేమకళ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో ఎన్ హెచ్ పి హెచ్ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోతు గోవింద్ నాయక్, గుగులోతు రమేష్ నాయక్, భాస్కర్ నాయక్, మోహన్ నాయక్, వెంకన్న నాయక్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



హన్మకొండ**(గౌతమ్ న్యూస్ ):** కాకతీయ యూనివర్సిటీలో కాంగ్రెస్ పార్టీ జిల్లాఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ గ్రాడ్యుయేట్లను,




ప్రొఫెసర్స్ ని, యూనియన్ నాయకులను కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్స్ మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీకి మంచిపేరు, ప్రఖ్యాతలున్నాయని ,యూనివర్సిటీలో చదువుతున్న, చదువు ముగించిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మీ అమూల్యమైన ఓటును ప్రశ్నించే గొంతుకైనా తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కౌన్సిల్ కి పంపించాలని గ్రాడ్యుయేట్స్ బాధలే కాకుండా ప్రతి ఒక్క సమస్య పైన తీన్మార్ మల్లన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ప్రజా సమస్యలను తీర్చే నాయకుడు అవుతాడని, తప్పకుండా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పిహెచ్డి విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

**డోర్నకల్ నియోజకవర్గ మల్లన్న ఉప ఎన్నిక ఇంచార్జ్ గుండగాని వేణు**




మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** రానున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజా గొంతుక ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది పట్టభద్రులు అందరూ ఈసారి తీన్మార్ మల్లన్నకే మా ఓటు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజకవర్గ మల్లన్న ఉప ఎన్నిక ఇంచార్జ్ గుండగాని వేణు, మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, మాజీ వార్డు కౌన్సిలర్ గుండగాని వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, కుడిది వెంకటరెడ్డి ,వెంకటరెడ్డి, బోడ రవి, అఫ్జల్, జాటోత్ సురేష్ బల్లెం రవి, గంగుల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ లో దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపాల్
ప్రభుత్వ ఐ.టి.ఐ కాజీపేట.

పత్రిక ప్రకటన

https://iti.telangana.gov.in

ప్రభుత్వ ఐ.టి.ఐ కాజీపేట లో ఉన్న ట్రేడ్ ల మరియు సీట్ల వివరా


| క్ర. సం | ట్రేడ్ | ట్రేడ్ యొక్క సీట్ల వివరాలు |
|---|---|---|
| 1 | Electrician | 20 |
| 2 | Electronic Mechanic | 24 |
| 3 | Turner | 20 |
| 4 | D. Man Civil | 24 |
| 5 | Dress Making | 40 |
| 6 | Steno (English) | 24 |

| ఆన్ లైన్ దరఖాస్తు ఆరంభపు తేది | ఆన్ లైన్ దరఖాస్తుముగింపు తేది |
|---|---|
| 16/05/2024 | 10/06/2024 |

హన్మకొండ **(గౌతమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కాజీపేట లోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రిన్సిపల్ అశోక్ కుమార్ గురువారం తెలిపారు. ఎలక్ట్రిషన్ విభాగంలో 20 సీట్లు, ఎలక్ట్రానిక్ ,మెకానిక్ - 24, టర్నర్ - 20 ,సివిల్ - 24, డ్రెస్ మేకింగ్ - 40, స్టేనోలో - 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు జూన్ 10 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ పథకాలు సామాన్యులకు అందేలా కృషి చేస్తా ....!!

- మండల కో ఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్...





చిన్న గూడూరు(**గౌతమ్ న్యూస్ ):** డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునుగంటి కమలాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్యులు అందేలా కృషి చేస్తానని చిన్న గూడూరు మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్ అన్నారు గురువారం మండల కేంద్రంలోని రావుల రామిరెడ్డి నివాసంలో వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సు కొరకు అభ్యున్నతి కొరకు విద్యావంతులు అవసరం ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అడుగుజాడల్లో పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని రాంరెడ్డి అన్నారు. ఇదేవిధంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునుగంటి కమలాకర్ రానున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయ కోసం పనిచేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిల్లి వీరన్న, సినియర్ నాయకులు దొంగరి నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బెత్తం రమేష్, దుండి నాగేష్,తదితరులు ఉన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు స్కూల్స్ ప్రారంభం వరకు పూర్తి కావాలి..

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...!!





మహబూబాబాద్(**గౌతమ్ న్యూస్ ):** గురువారం ఐ డి ఓ సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పర్యవేక్షణ పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లాలో ఎంపిక అయిన అమ్మ ఆదర్శ పాఠశాలలు 438 కాగా అందులో 432 గ్రౌండింగ్ అయ్యాయని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు ఏ మేరకు పనులు గ్రౌండింగ్ అయ్యాయో తెలుసుకొనుటకు మండలాల వారిగా టీమ్ లు తయారు చేసి రిపోర్ట్ సేకరించాలని అన్నారు. చేపట్టిన పనులన్నీ పాటశాలలు ప్రారంభమునకు ముందు గానే పూర్తి చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, డి ఈ ఓ రామారావు, ప్లానింగ్ కో ఆర్డినేటర్ పూర్ణ చందర్, మరియు సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మారోజు వీరన్న సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ స్పోక్ పర్సన్ వేముల రమేష్




హన్మకొండ(**గౌతమ్ న్యూస్ ):** హనుమకొండ నక్కలగుట్టలోనే ఓ ప్రైవేట్ స్కూల్ లో గురువారం మారోజు వీరన్న 25వ వర్ధంతి సభను నిర్వహించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ స్పోక్ పర్సన్, న్యాయవాది వేముల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్న చేసిన సేవలను గుర్తు చేస్తూ కుల,వర్గ, జమిలి పోరాట సిద్ధాంతకర్త అని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు, ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంనకు హాజరైన మోకుదెబ్బ నాయకులు

బీజేపీ ఎంపి. అభ్యర్థి సీతారాం నాయక్



నర్సంపేట(**గౌతమ్ న్యూస్ ):** నర్సంపేట మండలం సర్వాపురం గ్రామంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, సర్వాపురం గౌడ సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్,4 వ వార్డు బీజేపీ కౌన్సిలర్ రాంబాబు గౌడ్, రాజు గౌడ్ ల మాతృమూర్తి కీశే. ఆగమ్మ గౌడ్ దశ దిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమం నకు గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆగమ్మ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బీజేపీ కంటేస్టెడ్ ఎంపి. ప్రొపెసర్ అజ్మీర సీతారామ్ నాయక్, బీజేపీ నాయకులు డా. కే ప్రతాప్,డా.గోగుల రానాప్రతాప్ రెడ్డి , సొల్తీ రవి గౌడ్,మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్తీ సారయ్య గౌడ్,మచ్చిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్,నాతి కర్ణాకర్ గౌడ్, ముత్యం శ్రీనివాస్ గౌడ్, గుండె బోయిన సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటన్ పార్లమెంట్ బరిలో మనోడే

### లేబర్ పార్టీ అభ్యర్థిగా ఉదరు నాగరాజు

కరీంనగర్ జిల్లా (గౌతమ్ న్యూస్ ) : బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణవాసి బరిలో నిలి చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదరు నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల పోటీలో నిలుస్తునారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ తమ పార్లమెంటరీ కాండిడేట్‌గా నాగరాజు పేరు ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ 'బౌండరీకమిషన్' సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలక్టో రల్ కాల్కులస్ ప్రకారం.. నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలవబోతుం దన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్‌లోనూ ఎన్ని కల హడావిడి మొదలైంది. భారత దేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాలోనూ ఎన్నికలు ఉన్నాయి. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ -పాలస్తీ నా సంఘర్షణ, ప్రపంచవ్యా ప్తంగా ఆర్థికమాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది.

**మధ్యతరగతి కుటుంబం నుంచి యూకే బరిలో..**



శనిగరం గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన హనుమంతరావు- నిర్మలాదేవి దంపతులకు ఉదరు నాగరాజు జన్మించారు. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదరు అంచెలంచలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనాశాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, భావిత రాలపై ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ప్రభావాన్ని ముందు గానే పసిగట్టిన ఐ పాలసీ ల్యాబ్స్ అనే థింక్‌ట్యాంక్‌ను నాగరాజు నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. అక్కడే స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంతో అక్కడి ప్రజల్లో పట్టు సాధించారు. అక్కడ ఇప్పటి వరకు జరిగిన కొన్ని ఎన్నికల్లో లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఈ నెల జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో తెలుగు ముద్దు బిడ్డ ఉదరు నాగ రాజు కూడా బ్రిటన్ పార్ల మెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుందని లండన్ ప్రతినిధి వీఎంరెడ్డి తెలుగుమీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అధ్యయనోత్సవం బ్రహ్మోత్సవ వేడుకలు..

అభయాంజనేయ స్వామి కి వెండి మకర తోరణం బహుకరణ....





నర్సంపేట(**గౌతమ్ న్యూస్ ):** నర్సంపేట పట్టణం ద్వారక పేట గ్రామం యందు శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటాచార్యులు బృందం పర్యవేక్షణలో స్వామివారి బ్రహ్మోత్సవాల పూజ ఏర్పాటల్లో గురువారం ఉదయం తెల్లవారుజాము ఐదు గంటలకి సుప్రభాత సేవతో మొదలుకొని దివ్య ప్రబంధ సేవ కాలం లో వివిధ కైంకర్యంలో పూజలో అలివేలుమంగా పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలకి దివ్యమైన పుష్పాలంకరణల తో పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి మకరతోరణ దాతలు బాల్నే సర్వేషం చంద్రకళ, పుట్ట సాంబమూర్తి నిర్మల పుచ్చకాయల వెంకట్ రెడ్డి కవిత దంపతులు భక్తులు నూతన వస్త్ర మంగళహారతులతో హెూమ పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పిస్తూ నాలుగు కేజీల వెండి మకర తోరణం ఆలయ కమిటీ బాధ్యులకు అప్పగించడంతో ప్రసాద వితరణ జరిగినది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి లో సహకరించిన దాతలకి కృతజ్ఞత భావన తెలుపుతూ బ్రహ్మోత్సవ వేడుకలు బుధవారం నుండి సోమవారం వరకు జరుగుతున్న వేడుకలలో విశిష్ట దాతలు దాతలు అన్నదాతలు ఆలయ కమిటీ బాధ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, బూరుగు సాంబయ్య గౌడ్ మోతే నరేందర్ రెడ్డి గాన్నోజు భాస్కరాచార్యులు నంద్యాల సురేష్ రెడ్డి పాపని వేణు, గోపగాని వెంకటేశ్వర్లు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితర ఆలయ కార్యవర్గం తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్ కు మాతృవియోగం



ఖానాపురం(గౌతమ్ న్యూస్ ) : బుల్లితెర జబర్దస్త్ ఫేం కెవ్వు కార్తీక్ కు మాతృవియోగం జరిగింది. తన మాతృమూర్తి ఓడపల్లి కరుణ(56) గత కొన్ని సంవత్సరాల నుండి క్యాన్సర్ తో పోరాడుతూ.. బుధవారం హైదరాబాద్ కూకట్ పల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో రాత్రి 9:20 ని.కు ఆమె తుది శ్వాస విడిచారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కార్తీక్ బుల్లితెర ద్వారా పరిచయం అయ్యి అనతి కాలంలోనే జబర్దస్త్ ప్రోగ్రాంతో తన నటనతో హాస్యంతో "కెవ్వు కార్తీక్" గా అలరించి మంచి పేరు సంపాదించుకున్నారు. కార్తీక్ తండ్రి యాదగిరి ఆర్టీసీ నర్సంపేట డిపోలో కండక్టర్ గా సుదీర్ఘంగా పని చేసి 2017లో పదవీ విరమణ పొందారు. కార్తీక్ తల్లి కరుణ పార్ధీవ దేహానికి ఫిలింనగర్ జూబ్లీహిల్స్ లోని మహా ప్రస్థానంలో గురువారం అంత్యక్రియలు జరుగుతాయని కార్తీక్ తండ్రి యాదగిరి తెలిపారు.



## కేజ్రీవాల్ జైలుకు వెళ్లి మతిస్థిమితం కోల్పోయాడు..



ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని పదవి నుంచి దించేస్తుందని అన్నారు. ఈ వ్యాఖ్యలపై సీఎం యోగి స్పందించారు. జైలుకు వెళ్లిన తర్వాత కేజ్రీవాల్ మతిస్థిమితం కోల్పోయారని అన్నారు. గురువారం కేజ్రీవాల్‌పై ఆయన విరుచుకుపడ్డారు. ఈ ఉదయం లక్నోలో సమాజ్‌వాదీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో కలిసి కేజ్రీవాల్ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. అధికారంలోకి వస్తే కేంద్ర హెూం మంత్రి అమిత్ షాని ప్రధాని మంత్రి చేస్తారని, యోగి ఆదిత్య నాథ్‌ని యూపీ సీఎంగా తొలగిస్తారని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై యోగి స్పందిస్తూ.. కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన తర్వాత మతిస్థిమితం కోల్పోయారని, అన్నా హజారే ఆశయాలను తుంగలో తొక్కి అవినీతి పక్షాణ నిలిచిన ఢిల్లీ సీఎం తనను టార్గెట్ చేస్తున్నారని ఆదిత్యనాథ్ అన్నారు. హమీర్‌పూర్-మహెూబా లోక్‌సభ స్థానం అభ్యర్థికి మద్దతుగా తింద్వారిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కేజ్రీవాల్ అన్నా హజారే ఆశలను వమ్ము చేశారని, ఈ ద్రోహానికి కేజ్రీవాల్‌ని ఆయన ఎప్పుడూ క్షమించరని అన్నారు. నిరాశతో ఉన్న ప్రతిపక్షాలు మోడీ వయసును సాకుగా చూపుతోందని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నంత కాలం ఢిల్లీ ప్రజలు 'దగ్గు' తగ్గినట్లు ఉపశమనం పొందారు, మళ్లీ జైలు నుంచి విడుదలై వారికి 'దగ్గు' వచ్చే అవకాశాన్ని తెప్పించారని ఆదిత్యనాథ్ అన్నారు. ఇటీవల ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. ఎన్నికల ప్రచారం కోసం బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు అతడిని జూన్ 2న లొంగిపోవాలని ఆదేశించింది. మార్చి 21న లిక్కర్ పాలసీ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. 50 రోజుల పాటు అతను జైలులో గడిపాడు.

## తెలంగాణ ఆదాయం పెంపుపై సీఎం రేవంత్ ఆదేశాలు: వాటిపైనే ఫోకస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంపు మార్గాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. భూముల మార్కెట్ విలువలు సవరించాలని సూచించారు. మార్కెట్ విలువను శాస్త్రీయంగా నిర్ధరించాలన్నారు. మరోవైపు, అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తేల్చి చెప్పారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్ సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ప్రదానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. గత సంవత్సరం వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని సీఎం రేవంత్ ఈ సందర్భంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతిప నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులకు సూచించారు సీఎం రేవంత్. బడ్జెట్ లో పొందుపర్చిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకు ఆ నెల లక్ష్యాలను నిర్దేశించుకుని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని స్పష్టం చేశారు. జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాకు తావులేకుండా చూడాలని సీఎం రేవంత్ అప్రమత్తం చేశారు. అక్రమ మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. హైదరాబాద్ తోపాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని, కానీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ప్రస్తావించారు. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవడం ప్రధాన కారణమని చర్చించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా? పెంచాలా? అనే అంశంపై కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇక, ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

### వర్షాలపై సీఎం సమీక్ష

హైదరాబాద్?తో పాటు వర్షం పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సచివాలయం నుంచి అన్ని విభాగాల అధికారులతో సీఎం మాట్లాడారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## స్టాక్ మార్కెట్ బ్రోకర్ల కంటే ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోంది.. నిర్మలా సీతారామన్ వద్ద వాపోయిన స్టాక్ బ్రోకర్



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ముంబైలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) నిర్వహించిన 'వికాసిత్ భారత్ 2047-విజన్ ఫర్ ఇండియన్ ఫైనాన్షియల్ మార్కెట్స్' కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత ఆర్థిక మార్కెట్లకు గణనీయమైన సహకారం అందించినందుకు బిఎస్ఇలో ప్రశంసిస్తూ సీతారామన్ తన ముఖ్య ప్రసంగంలో.. ప్రపంచ అనిశ్చితుల మధ్య అంచనాలను అధిగమించి, వారి అద్భుతమైన పనితీరును గుర్తించారు. ముంబైకి చెందిన స్టాక్ బ్రోకర్లతో సహా చాలా మంది హాజరైన ఈ కార్యక్రమంలో ఆమె ప్రేక్షకుల నుండి ప్రశ్నలను కూడా తీసుకుంది. సెషన్ మధ్య, స్టాక్ మార్కెట్ బ్రోకర్లలో ఒకరు ఎఫ్ఎం నిర్మలా సీతారామన్ను అడిగిన ప్రశ్న ఇంటర్నెట్లో వైరల్ అయ్యింది. స్టాక్ బ్రోకర్ బ్రోకర్లపై ప్రభుత్వం విధించిన పన్నుల సంఖ్యపై ఆర్థిక మంత్రిని అడిగారు. భారత ప్రభుత్వం స్టాక్ బ్రోకర్లపై విధించిన అధిక పన్నులపై ఆయన అడిగిన ప్రశ్న ఈ కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులతో బాగా ప్రతిధ్వనించింది. బ్రోకర్ ఆర్థిక మంత్రిని అడిగిన ప్రశ్నలో., 'మేము రిటైల్ పెట్టుబడిదారుల కోసం వ్యాపారం చేస్తున్నప్పుడు, మేము వస్తువులు, సేవల పన్ను (జిఎస్టి), సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సిజిఎస్టి), సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను (ఎస్టిటి), ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (ఐజిఎస్టి) స్టాంప్ డ్యూటీ, లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్టిసిజి) పన్నుతో సహా అనేక పన్నులను కడుతున్నాము. కాబట్టి, నేడు భారత ప్రభుత్వం బ్రోకర్ కంటే ఎక్కువ సంపాదిస్తోంది 'అని అన్నారు. 'నేను ప్రతిదీ పెట్టుబడి పెడుతున్నాను, చాలా రిస్క్ తీసుకుంటున్నాను. భారత ప్రభుత్వం నా లాభాలన్నింటినీ తీసుకుంటోంది. నేను నా ఫైనాన్స్, రిస్క్, సిబ్బంది ఇలా ప్రతిదానితో పనిచేసే భాగస్వామిని అని ఆయన అన్నారు. అలాగే ఆర్థిక మంత్రి సీతారామన్ కు అడిగిన ఈ రెండవ ప్రశ్నలో.. బ్రోకర్ ముంబైలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఒక సామాన్యుడి కష్టాలను లేవనెత్తారు. ప్రభుత్వం ఇల్లు కొనుగోలు నుండి నగదు భాగాన్ని తొలగించింది. ప్రస్తుత కాలంలో, ముంబైలో ఇల్లు కొనడం ఒక పీడకల. ఎందుకంటే నేను పన్ను చెల్లిస్తున్నాను, నా దగ్గర తెల్ల డబ్బు ఉంది. ఇప్పుడు మనం ప్రతిదీ చెక్కుగా చెల్లించాలి. కాబట్టి భారత ప్రభుత్వానికి పన్నులు చెల్లించిన తర్వాత నా బ్యాంక్ బ్యాలెన్స్ అంతా మిగిలి ఉంది. ఇప్పుడు మళ్ళీ నేను ఇల్లు కొనబోతున్నప్పుడు నేను స్టాంప్ డ్యూటీ, జీఎస్టీ చెల్లించాలి. ఇది సుమారు 11 శాతం. ఇంతలో, బిఎస్ఇ, ఎన్ఎస్ఇ రెండూ వ్యవస్థాగత నష్టాలను తగ్గించాలని.. అలాగే మార్కెట్ స్థిరత్వాన్ని కొనసాగించాలని నొక్కిచెప్పారు. కఠినమైన సమ్మతి, బలమైన నియంత్రణ ప్రమాణాల ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడటానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో సన్నిహితంగా సహకరించాలని ఆయన అభ్యర్థించారు.

## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. ఆ అధికారులపై చర్యలు తప్పవు..!



వచ్చే నెల 4వ తేదీ తర్వాత మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. పక్షపాత ధోరణితో వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు మాజీ మంత్రి పేర్ని నాని.. మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో గవర్నర్‌ను కలిసిన వైసీపీ నేతల బృందం.. ఏపీలో పోలింగ్ తర్వాత జరిగిన హింసపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు.. బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలని కోరారు.. ఇక, గవర్నర్‌తో సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. ఉద్దేశ పూర్వకంగా దీపక్ మిశ్రాను ఏపీలో ఎన్నికల కోసం బీజేపీ-టీడీపీ తెచ్చింది. అతని వల్లే ఈ విధ్వంసం అని ఆరోపించారు. ఇక, హింస జరుగుతున్న ప్రాంతాల్లో వారితో సీఎం వైఎస్ జగన్ ఇప్పటికే మాట్లాడారు. సంయమనంతో ఉండాలని పార్టీ శ్రేణులకు కోరారని తెలిపారు.. దీపక్ మిశ్రా విజయవాడ వచ్చిన దగ్గర నుంచి టీడీపీ సానుభూతి పరులైన రిటైర్డు అధికారులను కలిశారు. జిల్లా ఎస్పీలను కూడా మిశ్రా బెదిరిస్తున్నారు. పోలింగ్ పూర్తయినా కూడా దీపక్ మిశ్రా ఏపీ వదిలి వెళ్లటం లేదని మండిపడ్డారు.. ఎన్నికలు పక్షపతం లేకుండా ఏక పక్షంగా జరిగేలా ఎవరు చేశారో గవర్నర్ కు తెలిపాం అన్నారు పేర్ని నాని.. హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై చర్యలు ఉంటాయని పార్టీ శ్రేణులకు జగన్ చెప్పారు అని గవర్నర్ కు తేలిపాం అన్నారు. దీపక్ మిశ్రా విజయవాడ వచ్చిన దగ్గర నుంచి టీడీపీ సానుభూతి పరులైన రిటైర్డు అధికారులను కలిశారు.. జిల్లా ఎస్పీలను కూడా మిశ్రా బెదిరిస్తున్నారని విమర్శించారు. పోలింగ్ పూర్తయినా కూడా దీపక్ మిశ్రా ఏపీ వదిలి వెళ్లటం లేదు.. జిల్లాల్లో ఉన్న అందరూ అధికారులను లొంగ తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. దీపక్ మిశ్రా స్థానంలో సర్వీస్ లో ఉన్న అధికారిని ఏర్పాటు చేయాలని గవర్నర్ ను కోరాం అన్నారు మాజీ మంత్రి పేర్ని నాని.

# ఇండియాబ్లాక్ బలపడింది

– నాలుగు దశల ఎన్నికలయ్యాక ఫలితాలు అనుకూలం : ఖర్గే




లక్నో:నాలుగు దశల ఎన్నికలు ముగిసేసరికి విపక్ష ఇండియా కూటమి బాగా బలపడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్తో కలిసి ఆయన లక్నోలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తమ కూటమి అధికారంలోకి వస్తే ప్రతీ పేదవాడికి 10 కిలోల రేషన్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. 'నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇండియా బ్లాక్ బలపడింది. జూన్ 4 తేదీన ప్రజలు మోడీని సాగనంపేందుకు సిద్ధమయ్యారు. మా వేదికే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. మీ భావజాలానికి తగిన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఎక్కడుంది. ఎవరైనా బీజేపీ అగ్రనాయకుడు నాయకుడు పోటీ చేస్తుంటే.. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకొంటున్నారు. హైదరాబాద్లో ఓ మహిళా అభ్యర్థి బురా?లు తీయించి ఓటర్లను పరీక్షిస్తోంది. దీనిని ఎన్నికలు స్వేచ్ఛగా జరగడం అంటామా..?' అని ఖర్గే ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ఇండియా వేదిక యూపీలో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. 'మీడియాకు జూన్ 4 నుంచి స్వర్ణయుగం ప్రారంభం కానుంది. బీజేపీ తన ప్రతికూల ప్రచారంలో తానే ఇరుక్కొంది. ఇండియా బ్లాక్ యూపీలో 79 స్థానాల్లో విజయం సాధించనుంది' అని పేర్కొన్నారు

# అకస్ను ఆపండి !

– అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను కోరిన చైనా



బీజింగ్ : అకస్ అణు జలాంతర్గామి ఒప్పందాన్ని నిలిపివేయాలని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను చైనా కోరింది. అంతర్జాతీయ సమాజం దీనిపై ఒక స్పష్టమైన నిర్ధారణకు వచ్చేవరకు ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లకుండా ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ కోరారు. ఇందుకోసం అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ), అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్పిటి) వంటి వేదికలను చైనా ఉపయోగించుకుంటుందని, ఈ ఒప్పందానికి సంబంధించిన రాజకీయ, చట్టపరమైన, సాంకేతిక అంశాలను కూలంకషంగా చర్చిస్తుందని చెప్పారు. ఇటీవల వియన్నాలో చైనా రాయబార కార్యాలయం నిర్వహించిన అకస్పై అధ్యయనానికి సంబంధించిన వర్క్షాప్ గురించి వ్యాఖ్యానించమని కోరగా వెన్బిన్ పై విధంగా స్పందించారు. ఈ నెల 10న దీనిపై సెమినార్ జరిగింది. దాదాపు 50దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఐఎఇఎ కార్యదర్శివర్గం, చైనా, ఇతర దేశాలకు చెందిన మేథావులు, నిపుణులు హాజరయ్యారు. వందమందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో అకస్ భద్రతపై, పర్యవేక్షణ గురించి చర్చల్లో పాల్గొన్నారని, ఇది చూస్తేనే ఈ అంశంపై అంతర్జాతీయ సమాజానికి గల ఆందోళన, దృష్టి తెలుస్తోందని వెన్బిన్ పేర్కొన్నారు. అకస్ అణు జలాంతర్గామి ఒప్పందం ప్రాంతీయ శాంతి, భద్రతలను కొనసాగించాలనే ప్రయత్నాలను దెబ్బతీస్తుందని వెన్బిన్ చెప్పారు. అణు జలాంతర్గాములపై సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు త్రైపాక్షిక భద్రతా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. దీనివల్ల ఆయుధ పోటీ పెరుగుతుందని, అంతర్జాతీయ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని దెబ్బతీస్తుందని చైనా పేర్కొంటోంది. చైనా ఈ ప్రాంతంలోని ఇతర దేశాలు దీనిపై పదే పదే అనుమానాలు,ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయని, తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని చైనా ప్రతినిధి పేర్కొన్నారు.

# మోడీ హయాంలో ధరల మంట, నిరుద్యోగం, అవినీతి – పృథ్వీరాజ్ చవాన్



ముంబయి: ఎన్నికల ప్రచారంలో మోడీ అంతా తానై వ్యవహరిస్తూ పార్టీలో ప్రముఖ నేతలను సైతం పక్కనపెట్టారని మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ నేత పృథ్వీరాజ్ చవాన్ అన్నారు. తాము తొలుత బీజేపీ బలమైన పార్టీ అని, అధికారం, ధనబలం ఉన్న పార్టీగా భావించా మని చవాన్ చెప్పుకొచ్చారు. మోడీ చరిష్మా ఆ పార్టీకి కలిసొస్తుందని అనుకున్నామని అన్నారు. అయితే మోడీ తానే సర్వస్వంగా నియంతత్వ ధోరణితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ధరల పెరుగుదల, నిరుద్యోగం, మోడీ వ్యవహార శైలి, రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం, ఎన్నికల బాండ్లు, అవినీతి ప్రధాన పాత్ర పోషిస్తాయని చవాన్ వెల్లడించారు. ఎన్నికల బాండ్లతో ప్రధాని నగదురహిత అవినీతి వ్యవస్థను ప్రవేశపెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోస్తూ, పలు పార్టీలను చీల్చుతూ మోడీ అనైతిక, రాజకీయ అవినీతికి తెరలేపారని ఆరోపించారు.

## లంక పే పేరుతో శ్రీలంకలో ఫోన్ పే సేవలు ప్రారంభం..




శ్రీలంక: భారతదేశంలో యూపీఐ లావాదేవీల సంస్థ ఫోన్ పే శ్రీలంకలో తన సేవలను అధికారికంగా ప్రారంభించినట్లు శ్రీలంకలోని భారత హైకమిషన్ ఈ విషయాన్ని ట్విట్టర్ ద్వారా తెలిపింది. ఈ యూపీఐ సేవలు అందుబాటులోకి రావడం వల్ల శ్రీలంక కు అధికంగాపర్యటనకు వెళ్లే భారతీయులకు మరింత సౌలభ్యాన్ని కల్పిస్తుందని తెలిపింది. కాగా దీనిని ఆ దేశంలో లంకా పే తో కలిపి తాము ఆపరేట్ చేస్తున్నట్లు ఫోన్ పే ప్రకటించింది. అలాగే భారతీయ పర్యాటకులు తమ ఫోన్ పే ద్వారా లంకా పే క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయవచ్చని.. పర్యటకులు తమ వెంట నగదును తీసుకెళ్లాల్సిన అవసరం లేదని వారు వివరించింది.

# ఆడవాళ్ల కదలికపై ఎందుకంత ఆసక్తి..?

– అమిత్షాపై ప్రియాంక మండిపాటు





న్యూఢిల్లీ :ఎన్నికల్లో మాత్రమే గాంధీ కుటుంబసభ్యులు అమేథి, రాయబరేలి నియోజకవర్గాల్లో పర్యటిస్తారంటూ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్షా ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాకం గాంధీ వాద్రా ఘాటుగా విమర్శించారు.ఆయన వాదన సత్యదూరమని అన్నారు. మహిళల కార్యకలాపాలపై అమిత్షా నిఘా వేయడం ఏమిటని నిలదీశారు. థాయ్ లాండ్లో తాను పర్యటించిన సమాచారాన్ని ఆయన ఎలా సేకరించారని ప్రశ్నించారు.

తిప్పికొట్టిన ప్రియాంక..

హెూం మంత్రి ఆరోపణల్లో నిజం ఏమాత్రం లేదని, మహిళల కార్యకలాపాలపై ఆయన నిఘా వేస్తుంటారని ఆరోపించారు. 'ముఖ్యంగా మహిళలతో సహా ఎవరు ఏం చేస్తున్నారు? ఎప్పుడు, ఎక్కడ ఉన్నారు? అనే దానిపై ఆయన దృష్టి సారిస్తుంటారు. నేను కొద్ది రోజుల క్రితం నా కుమార్తెను చూసేందుకు థారులాండ్ వెళ్లాను. ఎన్నికల మీటింగ్లో ఆయన (అమిత్షా) ఈ ప్రస్తావన చేశారు. అవును%౹%నేను థారులాండ్ వెళ్లాను. అయితే ఈ సమాచారం ఆయనకు ఎవరు ఇచ్చారో చెప్పగలరా? ఆయన దగ్గర సమాచారం ఉన్నప్పుడు అబద్ధాలు చెప్పాల్సిన పనేంటి?' అని ప్రియాంక నిలదీశారు.

కాంగ్రెస్ చాలా చేసింది

కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు పూర్తి చేసినట్టు ప్రియాంక తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గంగా బ్రిడ్జి, ఎయిమ్స్, నిఫ్ట్, ఎఫ్డీఐ, లక్నో నుంచి రాయబేరిలికి 4 లేన్ రింగ్ రోడ్డు, ఐదు నేషనల్ హైవేలు ఇచ్చిందన్నారు. మోటార్ డ్రైవింగ్ స్కూలు తాము ప్రారంభిస్తే వాళ్లు మూసేశారని చెప్పారు. స్పైస్ పార్క్, ఎయిమ్స్ ప్రారంభిస్తే దానిని కూడా వారు మూసివేయించారని చెప్పారు. 8 ఫ్లైఓవర్లు, కోవిడ్ మహమ్మారి సమయంలో ఎంపీలాడ్స్ ద్వారా సాయం, రైల్వే వాషింగ్ లైన్, రైల్వేస్టేషన్ల మాడిఫికేషన్, 10 రైల్వే అండర్పాస్, కేంద్ర నిధులతో రాయబేరి నుంచి డల్మవు వరకూ రోడ్డు నిర్మాణం వంటివి తాము చేపట్టామని చెప్పారు. రాబయరేలికి బీజేపీ ఏమి చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. కాగా, ప్రస్తుత లోక్సభ ఎన్నికల్లో అమేథీ, రాయబరేలిలో ఎన్నికల ప్రచారానికి ప్రియాంక గాంధీ సారథ్యం వహిస్తున్నారు. ఐదో విడత ఎన్నికల్లో భాగంగా మే 20న రాయబరేలిలో పోలింగ్ జరుగనుంది.

అసత్యాల విషం

దేశం పురోగమిస్తోందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని వార్తా చానెల్స్ ఊదరగొడుతున్నాయని ప్రియాంక గాంధీ అన్నారు. సంతోషంగా ఉన్న రైతులను టీవీల్లో చూపిస్తున్నారు..కాంగ్రెస్ 70 ఏండ్లలో చేయలేని పనులను ప్రధాని మోడీ పదేండ్లలో చేసి చూపారని చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు.

ఈ టీవీ ఛానెల్స్ అన్నీ బిలియనీర్లకు చెందినవని, వీటిని ఈ పదేండ్లలో కాషాయ పాలకులు కొనేశారని ప్రియాంక దుయ్యబట్టారు. మీరు వాస్తవాలను ఎక్కడా చూడలేరని, సత్యం అనేది మన జీవితాలనే ప్రతిబింబిస్తుందని, మోడీ హయాంలో మీలో ఏ ఒక్కరూ పురోగతి సాధించలేదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.


# ఐదవ దశ పోలింగ్లో 23 శాతం మంది నేరచరితులే

– క్రైం రికార్డ్, సంపన్నుల్లోనూ బీజేపీ అభ్యర్థులదే అగ్రస్థానం

– ముగ్గురు అత్యంత ధనవంతులు

– ఒక్కరు మినహా, అందరి వద్ద కోటి పైగా ఆస్తి

న్యూఢిల్లీ : సార్వత్రిక సమరంలో..




20 న ఐదవ దశ పోలింగ్ నిర్వహించటానికి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది.ఎన్నికల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. వీరు దాఖలు చేసిన నామినేషన్లలో ప్రస్తావించిన అంశాలతో అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. అభ్యర్థుల ఆస్తుల వివరాలతో పాటు నేర చరిత్ర, తీవ్రమైన నేరాలు కూడా ఉన్నాయి. ఐదవ దశలో జమ్మూ, కాశ్మీర్, బీహార్, లధక్, జార?ండ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లలో ఎన్నికలు జరగనున్నాయి. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఇరవై మూడు శాతం మంది (అంటే 159 మందిపై) క్రిమినల్ కేసులున్నట్టు అఫిడవిట్లో పొందుపర్చారు. 122 మంది (అంటే 18 శాతం మంది) అభ్యర్థులపై తీవ్ర నేరారోపణలు ఉన్నట్టు గుర్తించారు. గరిష్టంగా ఐదేండ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపింది. నాన్ బెయిలబుల్, సర్కారు ఆస్తులకు నష్టాన్ని కలిగించిన నేరచరితులు ఉన్నారు. తీవ్రమైన నేరాలలో దాడి, హత్య, కిడ్నాప్, లైంగికదాడికి సంబంధించిన కేసులూ ఉన్నాయి. అవినీతి నిరోధక చట్టం కింద నేరాలు, మహిళలపై నేరాలు కూడా ఇందులో ఉన్నాయి.

**నేరాలిలా..**

ఈ నివేదిక ప్రకారం, ఐదవ దశలో ముగ్గురు అభ్యర్థులు దోషులుగా నిర్ధారించిన కేసులున్నాయి. నలుగురు అభ్యర్థులు తమపై హత్య కేసులు నమోదైనట్టు తెలిపారు. 28 మంది అభ్యర్థులు హత్యాయత్నానికి సంబంధించిన కేసులను ప్రకటించగా, 10 మంది తమపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులున్నాయని పేర్కొన్నారు. మహిళలకు సంబంధించిన కేసులలో 29 మంది అభ్యర్థులు దోషులుగా ఉన్నట్టు తెలిపారు. ఒక అభ్యర్థిపై లైంగిక దాడికి సంబంధించిన కేసు ఉన్నట్టు అఫిడవిట్లో పొందుపరచటం విశేషం. ప్రధాన పార్టీకి చెందిన వారి వివరాలు తీసుకుంటే.. సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన పది మంది అభ్యర్థులలో ఐదుగురు, ఏక్నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి చెందిన ఆరుగురిలో ముగ్గురు అభ్యర్థులు అసదుద్దీన్ ఒవైసీ నేతత్వంలోని మజ్లిస్ పార్టీకి చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 19 మంది, కాంగ్రెస్కు చెందిన 18 మందిలో ఎనిమిది మంది, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కు చెందిన ఏడుగురిలో ముగ్గురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేనలో ఎనిమిది మందిలో ముగ్గురు, రాష్ట్రీయ జనతాదళ్కు చెందిన నలుగురిలో ఒకరు, బిజు జనతాదళ్(బీజేడీ)కు చెందిన ఐదుగురిలో ఒక అభ్యర్థిపై నేర చరిత్ర ఉన్నట్టు అఫిడవిట్లో తెలిపారు. ఈ నివేదిక మొత్తం 49 నియోజకవర్గాల్లోని ఇరవై ఆరింటిలో రెడ్ అలెర్ట్ ఉందని, ఈ ప్రాంతాల్లో ముగ్గురు కంటే ఎక్కువ మంది క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారని తెలిపింది.

33 శాతం మంది కోటీశ్వరులే..

695 మంది అభ్యర్థుల్లో 227 మంది అంటే 33 శాతం మందికి రూ.కోటి పైనే ఆస్తులు ఉన్నట్టు పేర్కొన్నారు. సమాజ్వాదీ పార్టీకి చెందిన 10 మంది అభ్యర్థులు, ఏక్నాథ్ షిండేకు చెందిన శివసేనలోని ఆరుగురు, రాష్ట్రీయ జనతాదళ్కు చెందిన నలుగురు, శరద్పవార్కు చెందిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులు కోటిపైనే ఆస్తులున్నట్టు వెల్లడించారు. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 36 మంది, ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన వర్గానికి చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల్లో ఏడుగురు, తణమూల్ కాంగ్రెస్కు చెందిన ఏడుగురు అభ్యర్థుల్లో ఆరుగురు, కాంగ్రెస్కు చెందిన 18 మంది అభ్యర్థుల్లో 15 మంది రూ. 1 కోటిపైనే ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్ దాఖలు చేశారు. బిజూ జనతాదళ్కు చెందిన ఐదుగురు అభ్యర్థుల్లో నలుగురు, మజ్లిస్కు చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులు కోటి రూపాయలకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారని విశ్లేషించారు.

అత్యంత సంపన్నులుగా ముగ్గురు

ఉత్తరప్రదేశ్కు చెందిన బీజేపీ అభ్యర్థి అనురాగ్ శర్మ రూ. 212 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు, మహారాష్ట్ర నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన నీలేష్ భగవాన్ సాంబరే రూ. 116 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు. ముంబై నార్త్ స్థానం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ రూ. 110 కోట్లకు పైగా ఆస్తులతో అత్యంత సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు.కాగా, జమ్మూ కాశ్మీర్లోని బారాముల్లా నుంచి పోటీ చేస్తున్న మహ్మద్ సుల్తాన్ గనై అత్యల్పంగా ప్రకటించిన ఆస్తులు రూ.67 మాత్రమే.

# మండుటేసవిలో చల్లచల్లగా

– పలుచోట్ల వర్షపాతం నమోదు– 42 డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు

– వచ్చే మూడు రోజులు పలు ప్రాంతాలకు వర్షసూచన





హైదరాబాద్ : ప్రతిసారీ మే నెలలో ఎండలు మండిపోతుంటాయి. కానీ, ఈ ఏడాది మాత్రం అందుకు భిన్నంగా వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. మండుటేసవిలోనూ వాతావరణం చల్లగా ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటున్నది. సాయంత్రం, రాత్రి సమయాల్లో వర్షం పడుతున్నది. బుధవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 :00 గంటల వరకు రాష్ట్రంలో 55 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. మెదక్ జిల్లా శంకరంపేట మండల కేంద్రంలో అత్యధికంగా 5.15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో 19 జిల్లాల్లో అక్కడక్కడా వర్షం పడింది. వచ్చే మూడ్రోజులు పలు జిల్లాల్లో కొన్ని చోట్ల వర్షం కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. ఆ జాబితాలో మెదక్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్నగర్, వికారాబాద్, నిర్మల్, నాగర్కర్నూల్, జనగాం, ఖమ్మం, నారాయణపేట, మంచిర్యాల, సంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలున్నాయి. వచ్చే 48 గంటల పాటు హైదరాబాద్లో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం, రాత్రి సమయాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడొచ్చు. గరిష్ట ఉష్ణోగ్రతలు 37 డిగ్రీల వరకు, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశముంది. రాష్ట్రంలో బుధవారం ఒకటెండ్రు చోట్ల మాత్రమే 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదైంది. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల లోపే రికార్డయ్యాయి.

## చార్ధామ్ యాత్రకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కీలక ఆదేశాలు



హైదరాబాద్ : చార్ధామ్ యాత్రకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తుతున్నారు. దీంతో ట్రాఫిక్, ఇతరత్రా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందనే విమర్శలూ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రద్దీ నివారణ చర్యలకు పూనుకుంది. యాత్రకు వచ్చేవారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. చార్ ధామ్ యాత్ర ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. యాత్రలో భాగంగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలైన గంగోత్రి, యమునోత్రి, కేదార్నాథ్, బద్రినాథ్ ఆలయాలను సందర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. దీంతో అక్కడ తీవ్రమైన రద్దీ నెలకొంది. ఈ నేపథ్యంలోనే యాత్రకు వచ్చే భక్తులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 'గంగోత్రి, యమునోత్రికి వచ్చే భక్తులందరూ తీర్థయాత్ర కోసం ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే, రిజిస్ట్రేషన్ తేదీకి ముందు మీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవద్దని కోరుతున్నాము' అని సీనియర్ పోలీసు అధికారి అర్పన్ యదువంశీ తెలిపారు. మరోవైపు రిజిస్ట్రేషన్ లేని భక్తులను తీర్థయాత్రకు అనుమతించబోమని ఉత్తరాఖండ్ ప్రధాన కార్యదర్శి రాధా రాటూరి స్పష్టం చేశారు. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు లేఖ పంపుతున్నట్లు తెలిపారు. యాత్ర మార్గంలో పోలీసులు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా వచ్చే వాహనాలను లోనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. పవిత్ర స్థలాలకు 200 మీటర్ల దూరం వరకూ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని చెప్పారు. యాత్రకు సంబంధించిన తప్పుదోవ పట్టించే వీడియోలు, రీల్స్ను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఏపీ ఇసుక మైనింగ్ పై సుప్రీం మార్గదర్శకాలు..



అమరావతి: ఏపీ ఇసుక మైనింగ్ కేసుపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. టోల్ఫ్రీ నంబర్, ఈమెయిల్ ఏర్పాటుతో విస్తృత ప్రచారం కల్పించాలంది. ఎన్జీటీ తీర్పులో పేర్కొన్న ప్రతి అంశాన్ని తు.చ తప్పక పాటిస్తూ, కోర్టు ఉత్తర్వులు పాటించని వారిపై ఉల్లంఘన చర్యలకు వెనుకాడొద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక రాష్ట్రంలో ఇసుక మైనింగ్పై తదుపరి విచారణ జులై 15న చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది ఇసుక మైనింగ్పై సుప్రీం మరిన్ని మార్గదర్శకాలివే.. కేంద్రపర్యావరణశాఖ తరచూ తనిఖీలు చేపట్టాలి తనిఖీల సమాచారం రాష్ట్ర అధికారులకు ఇవ్వనవసరంలేదు కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దు ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశం తప్పక పాటించాలి కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి మైనింగ్ జరిగిన ప్రదేశాలను కలెక్టర్లు తనిఖీ చేయాలి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాల జులై 9లోపు ఆదేశాల అమలుపై కేంద్రం, రాష్ట్రం అఫిడవిట్ ఇవ్వాలి

### కాల్పుల్లో గాయపడ్డ స్లొవేకియా

## ప్రధానికి విజయవంతంగా సర్జరీ



హైదరాబాద్: హత్యాయత్నానికి గురైన స్లొవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో (59) ప్రస్తుతం కోలుకుంటున్నారు. దుండగుడి కాల్పుల్లో తూటాలు శరీరంలోకి దూసుకుపోగా వైద్యులు ఆయనకు విజయవంతంగా సర్జరీ నిర్వహించారు. ప్రస్తుతం ఆయనకు ప్రాణాపాయం తప్పిందని స్లొవేకియా ఉప ప్రధాని, పర్యావరణ శాఖ మంత్రి టోమస్ తరాబా మీడియాకు వెల్లడించారు. హాండ్లోవా పట్టణంలో బుధవారం తన మద్దతుదారులతో సమావేశం అనంతరం బయటకు వచ్చిన ఫికో అక్కడ బారికేడ్ల వద్ద ఉన్న కొందరు వృద్ధులతో కరచలనం చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ వృద్ధుడు ఆయనపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడటం తెలిసిందే. దీంత ఐదు తూటాలు ఆయన శరీరంలోకి దూసుకెళ్లాయి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది హుటాహుటిన ప్రధాని ఫికోను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడిన 71 ఏళ్ల జురాజ్ సింటులాగా స్థానిక మీడియా గుర్తించింది. అయితే హత్యాయత్నానికి కారణం ఏమిటో ఇంకా తెలియరాలేదు. గత నెలలో జరిగిన స్లొవేకియా అధ్యక్ష ఎన్నికలు, ఇతరత్ర రాజకీయ కారణాలు హత్యాయత్నానికి కారణాలై ఉండొచ్చని స్థానిక మీడియా అనుమానిస్తోంది.

## కేసీఆర్పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ కేకే



హైదరాబాద్,: మాజీ సీఎం కేసీఆర్ చేస్తున్న కామెంట్స్పై కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి స్పందించారు. పద్మశాలిలు నిరోధ్లు అమ్ముకోవాలంటూ తాను వ్యాఖ్యలు చేసినట్లుగా కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను పద్మశాలిలను అనలేదనీ, ఒక వ్యక్తితో వేరే సందర్భంలో మాట్లాడిన వాటిని కట్అండ్ పేస్ట్ చేసి వైరల్ చేశారని తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన వాటిని అమ్ముకుంటే తప్పు లేదని కేకే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

### మోదీ కనుసన్నల్లోనే కేసీఆర్...

రాజకీయ భవిషత్తు కోసం మోదీ దగ్గర మోకరిల్లిన పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీకి ఓటు వెయ్యండని బీఆర్ఎస్ నేతలే చెప్పారన్నారు. లిక్కర్ రాణి, కూతురు కవితను జైలు నుంచి విడిపించడానికి బీజేపీకి కేసీఆర్ ఓట్లు వేయించారని విమర్శించారు. "నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. మోదీ కనుసన్నల్లో కేసీఆర్ ఉన్నాడు. కొడుకుని ముఖ్యమంత్రిని చేయాలని నన్ను ఆడిగాడని స్వయంగా మోడీనే చెప్పిండు. వాళ్ళ మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ఏంటో తెలియాలి. కేసీఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్ ఎవరు కోన్ కిస్కా. బీఆర్ఎస్ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. అధికారంలో ఉన్నప్పుడు జల దోపిడీ చేసింద్రు. సిరిసిల్ల జిల్లా పొలాలను ఎండబెట్టి ఆయన పొలాలకు నీళ్ల తీసుకెళ్లిండు. బతుకమ్మ చీరల పేరుతో కేటీఆర్ దోపిడీ చేసిండు" అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# వర్చువల్ తనిఖీలు.. జరిమానాలు

### వైద్య కళాశాలల్లో లోపాలపై
### ఎన్ఎంసీ కొరడా.. ప్రైవేటుతో
### పాటు ప్రభుత్వ కాలేజీలపై దృష్టి
### మినహా అన్ని సర్కారీ కళాశాలల
### తనిఖీ.. లోపాలున్న వాటికి
### గరిష్ఠంగా 10 లక్షల ఫైన్
### నెలల్లో సవరించుకోకుంటే
### చెల్లించాల్సిందే.. ఇక నుంచి
### ఏటా గుర్తింపు ఫీజులు కట్టాలి



హైదరాబాద్, : నిబంధనల ప్రకారం లేని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీలపై జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) జరిమానాల కొరడా ఝుళిపిస్తోంది. రాష్ట్రంలోని ఈ కాలేజీలను ఎన్ఎంసీ వర్చువల్ పద్ధతిలో తనిఖీ చేస్తోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని 9 మినహా దాదాపు అన్ని కాలేజీల్లోనూ ఈ తనిఖీలు పూర్తయినట్లు ఎన్ఎంసీ వర్గాలు వెల్లడించాయి. గాంధీ, ఉస్మానియాతో పాటు గత ఏడాది కొత్తగా ఏర్పాటైన వైద్య కళాశాలలను కూడా తనిఖీ చేశారు. ఇందులో కొన్నింటికి రూ.2 లక్షలు, మరికొన్నింటికి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు జరిమానా వేసినట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించిన నోటీసులు ఇంకా కాలేజీలకు అందలేదని తెలుస్తోంది. తనిఖీల్లో బయటపడిన లోపాలను రెండు మాసాల్లోగా సరిదిద్దుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. లేదంటే జరిమానా కట్టాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పటి దాకా కాలేజీల్లో నిబంధనల మేరకు సౌకర్యాలు లేకుంటే సీట్లలో కోత విధించడమో లేకుంటే, గుర్తింపును తాత్కాలికంగా ఆ ఏడాదికి రద్దు చేయడమో చేసేవారు. ఈ ఏడాది నుంచి కొత్త నిబంధన అమల్లోకి తీసుకొచ్చారు. ముందుగా జరిమానాలు విధిస్తారు. కాలేజీ గుర్తింపును మాత్రం రద్దు చేయరు. ఎన్ఎంసీ ప్రధానంగా అధ్యాపకులు హాజరును పరిశీలిస్తోంది. ప్రస్తుతం ప్రొఫెసర్ల హాజరు కోసం అబాస్ విధానం అమలు చేస్తున్నారు. ప్రొఫెసర్లు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి. అది వెంటనే ఢిల్లీలోని కమాండ్ కంట్రోల్ రూమ్కు చేరుతుంది. దాని ఆధారంగా వారి హాజరును ఎన్ఎంసీ స్వయంగా పర్యవేక్షిస్తోంది. హాజరు 75 శాతం కంటే తక్కువగా ఉండే కాలేజీలకు కోటి రూపాయల వరకు జరిమానా విధిస్తోంది. అనుబంధ ఆస్పత్రుల్లో పడకల సంఖ్యకు అనుగుణంగా ఓపీ, ఐపీ లేకున్నా కూడా దాదాపు అదే స్థాయిలో జరిమానా వి?ధిస్తామని ఎన్ఎంసీ పేర్కొంది. ప్రధానంగా ఈ రెండు విషయాలపై ఎన్ఎంసీ దృష్టి సారించింది. ఎన్ఎంసీ కొత్త నిబంధనల ప్రకారం ఇక నుంచి ప్రతీ కాలేజీ వి?ధిగా వార్షిక నివేదిక ఇవ్వాలి. దాన్ని ఎన్ఎంసీ వెబ్సైట్లో అప్లోడ్ చేయాలి. దాని ఆధారంగానే ఎన్ఎంసీ గుర్తింపునిస్తుంది. అధ్యాపకుల హాజరు శాతం, వారి వివరాలు, అవుట్ పేషెంట్లు, ఇన్పేషెంట్లు, ల్యాబ్ రిపోర్టులు, చేసిన సర్జరీల గణాంకాలు వంటివి ఉండాలి. ఈ వివరాలను ఎన్ఎంసీ వర్చువల్ తనిఖీలో కేంద్ర ప్రభుత్వ వెబ్సైట్ 'హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎమ్ఐఎస)'లో ఉన్న గణాంకాలతో పోల్చి చూస్తుంది. ఈ ప్రక్రియ పూర్తయి కాలేజీలకు గుర్తింపు వచ్చిన తర్వాతే మెడికోలు తదుపరి తరగతులకు వెళ్లే, కోర్సులు చేసే అవకాశం ఉంటుంది. ఎన్ఎంసీ మెడికల్ కాలేజీలను భౌతికంగా తనిఖీలు చేయదు. వార్షిక నివేదికల ఆధారంగా వర్చువల్ తనిఖీలు మాత్రమే చేసి గుర్తింపు ఇవ్వనుంది.

### గుర్తింపు ఫీజుల భారం!

ఇక నుంచి మెడికల్ కాలేజీలన్నీ ప్రతీ ఏటా వి?ధిగా ఎన్ఎంసీ నుంచి గుర్తింపు పొందాలి. ఇప్పటి వరకు పాత కాలేజీలు ప్రతి ఐదేళ్లకొకమారు, కొత్తవి ప్రతీ ఏటా గుర్తింపు పొందాల్సి ఉండేది. కొత్త నిబంధన ప్రకారం కొత్త, పాత అనే తేడా లేకుండా ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీ ఎన్ఎంసీ నుంచి ప్రతీ సంవత్సరం గుర్తింపు పొందాలి. అంతేకాకుండా గుర్తింపు కోసం ప్రతీ ఏటా ఫీజులు కూడా చెల్లించాలి. ప్రభుత్వ వైద్య కళాశాలలకు రూ.3 లక్షల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఫీజు ఒక్కో పాత కాలేజీకి ఐదేళ్లకొకమారు ఉండేది.

# రేవంత్‌రెడ్డివి 420 హామీలు..

### అధికారంలోకి వచ్చాక దాటవేత ధోరణి
### ఏపీలో కూటమిదే అధికారం: కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ,: "తెలంగాణలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఉద్దేశంతో రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు 420 హామీలిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై దాటవేసే ధోరణిని అవలంబిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇష్టారీతిన హామీలిచ్చాయి" అని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఇక్కడ తన అధికారిక నివాసంలో మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీపై వ్యక్తిగతంగా రేవంత్ పూనకం పట్టినట్లు విమర్శలు చేశారని, ఈ విధానం సరికాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేసి గెలిచారని, లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రాజ్యాంగం, రిజర్వేషన్ల అంశాల్లో బీజేపీపై తప్పుడు ప్రచారం చేసి తెలంగాణలో గెలవాలని రేవంత్ కుట్ర చేశారని ఆరోపించారు. ఇకనైనా బీజేపీపై బురదజల్లడం ఆపి, హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పాలన మొదలెట్టకుండానే.. పార్లమెంటు ఎన్నికలు తన పాలనకు పరీక్ష అని రేవంత్ చెప్పారని, పరీక్షలో ఫెయిల్ అయితే ఏం చేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగు కానున్నదని, లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెసలకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ మారనుందని చెప్పారు. రాష్ట్రంలో కమల వికాసం ఖాయమని, ఎంపీ ఎన్నికల్లో డబుల్ డిజిట్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి గెలుపు ఖాయమని చెప్పారు. ఏపీలో అల్లర్లపై విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ.. హింసాత్మక ఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏపీ మినహా తెలంగాణ సహా దేశమంతా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఏపీలో రెండు పార్టీలు, అభ్యర్థుల మధ్య ఉన్న నిరాశ, నిస్పృహ, పట్టుదలలు అల్లర్లకు కారణం కావొచ్చన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఓటింగ్ శాతం తగ్గడం పట్ల మాట్లాడుతూ.. ఎన్నికలకు రెండ్రోజుల ముందు నియోజకవర్గానికి 20-30 వేల ఓట్లు తొలగించారని, వారం రోజుల ముందు ఓటర్ స్లిప్పుల పంపిణీ చేశాక కూడా ఓట్లు తీసివేశారన్నారు. కావాలనే బీజేపీ అనుకూల ఓటర్లను తీసివేశారని ఆరోపించారు. రిగ్గింగ్ జరిగిన బూత్‌ల వివరాలను సేకరిస్తున్నామని.. అన్ని ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్రంలో ఏం జరుగుతోంది

### 'సీఎస్, డీజీపీకి ఈసీ సమన్లు
### పోలింగ్ ముగిసినా ఈ హింస ఏమిటి?
### కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్
### ఎన్నికల రోజునా నిర్లక్ష్యం..
### ఆ తర్వాత కూడా ఇంత నిర్లిప్తతా?
### ఈ హింసాకాండకు బాధ్యులెవరు?
### నేడు ఢిల్లీ వచ్చి వివరణివ్వండి.. ఈసీ శ్రీముఖం
### డీజీపీ, నిఘా చీఫ్‌తో జవహర్‌రెడ్డి అత్యవసర భేటీ
### కమిషన్‌కు ఏం చెప్పాలనే దానిపై చర్చలు
### ఇదంతా సీఎస్ వైఫల్యమేనని ఈసీ గుర్రు?





అమరావతి,: ఎన్నికల రోజు, ఆ తర్వాత కూడా రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాకాండపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ) మండిపడింది. దీనిపై గురువారం ఢిల్లీ వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డిని, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తాను బుధవారం ఆదేశించింది. 'పోలింగ్ ముగిసిన తర్వాత కూడా హింసాత్మక ఘటనలు జరగడమేంటి? రాష్ట్రంలో ఈ రెండ్రోజుల్లో జరిగిన పరిణామాలకు బాధ్యులెవరు..? పోలింగ్ రోజు నిర్లక్ష్యం వహించారు.. ఆ తర్వాత కూడా నిర్లిప్తత కనిపిస్తోంది.. ఇంతకూ ఏపీలో ఏం జరుగుతోంది..? మీరిద్దరూ ఢిల్లీకి వచ్చి సమాధానం ఇవ్వండి' అని నిర్దేశించింది. పోలింగ్ ముందు రోజు అర్ధరాత్రి నుంచి మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రి తదితర ప్రాంతాల్లో వరుసగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందా.. నిఘా వర్గాల సమాచారం లేదా.. పోలీసు బందోబస్తు చర్యల్లో లోపముందా తదితర అంశాలపై తమకు వివరణ ఇవ్వాలని స్పష్టంచేసింది. హింసాకాండ జరుగుతుందని గతానుభవాలు ఉన్నా.. ఎందుకు నిర్లక్ష్యం వహించారని నిలదీసింది. పోలింగ్ రోజు పల్నాడు ప్రాంతంలో అధికార పార్టీ దౌర్జన్యాలు, మాచర్లలో ప్రతిపక్షాల ఏజెంట్లపై దాడులు, ఇళ్లలోకి చొరబడి కుటుంబ సభ్యులను బెదిరించడం.. నరసరావుపేటలో టీడీపీ అభ్యర్థిపై దాడులకు దిగడం.. కత్తులు, కర్రలతో రోడ్లపై స్వైరవిహారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూముల వద్దే మారణాయుధాలతో దాడి చేయడాన్ని గట్టిగా నిలదీసింది. హింస జరుగుతుందని ముందే హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో ఎన్నికల పరిశీలకుడు రామ్మోహన్ మిశ్రా అక్కగకు వెళ్లారని, పరిస్థితులు చూసి అప్రమత్తం చేసినా ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలను సీఈసీ సీరియ్‌సగా తీసుకున్న నేపథ్యంలో సీఎస్, డీజీపీ గురువారం ఢిల్లీ వెళ్తున్నారు. ప్రధానంగా మూడు అంశాలపై వివరణ ఇవ్వనున్నారు. ఒకటి.. పోలింగ్ తర్వాత హింసను నియంత్రించడంలో వైఫల్యానికి కారణాలు. రెండోది.. హింసను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోవడానికి బాధ్యులెవరు..? మూడోది.. నియంత్రణ చర్యలు తీసుకుని ఉంటే అవేంటో ఈసీకి సమర్పిస్తారు. దీనిపై చర్చించేందుకు బుధవారం సాయంత్రం సచివాలయంలో సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, నిఘా చీఫ్ కుమార్ విశ్వజీత్ సమావేశమయ్యారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే సమస్యాత్మక ప్రాంతాలపై నిఘాపెట్టి ముందస్తు చర్యలు చేపట్టాల్సి ఉండగా.. అలా జరగలేదని.. తాను బాధ్యతలు తీసుకున్న రెండ్రోజుల్లోనే కాకినాడ ప్రాంతంలోని బలగాలను ఇటు తెప్పించానని డీజీపీ వెల్లడించినట్లు తెలిసింది. గతంలో అల్లర్లు సృష్టించిన అభ్యర్థుల వెంట షాడో బృందాలు ఏర్పాటు చేయలేదని, వీటన్నిటిపై దృష్టిపెట్టేందుకు తగినంత సమయం తనకు లభించలేదని అన్నట్లు సమాచారం. ఎన్నికల కోసం రాష్ట్ర పోలీసు శాఖ కేంద్రాన్ని సరిపడా బలగాలను కోరలేదని.. ఉన్న బలగాలతోనే సరిపెడతామనే అభిప్రాయం వ్యక్తం చేయడం కూడా హింసను అరికట్టలేకపోవడానికి ప్రధాన కారణంగా డీజీపీ పేర్కొన్నట్లు తెలిసింది. నిఘా విభాగం ఎప్పటికప్పుడు నివేదికలు ఇచ్చిందని, చర్యలు తీసుకోవలసింది పోలీసు బాస్ మాత్రమేనని కుమార్ విశ్వజీత్ స్పష్టం చేసినట్లు సమాచారం. ప్రధానంగా నాలుగు ఘటనలపై నివేదిక సిద్ధం చేసుకుని ఈసీ ముందుకు వెళ్లాలని సీఎస్, డీజీపీ నిర్ణయించారు. కాగా.. అధికార పక్షానికి ఓట్లు కురిపించే పథకాలకు నిధులు విడుదల చేయించడానికి చూపిన శ్రద్ధ శాంతిభద్రతల సమీక్షలో సీఎస్ జవహర్‌రెడ్డి చూపలేదని ఈసీ దృఢంగా భావిస్తోందని.. ఇదంతా ఆయన వైఫల్యమేనని గుర్రుగా ఉన్నట్లు ఐపీఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా, మాచర్ల దాడుల్లో వైసీపీ గూండాలకు పోలీసులు సహకరించారన్న ఆరోపణలపై డీజీపీని ఈసీ సంజాయుషీ కోరింది. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిని తిరుపతిలోని మహిళా యూనివర్సిటీ ఆవరణలో ఏకంగా చంపడానికి ప్రయత్నించడాన్ని తీవ్రం గా పరిగణించింది. తాడిపత్రిలో జిల్లా ఎస్పీ కారుపైనే దాడికి దిగడం ఈసీ సీరియస్ అవడానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.

# 18న రాష్ట్ర క్యాబినెట్

## పునర్విభజన సమస్యలపై చర్చించి తగు నిర్ణయం- జూన్ 2 తర్వాత ఏపీకి కేటాయించిన భవనాల స్వాధీనం

## షెడ్యూల్ 9,10లో సంస్థల పంచాయతీపై ఆరా

## ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్



రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 18న జనగనుంది. ఆ సమావేశంలో పునర్విభజనకు సంబంధించి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏండ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలపై బుధవారం సచివాలయంలో మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జూన్ 2 నాటికి రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఉద్యోగుల కేటాయింపు మొదలుకుని ఆస్తులు, అప్పుల పంపిణీ వరకు పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూలు 9, 10 లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ, విద్యుత్తు సంస్థల బకాయిలు తదితర అంశాలపై ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి చిన్న చిన్న అంశాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పీటముడి ఉన్న అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ జూన్ 2 తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనున్న నేపథ్యంలో ఏపీకి కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింకారం పెంగ్లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని ఆదేశించారు.

## ఐ ప్యాక్ ప్రతినిధులతో జగన్ భేటీ...
## ఏపీలో గెలుపుపై సీఎం కీలక వ్యాఖ్యలు..!



ఏపీలో మరోసారి వైసీపీయే అధికారంలోకి వస్తుందన్నారు ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల ఫలితాలపై సీఎం వైఎస్ జగన్ తొలిసారి స్పందించారు. గురువారం మధ్యాహ్నం ఐప్యాక్ ప్రతినిధులతో భేటీ అయిన సీఎం జగన్ ఎన్నికల ఫలితాల్ని అంచనా వేశారు. ఏపీలో మరోసారి వైసీపీ ప్రభంజనం ఖాయమన్నారు ముఖ్యమంత్రి, మళ్లీ తాము అధికారంలోకి రాబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4న ఏపీ ఫలితాలు చూసి దేశమంతా షాక్ అవబోతోందన్నారు జగన్. ప్రశాంత్ కిషోర్ కూడా ఊహించలేనన్ని సీట్లు తాము సాధించబోతున్నామని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఐప్యాక్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ 'ఏపీలో మరోసారి వైసీపీ ప్రభంజనం ఖాయం. మేం మళ్లీ అధికారంలోకి వస్తున్నాం. 2019లో 151 సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిచాం. ఈసారి అంతకంటే ఎక్కువ సీట్లే గెలుస్తాం. జూన్ 4న రాబోయే ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవుతుంది. ఫలితాల తర్వాత దేశం మొత్తం ఏపీ వైపే చూస్తుంది. ప్రశాంత్ కిషోర్ ఆలోచించలేనన్ని సీట్లు వస్తాయి. వచ్చే ప్రభుత్వంలో ఈ ఐదేళ్ల కంటే ఎక్కువగా ప్రజలకు మేలు చేస్తాం. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలానే కొనసాగుతుంది' అని అన్నారు. గురువారం మధ్యాహ్నం బెంజిసర్కిల్లో ఉన్న ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐప్యాక్) ప్రతినిధులతో సీఎం వైఎస్ సమావేశమయ్యారు. సుమారు అరగంటపాటు అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఐ-ప్యాక్ ప్రతినిధులతో సీఎం జగన్ టీం సభ్యులతో సెల్ఫీలు దిగుతూ కాసేపు సరదాగా గడిపారు. ఏపీ అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ కోసం పొలిటికల్ కన్సల్టెన్సీగా ఐప్యాక్ పని చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో తమ పార్టీ కోసం పనిచేసినందుకు ఐప్యాక్ ప్రతినిధులకు సీఎం కృతజ్ఞతలు చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా...
## త్వరలోనే కొత్త వ్యక్తికి బాధ్యతలు



తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడి నియామకం ఉండనుంది. ఈ విషయాన్ని ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటించింది. జూన్ నెలాఖరులో లోకల్ బాడీ ఎన్నికలు ఉండటంతో ఆలోగానే కొత్త అధ్యక్షుడిని నియమించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయబోతున్నారు. దీంతో ఆశావహులు చాలామంది దీనికోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

### మంత్రి పదవి కావాలంటున్నాడే..

రెడ్డి సామాజికవర్గానికి చెందిన రేవంత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతుండటంతో ఇతర సామాజిక వర్గాలకు పీసీసీ పదవి దక్కే అవకాశం కనపడుతోంది. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కావాలని పట్టుబడుతున్నారు. ఆయన సోదరుడు వెంకటరెడ్డి మంత్రిగా ఉండటంతో మంత్రి పదవి దక్కడం కష్టమే అవుతుంది. అయితే పీసీసీ అయినా ఇవ్వాలని పట్టుబట్టే అవకాశం ఉంది.

### భట్టి అడుగుతున్నారే..

ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందినవారికి ఇవ్వాలని భావిస్తే భట్టి విక్రమార్కకు అవకాశం ఉండొచ్చు. ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడ్డ భట్టి అదనంగా పీసీసీ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ లోక్ సభ సీటు ఆశించిన సంపత్ పేరు కూడా వినపడుతోంది. బీసీ సామాజికవర్గం నుంచి మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, అంజన్ కుమార్ యాదవ్ మధ్య పోటీ ఉండే అవకాశం ఉంది.

### మధు యాష్కీ, సీతక్క

మధు యాష్కీగౌడ్ రాహుల్ గాంధీకి సన్నిహితుడు కాబట్టి ఆయనకు ఎక్కువ అవకాశాలు కనపడుతున్నాయి. మహేష్, అంజన్ కు రేవంత్ మద్దతు ఉంటుంది. రేవంత్ ఎవరిపేరు ప్రతిపాదిస్తే వారికే పీసీసీ పీఠం దక్కే అవకాశం కనపడుతోంది. మైనార్టీల నుంచి ఇవ్వాలనుకుంటే షబ్బీర్ అలీ పేరు వినపడుతోంది. ఎస్టీ సామాజికవర్గానికి ఇవ్వాలనుకుంటే మంత్రి సీతక్క కు అవకాశం ఉంది.

# ముఖ్యమంత్రికి చేతకాక.. విద్యుత్తు ఉద్యోగులపై నిందలా

## సీఎం రేవంత్‌రెడ్డివి చిల్లర రాజకీయాలు.. అప్పులు తప్పన్నవారు ఇప్పుడెందుకు తెస్తున్నారు?

## రాజకీయాలు తప్ప రైతుల కష్టాలు పట్టించుకోరా?

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## ఇప్పటికే ఓ బ్లాక్‌మెయిలర్‌ను గెలిపించాం

## ఎమ్మెల్సీగా మరొక బ్లాక్‌మెయిలర్ వద్దు: కేటీఆర్



హైదరాబాద్,: రాష్ట్రంలో సక్రమంగా విద్యుత్తు సరఫరా చేయించడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేతకావడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు విద్యుత్తు ఉద్యోగులపై నిందలు మోపుతూ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యుత్తు ఉద్యోగులు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని, తాము చెబితేనే కరెంటు కోతలకు పాల్పడుతున్నారంటూ సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడటం తగదని హితవు పలికారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో బుధవారం ఆ మూడు జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. నారాయణఖేడ్‌లో మంగళవారం ఉపాధ్యాయుల మీద పోలీసులు దౌర్జన్యం, లాఠీచార్జికి పాల్పడ్డారని, ఎన్నికల విధుల్లో పాల్గొన్నందుకు తగిన వేతనం ఇవ్వాలని అడగడం తప్పా? అని ప్రశ్నించారు. ''ప్రభుత్వం అప్పులు చేయడమే తప్పు అన్నట్లుగా ప్రచారం చేసిన కాంగ్రెస్ సన్నాసులు ఇప్పుడు రూ.వేల కోట్ల అప్పులు ఎందుకు చేస్తున్నారు'' అని కేటీఆర్ నిలదీశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారానికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### రాజకీయాలు తప్ప.. రైతుల కష్టాలు పట్టవా

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు, రాజకీయాలు తప్ప.. రైతాంగం కష్టాలు పట్టడంలేదని కేటీఆర్ విమర్శించారు. ఓవైపు అకాల వర్షాలతో, మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు స్తంభించిపోవడంతో రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 25 రోజులుగా మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనకపోవడంతో అన్నదాతలు అవస్థపడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసినందున.. ప్రభుత్వం ఇప్పటికైనా ధాన్యం కొనుగోలుపై దృష్టి పెట్టాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ఎఫ్‌సీఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ఒక బ్లాక్ మెయిలర్‌ను అభ్యర్థిగా నిలబెడుతున్నారని, ఆయనను గెలిపిస్తే మరో నయీంలాగా మారతారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఒక బ్లాక్‌మెయిలర్‌ను గెలిపించామని, ఆయన పాలన ఎలా ఉందో చూస్తున్నామని పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాగా, అచ్చంపేటలో తమ పార్టీ నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

### సమావేశానికి పలువురు నేతల డుమ్మా

కేటీఆర్ నిర్వహించిన ఈ సమావేశానికి నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు చెందిన పలువురు నేతలు గైర్హాజరైనట్లు సమాచారం. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలో వారు అసంతృప్తితో ఉన్నట్లు, పార్టీ కోసం పనిచేస్తున్న తమకు కాదని.. కొత్తగా పార్టీలో చేరిన రాకేశ్‌రెడ్డి టికెట్ ఇచ్చారంటూ అలకబూనినట్లు తెలుస్తోంది. సమావేశానికి 130 మంది నాయకులను ఆహ్వానించగా.. అందులో సగానికి పైగా నేతలు గైర్హాజరైనట్లు తెలుస్తోంది.

# ఏపీలో 'ఫైటింగ్'.. ఇక్కడ బెట్టింగ్

- ఆంధ్రా సరిహద్దు ప్రాంతాల్లో జోరుగా పందేలు- రూ.లక్షల్లో పందేలు కాస్తున్న 'రాజకీయ' అభిమానులు
- రూ.లక్షలు మధ్యవర్తులకు ముట్టజెప్పి మరీ తంతు
- జూన్ 4 నాటికి రూ.కోట్లలో సాగనున్న బెట్టింగ్
- ఖమ్మంలో కాంగ్రెస్ మెజార్టీ.. బీజేపీ ఓట్ల పైన కూడా.




ఖమ్మం : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కాక పుట్టిస్తున్నాయి. అక్కడి ఎన్నికలపై ఇక్కడ జోరుగా బెట్టింగ్ సాగుతోంది. అధికార మార్పిడి ఉంటుందా? వైఎస్ఆర్సీపీ, టీడీపీల్లో ఎవరికెన్ని సీట్లు వస్తాయి? పెరిగిన ఓటింగ్ ఆ రాష్ట్రంలో ఎవరికి లాభిస్తుంది? పవన్ కళ్యాణ్ పిఠాపురంలో గెలుస్తాడా? చంద్రబాబు కుప్పంలో గెలవటం ఖాయమేనా..? జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందా? ఇలాంటి అనేక అంశాలతో పాటు కొన్ని కీలక స్థానాలపైనా బెట్టింగ్ కొనసాగుతోంది. ఏపీసీసీ అధ్యక్షులు షర్మిల గెలుపోటములపైన కూడా పందేలు కాస్తున్నారు. వృద్ధులు, మహిళలు, పేదలు, గ్రామీణ ప్రాంత ఓటింగ్ పెరగటం ఏపీ ప్రభుత్వానికి సానుకూలమా? ప్రతికూలమా? అని కూడా ఆరా తీసి.. బెట్టింగ్కు దిగుతున్నవారూ ఉన్నారు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి కూడా సమాచారం సేకరిస్తుండటం గమనార్హం. తెలంగాణ లోక్సభ ఫలితాల కన్నా.. కేంద్రంలో అధికార మార్పిడికన్నా.. ఏపీ ఎన్నికల పైనే సరిహద్దు ప్రాంతాల్లో చర్చ జరుగుతుండటం.. రాజకీయాలను ప్రతిష్టాత్మకంగా తీసుకునే వారు బెట్టింగ్లకు పాల్పడటం కనిపిస్తోంది.

### మధ్యవర్తులు.. బాండ్ల రూపంలో..

రూ.5వేలు మొదలు రూ.10 లక్షల వరకు సాగుతున్న ఈ బెట్టింగ్లన్నీ ముగ్గురు, నలుగురు ఓ బృందంగా ఏర్పడి పందేలు కాస్తున్నారు. విడివిడిగానూ పందేలు కాసే వారూ ఉన్నారు. డబ్బులున్న వాళ్లు మధ్యవర్తికి రూ.లక్షలు ముట్టజెప్పి బాండ్ పేపర్లపై సంతకాలు చేస్తూ.. సాక్షులతోనూ సంతకాలు చేయిస్తున్నారు. డబ్బులు లేనివారు రూ.లక్షల విలువ చేసే భూములు, ప్లాట్లను తాకట్టు పెట్టి మరీ పందేలు కాస్తున్నారు. బాండ్ పేపర్లు, ప్రాంసరీ నోట్ల మీద అగ్రిమెంట్ చేసుకుంటున్నారు. ఇప్పటికే మొదలైన ఈ బెట్టింగ్ ప్రహసనం జూన్ 4వ తేదీ ఫలితాల వరకు సాగే అవకాశం ఉంది. అంటే దాదాపు రూ.కోట్లలో డబ్బులు మారే అవకాశాలున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఎగ్జిట్, ఒపీనియన్ పోల్స్ నిషేధించిన నేపథ్యంలో గతంలో సర్వేలు, పోలింగ్ సరళి, విశ్లేషకుల అంచనాలు, మీడియాలో కథనాల ఆధారంగా బెట్టింగ్ చేస్తున్నారు. ఏపీలో పరిచయమున్న జర్నలిస్టులు, రాజకీయ పరిజ్ఞానం ఉన్న ఆ రాష్ట్ర బంధుమిత్రులకు ఫోన్లు చేసి ఆరా తీస్తూ పందేలు కాస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నగరంతో పాటు సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాలు, భద్రాచలం, అశ్వారావుపేట, కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఈ తరహా పందేలు ఎక్కువగా సాగుతున్నట్టు సమాచారం. అగ్రిమెంట్ చేసుకున్న బాండ్లను బయటపెట్టేందుకు మాత్రం ఇష్టపడటం లేదు. వాటిని చూపిస్తున్నారు కానీ ఫొటో తీసుకునేందుకు మాత్రం ఇవ్వట్లేదు. కొందరైతే పందెం ఓడినవాళ్లు స్నేహితులకు మందు, విందులు ఇవ్వాలనే ఒప్పందం కూడా చేసుకుంటుండటం గమనార్హం.

### పార్టీ సొసైటీలు ఉన్నచోట మరీ ఎక్కువగా

సామాజిక కోణంలో ఏపీ.. పార్టీల వారీగా విడిపోయింది. అదే సంస్కృతి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉంది. ముఖ్యంగా ఖమ్మం నగరంలోని కొన్ని కాలనీలు, సత్తుపల్లి, మధిర నియోజకవర్గంలోని కొన్ని ఏరియాల్లో ఇది కనిపిస్తోంది. వేంసూరు, ఎర్రుపాలెం, మధిర, బోనకల్, చింతకాని, కల్లూరు తదితర మండలాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఈ తరహా పరిస్థితి ఉంది. అటువంటి చోట జగన్, వైఎస్ఆర్సీపీ ఫ్యాన్స్ ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. టీడీపీ, జనసేన అభిమానులు ఎన్డీఏ కూటమికి పీఠం దక్కుతుందని పందేలు వేస్తున్నారు. పవన్కళ్యాణ్, లోకేష్, చంద్రబాబు గెలుపోటములపైనా బెట్టింగ్లు పెడుతున్నారు. టీడీపీకి వందకు పైన స్థానాలు వస్తాయని కొందరు అంటుంటే.. 2019 కన్నా కొన్ని సీట్లు తగ్గినా 100-130 స్థానాలతో మళ్లీ జగనే సీఎం అవుతారని పందేలు కడుతున్నారు. పార్టీ సొసైటీలున్న ప్రాంతాల నుంచి ఏపీ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన అనేక మంది ఈ తరహా బెట్టింగ్లపై అమితాసక్తి చూపుతున్నారు. ఈ ఫలితాలపై కొందరు స్నేహితుల మధ్య కూడా మనస్పర్ధలు, గొడవలు జరుగుతుండటం గమనార్హం. ముఖ్యంగా రెస్టారెంట్లు, మద్యం సిట్టింగ్ల వద్ద పొలిటికల్ డిస్కషన్స్ ఎక్కువగా జరిగి విభేదాలకు దారితీస్తున్నాయి. ఏపీలోని ఉమ్మడి కృష్ణ, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాల నుంచి అనేక మంది ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్ తదితర జిల్లాల్లో స్థిరపడ్డారు. వీరు ఏపీ పరిస్థితులపై ఆరా తీసి.. అవసరమైతే అక్కడికి వెళ్లి తెలుసుకొని మరీ బెట్టింగ్ చేస్తున్నారు.

### ఖమ్మం లోక్సభ మెజార్టీపైన కూడా..

విచిత్రమేమంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేక మంది ఏపీలో వైఎస్ఆర్సీపీ గెలవాలని ఆకాంక్షిస్తుంటే.. మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఖమ్మం నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో బీఆర్ఎస్కు చెందినవారు 'కూటమి' గెలుపును కాంక్షిస్తున్నారు. ఈ గందరగోళ సమీకరణాల కారణంగానే మొన్నటి లోక్సభ ఎన్నికల్లో టీడీపీ రెండు గ్రూపులుగా విడిపోయి ఒకటి బీజేపీకి, మరొకటి కాంగ్రెస్కు మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే ఖమ్మం లోక్సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి రెండు లక్షలకు పైగా మెజార్టీ, లక్ష ఆధిక్యతతో గెలుస్తారని కూడా బెట్టింగ్లు సాగుతున్నాయి. మధిర నియోజకవర్గంలో కొన్నిచోట్ల బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కొద్దిపాటి ఓట్లతోనైనా బయటపడతారని బెట్టింగ్లు పెడుతుండటం గమనార్హం. ఇక బీజేపీకి వచ్చే ఓట్లపైనా బెట్టింగ్లు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో 24వేల పైచిలుకు ఆ పార్టీకి వచ్చాయి. ఈసారి డిపాజిట్ దక్కుతుందని, దక్కదని కొందరు పందేలు పెడుతున్నారు. తెలంగాణ లోక్సభ ఎన్నికలపై బెట్టింగ్ మాత్రం నామమాత్రంగానే సాగుతోంది.

# యూపీలో ఎవరిది పైచేయి

## ఎన్‌డీఏకు ఇండియా గట్టి పోటీ

## ఎస్పీ-కాంగ్రెస్‌వైపు దళితులు, ముస్లింలు.. బీఎస్పీ బలహీనం



న్యూఢిల్లీ,: ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ బలమైన పార్టీగా ఉన్నప్పటికీ 2019లో ఆ పార్టీ సాధించిన ఫలితాలు పునరావృతం కావని ప్రతిపక్ష శిబిరంలో ఉన్న పలువురు నేతలు, రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ప్రతిగా బీజేపీ నేతలు మాత్రం.. రామమందిరం నిర్మాణం, డబుల్ ఇంజిన్ సర్కార్ హయాంలో జరిగిన నిర్మాణాత్మక కార్యక్రమాలతో గతంలో కంటే ఎక్కువ ఫలితాలు సాధిస్తామని ఆశాభావంతో ఉన్నారు. 2014లో యూపీలో బీజేపీ 71 సీట్లు సా?ధించగా, 2019లో 62 సీట్లు గెల్చుకుంది. ఆ పార్టీ మిత్రపక్షం అప్నాదళ్ (ఎస్) మరో రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఈసారి రాష్ట్రంలోని మొత్తం 80 సీట్లలో తమ ఎన్‌డీఏ కూటమి 75కుపైగా స్థానాలను సాధిస్తుందని కమల నాథులు ఆత్మవిశ్వాసంతో ఉండగా.. 50 సీట్లకే పరిమితం అవుతుందని ప్రతిపక్ష శిబిరంలో ఉన్న వాళ్లు చెబుతున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీనైతే యూపీలో ఇండియా కూటమి తుఫాన్ రానుందని, 50 సీట్లను తాము గెల్చుకుంటామని చెప్పారు. దీంతో ప్రజాతీర్పు ఎవరికి అనుకూలమనేది ఆసక్తిగా మారింది.

### అఖిలేశ్.. పీడీఏ వ్యూహం

రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, ఎస్పీ నేతృత్వంలోని ఇండియా కూటముల మధ్య పోటీ కేంద్రీకృతమై ఉండగా.. మాయావతి సారథ్యంలోని బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తోంది. ఒవైసీ ఎంఐఎం కూడా యూపీలో ఓ స్థానిక పార్టీతో కలిసి తన ఉనికి కోసం పోరాడుతోంది. ఇండియా కూటమితో పోలిస్తే పలు సామాజిక వర్గాలను ఎన్‌డీఏ కూటమి తమ వైపునకు తిప్పుకొన్నప్పటికీ ఈసారి గతంలో లేనంతగా బలమైన పోటీని ఎదుర్కొంటోంది. ఇందుకు ప్రధాన కారణం- గతంలో ప్రతిపక్ష ఓట్లను చీల్చిన బీఎస్పీ రోజురోజుకూ బలహీనపడుతోంది. 2019 ఎన్నికల్లో దాదాపు 20% ఓట్లు సాధించిన ఆ పార్టీ.. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో 13% ఓట్లకే పరిమితమైంది. ప్రస్తుత ఎన్నికల్లో తన ఓటు శాతాన్ని మరింత కోల్పోనుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. బీఎస్పీ బలమైన మద్దతుదారైన దళిత ఓటుబ్యాంకులో గణనీయమైన భాగం ఈసారి కాంగ్రెస్‌వైపు మళ్లిందన్న అంచనాలు వెలువడు తున్నాయి. మరోవైపు, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా.. తమ పార్టీపై ఉన్న యాదవ్-ముస్లింల పార్టీ అన్న ముద్రను చెరిపివేసుకునేలా ఈసారి పీడీఏ (పిచ్‌డా దళిత్ అల్పసంఖ్యాక్ - బీసీ, ఎస్సీ, మైనారిటీ) నినాదంతో కొత్త ప్రయోగానికి తెర తీశారు. ఎస్పీ పోటీ చేస్తున్న 62 సీట్లలో కుర్మీ, మౌర్య, శాక్య తదితర పలు బీసీ వర్గాలకు, దళితులకు సీట్లు కేటాయించారు. ముస్లిం ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉన్న నియోజకవర్గాల్లోనూ హిందూ అభ్యర్థులనే అఖిలేశ్ నిలబెట్టి.. బీజేపీ హిందూ-ముస్లిం వ్యూహాన్ని ఎదుర్కొనే ప్రయత్నం చేశారు. మరోవైపు, పలు నియోజకవర్గాల్లో బీఎస్పీ ముస్లిం అభ్యర్థులను బరిలో నిలిపింది. 20 సీట్లలో ఎంఐఎం తలపడుతోంది.

## నెయిల్ పాలిష్ వాడితే క్యాన్సర్ వస్తుందా.. ఇప్పుడు తెలుసుకోండి!



అమ్మాయిలు అందంగా కనిపించడానికి చాలా ప్రాధాన్యత ఇస్తారు. జుట్టు నుంచి.. చేతి గోర్ల వరకు తమ అందాన్ని కాపాడుకుంటూ ఉంటారు. ఇలా గోర్లను సైతం అందంగా కనిపించేలా చేయడంలో నెయిల్ పాలిష్ కీలక పాత్ర పోషిస్తుంది.ఎన్నో రకాల నెయిల్ పాలిష్‌లు మార్కెట్లు సులభంగా లభ్యమవుతున్నాయి.అయితే నెయిల్ పాలిష్‌లు ఎక్కువగా ఉపయోగించడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. వీటిని తరచూ వినియోగిస్తే.. నెయిల్ కలర్ పాడవుతుంది. జెల్ నెయిల్ పాలిష్‌ను ఆరబెట్టడానికి ఉపయోగించే యూవీ కిరాణాల వల్ల చర్మ క్యాన్సర్, వృద్ధాప్యం పెరుగుతాయి.కాబట్టి ముందుగా జెల్ మేనిక్యూర్ ఉపయోగించే ముందు వేళ్లపై సన్ స్క్రీన్‌ను అప్లై చేయడం మంచిది. రసాయనాలతో నెయిల్ పాలిష్‌ను తొలగించడం వల్ల మీ గోర్లు గరుకుగా మారతాయి. గోళ్లకు పగుళ్లు ఏర్పడతాయి. నెయిల్ పాలిష్‌లోని రసాయనాలు.. నోటి ద్వారా ప్రవేశించి అనారోగ్య సమస్యల్ని తెచ్చి పెడుతుంది.నెయిల్ పాలిష్‌ని ఎక్కువగా ఉపయోగించడకూదు. వేటిని పడితే వాటితో గోళ్ల రంగుని రిమూవ్ చేయకూడదు. యూవీ లైట్లకు బదులుగా ఎల్ఈడీ క్యూరింగ్ టైట్లను ఉపయోగించే సెలూన్‌కి వెళ్లడం మంచిది. ఎల్ఈడీ లైట్లు కూడా మీ గోళ్ల రంగును వేగంగా నయం చేస్తుంది.ప్రత్యేకమైన సందర్భాల్లో మాత్రమే నెయిల్ పాలిష్‌ను ఉపయోగించండి. ప్రతి రోజూ గోర్ల రంగును ఉపయోగించ కూడదు. ఎందుకంటే గోర్లు కూడా తమను తాము రిపేర్ చేసుకోవడానికి సమయం ఇవ్వాలి. అలాగే తక్కువ రసాయనాలు కలిగిన బ్రాండ్‌లను కొనుగోలు చేయడానికి ప్రయత్నించండి.

## భారత స్టాక్ మార్కెట్ లో ఏమిటీ పన్నులు, ఛార్జీల వాయింపులు?




నోరు మెదపని సీతారామన్‌భారత స్టాక్ మార్కెట్లో వివిధ రకాల ప్రభుత్వ , స్టాక్ ఎక్స్ ఛేంజీల ఛార్జీలున్యూఢిల్లీ: భారత స్టాక్ మార్కెట్లో, రియల్ ఎస్టేట్ లావాదేవీల్లో అత్యధిక పన్నుల విషయంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నోరు మెదపలేదు.అయితే తర్వాత దానిపై వీడియో వైరల్ అయింది.బిఎస్ఈ ఈవెంట్ లో మల్టీపుల్ ట్యాక్సెస్, ఛార్జెస్ పై ఓ బ్రోకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "నేడు భారత ప్రభుత్వం బ్రోకర్ల కన్నా ఎక్కువ సంపాదిస్తోంది. నేను ఎంతో రిస్క్ తీసుకుని ఉన్నదంతా పెట్టుబడిగా పెడుతున్నాను. కానీ ప్రభుత్వం నా లాభాన్నంతా లాగేసుకుంటోంది. మీరు నా భాగస్వాములే. దీనిపై ఏమి చెప్పాలనుకుంటున్నారు?" అని ప్రశ్నించాడు. ఆ బ్రోకర్ ఇళ్లు కొన్నప్పుడు కూడా దానికి విధించే పన్నుల గురించి లేవనెత్తారు. దానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ " ఇక్కడ కూర్చుని ఓ స్లీపింగ్ పార్ట్ నర్ జవాబు చెప్పలేరు" అన్నారు.భారత స్టాక్ మార్కెట్ లో విధించే వివిధ రకాల పన్నులు:భారత స్టాక్ మార్కెట్ లో ప్రభుత్వం, స్టాక్ ఎక్స్ఛేంజీలు మల్టీపుల్ స్టాట్యూయరీ ఛార్జెస్ విధిస్తుంటాయి. ఆ ఛార్జీలు ఇలా ఉంటాయి: సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్ టిటి). ఈ పన్ను మీరు ఎన్ని షేర్లు కొన్నా, అమ్మినా అటుయిటూ రెండు వైపులా విధిస్తుంటారు. మీ దగ్గర తక్కువ డబ్బు ఉండి, మీరు మార్జిన్ మనీతో ట్రేడ్ చేసినా చివరికి మీకు మిగిలేది స్వల్పమే. రిస్క్ మాత్రం ఎక్కువ. ఎక్స్ఛేంజ్ ట్రాన్సాక్షన్ ఛార్జీ జిఎస్ టి(గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్) సెబీ ఛార్జెస్ స్టాంప్ డ్యూటీ డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి) ఛార్జెస్ లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్ టి సిజి) ట్యాక్స్ఈ లెక్కల అంశాన్ని లేవనెత్తినప్పటికీ కేంద్ర ఆర్థిక మంత్రి మౌనం వహించారు. ఎలాంటి వివరణ ఇవ్వలేదు. ప్రపంచంలోని ఏ స్టాక్ మార్కెట్ లోనైనా ఇలా ఉంటుందా అన్నది కూడా తెలుపలేదు.

## జూన్ 2న జైలుకు వెళ్లను.. కేజ్రీవాల్ ప్రకటనపై సుప్రీంలో ఈడీకి ఎదురుదెబ్బ



ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటనపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఈడీకి ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్ ప్రకటనపై (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేసింది, దానిపై కోర్టు విచారణకు నిరాకరించింది.ప్రజలు ఆప్‌కి ఓటేస్తే జూన్ 2న తాను మళ్లీ జైలుకు వెళ్లనని అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఎస్సీ (సుప్రీంకోర్టు) నిరాకరించింది.జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కేజ్రీవాల్ తన పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో జూన్ 2న మళ్లీ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. తమ పార్టీ నేతలు కష్టపడి జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు.ఆప్‌ని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ తనను జైలుకు పంపిందని కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ ప్రయత్నాలు విఫలమయ్యాయని.. మా పార్టీ మరింత సంఘటితమైందని అన్నారు.ఈడీ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రజలు ఆప్‌కి ఓటు వేస్తే జూన్ 2న మళ్లీ జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఎన్నికల ర్యాలీల్లో కేజ్రీవాల్ చేసిన ప్రసంగాన్న కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. ఇది అతని అవగాహన, మేము ఏమీ చెప్పలేమని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.

## కియా.. భారీ అగ్నిప్రమాదం, భారీగా ఆస్థి నష్టం.. ఏం జరిగింది?




ఉమ్మడి అనంతపురం జిల్లాలో కియో కార్ల అనుబంధ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. దాదాపు 15 కోట్ల వరకు ఆస్తినష్టం సంభవించినట్లు సమాచారం.అసలేం జరిగింది? ఇంకా లోతుల్లోకి వెళ్తే..కియా అనుబంధ పరిశ్రమ ఎన్ఎల్ఏపీలో బుధవారం సాయంత్రం ఆరుగంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. కార్లకు సంబంధించి హెడ్ లైట్లు, గ్లాసులు తయారు చేసే పరిశ్రమ ఇది.సాయంత్రం కార్మికులు వెల్డింగ్ పనులు చేస్తున్న క్రమంలో నిప్పురవ్వలు ఎగిరిపడ్డాయి. పక్కనే ఉన్న దుస్తులకు తొలుత మంటలు వ్యాపించాయి. క్షణాల్లో మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడడంతో కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. మంటల్లో యంత్రాలు ఇతర సామాగ్రి కాలిబూడిదయ్యాయి.కార్మికులు మంటలను ఆర్పడానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. మంటల ప్రభావానికి గాజు గ్లాసులు ఎగిరిపడ్డాయి. సమాచారం తెలియగానే పోలీసులు పరిశ్రమ వద్దకు చేరుకుని పరిస్థితి పరిశీలించారు. పెనుకొండ, హిందూపురం ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చాయి. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.మంటలు ఆర్పే క్రమంలో ఇద్దరు కార్మికులకు స్వల్పగాయాలయ్యాయి. వారిని సమీపంలోకి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు. నష్టం ఇంకా అంచనా వేయాల్సి ఉందని కంపెనీ ఉద్యోగులు చెప్పుకొచ్చారు.



# నిరుద్యోగులకు శుభవార్త.. ప్రభుత్వ రంగ సంస్థలో 1,683 ఉద్యోగాలకు నోటిఫికేషన్..

నిరుద్యోగులకు గుడ్‌న్యూస్. ప్రముఖ ప్రభుత్వ రంగ విద్యాసంస్థలో భారీ సంఖ్యలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చింది. సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (SGPGI)లో జూనియర్ ఇంజనీర్, నర్సింగ్ ఆఫీసర్, రిసెప్షనిస్ట్, మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్, టెక్నీషియన్, స్టెనోగ్రాఫర్, ఇతర పోస్టులకు నోటిఫికేషన్ రిలీజ్ అయింది.ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కింద మొత్తం 1,683 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హత ఉన్నవారు అధికారిక వెబ్‌సైట్ https://sgpgims.org.inలో ఆన్‌లైన్ మోడ్‌లో అప్లై చేసుకోవచ్చు. ఇందుకు 2024, జులై 31 వరకు గడువు ఉంది. ఖాళీల వివరాలుSGPGIలోని వివిధ విభాగాల్లో ఖాళీలకు రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. మొత్తం 1,426 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే ఒక జూనియర్ ఇంజనీర్ (టెలికాం) పోస్టు, 40 సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ ఉద్యోగాలు, 22 స్టోర్ కీపర్ పోస్టులు, 84 స్టెనోగ్రాఫర్, 19 రిసెప్షనిస్ట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.వీటితో పాటు టెక్నీషియన్ (రేడియోథెరపీ)- 8, టెక్నికల్ అసిస్టెంట్ (న్యూరో-ఓటాలజీ)- 3, జూనియర్ ఫిజియోథెరపిస్ట్- 3, పెర్ఫ్యూషనిస్ట్ - 5, టెక్నీషియన్ (రేడియాలజీ)- 15, మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్- 21, టెక్నీషియన్ (డయాలసిస్) - 37, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గ్రేడ్.(GST- 8 ఉద్యోగాలు, జూనియర్ ఆక్యుపేషనల్ థెరపిస్ట్- 3, న్యూక్లియర్ మెడిసిన్, టెక్నాలజిస్ట్- 7 పోస్టులను భర్తీ చేయనున్నారు. అప్లికేషన్ ఫీజు రిక్రూట్‌మెంట్ కోసం అప్లై చేసేవారు పోస్టును బట్టి ఎగ్జామ్ ఫీజు చెల్లించాలి. ఈ మొత్తం అన్ రిజర్వ్‌డ్,వర్గాలకు రూ. 1,180 ఉంటుంది. వర్గాల అభ్యర్థులు రూ.708 (ఫీజు రూ. 600 రూ.108) చెల్లించాలి. అర్హత ఏంటి?ఈ ఉద్యోగాలకు అప్లై చేసే వారి వయసు 2024 జనవరి 1 నాటికి 18 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగాలకు అప్లై చేసేవారు, ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు పొందిన




ఇన్‌స్టిట్యూట్ లేదా యూనివర్సిటీ నుండి (ఆనర్స్) నర్సింగ్/ నర్సింగ్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి లేదా ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్/బోర్డ్ లేదా యూనివర్సిటీ నుండి (పోస్ట్ సర్టిఫికేట్)/ పోస్ట్ బేసిక్ నర్సింగ్ క్వాలిఫై అవ్వాలి. అంతేకాకుండా కనీసం 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల అనుభవం ఉండాలి.జూనియర్ ఇంజనీర్ (టెలికాం) ఉద్యోగానికి టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో ఫస్ట్ క్లాస్ డిప్లొమాతోపాటు సంబంధిత రంగంలో 2 సంవత్సరాల అనుభవం అవసరం. జూనియర్ ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు ఫిజియోథెరపీ థెరపీ (%పీటీ%)లో మాస్టర్స్ డిగ్రీ ఉండాలి. రిసెప్షనిస్ట్ ఉద్యోగానికి, గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ లేదా జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్‌లో పోస్ట్-గ్రాడ్యుయేట్ డిప్లొమా ఉండాలి. పబ్లిక్ రిలేషన్స్/ పబ్లికేషన్స్/ ప్రింటింగ్/పబ్లిషింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రయారిటీ ఉంటుంది. ఇతర పోస్టుల అర్హతల కోసం అధికారిక వెబ్‌సైట్ చెక్ చేయవచ్చు. సెలక్షన్ ప్రాసెస్‌కామన్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను సెలక్ట్ చేస్తారు. ఈ ఎగ్జామ్ 2 గంటల పాటు ఉంటుంది. మొత్తం 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. కరెక్ట్ ఆన్సర్‌కు ఒక మార్కు ఇస్తారు, తప్పు సమాధానాలకు 1/3 (మూడవ వంతు) మార్కు తీసివేస్తారు. సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఉంది

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు - సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇవే



ఆంధ్రప్రదేశ్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ ఇసుక తవ్వకాలు ఉండకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సుప్రీం ఆదేశాలను సైతం పట్టించుకోకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు సాగటంపై మండిపడింది.అక్రమ ఇసుక తవ్వకాలను నిలిపివేయడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కమిటీలో కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులను కూడా నియమించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.నాలుగు రోజుల్లో ఇసుక రీచ్లలో తవ్వకాల నిలిపివేతకు చర్యలునాలుగు రోజుల్లోపు అక్రమ ఇసుక రీచ్లను సందర్శించి వాటిని నిలిపివేయడానికి తగిన చర్యలను తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి జిల్లాలో ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ లను కూడా ఏర్పాటు చేయాలని సుప్రీం ఆదేశించింది. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలను కూడా ఏర్పాటు చేయాలని..వాటికి పబ్లిసిటీ ఇవ్వాలన్నారు. తమ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు నియమించిన అధికారులుగా గుర్తుంచుకోవాలని.. ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.


### సుప్రీంకోర్టు ఆదేశాల ఉల్లంఘన:

ఏపీలో యథేచ్ఛగా అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ధృవీకరించింది. ఆ మేరకు మధ్యంతర నివేదికను సమర్పించింది. 10 వేల కోట్ల రూపాయల మేరకు అక్రమ ఇసుక రవాణా జరిగిందని ప్రతివాది తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఏపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఫోటోలు, ఆధారాల సహా ప్రతివాది దండా నాగేంద్ర కుమార్ నేడు సుప్రీం ముందు ఉంచారు. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడానికి వెంటనే అధికారుల బృందాలను క్షేత్ర స్థాయికి పంపాలని గత వారం సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి అక్రమ ఇసుక తవ్వకాలు ఆపేశారా.. లేదా? అన్నది తనిఖీ చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది.

### ప్రభుత్వ అఫిడవిట్ ను తిరస్కరించిన సుప్రీంకోర్టు:

ఇసుక అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. ఏపీ ప్రభుత్వం చర్యలన్నీ కాగితాలకే పరిమితమని తమకు తెలుసని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నేడు సుప్రీంకోర్టు అక్రమ ఇసుక తవ్వకాల నిలిపివేతపై తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని ఏపీ ప్రభుత్వాన్ని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు ఇంకా కొనసాగుతున్నాయంటూ కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ కూడా సుప్రీంకోర్టుకు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏపీలో ఇసుక వ్యవహారం ప్రతీ సారి సంచలనంగా మారుతోంది.

# సిటీలో గజం 8 వేలు.. సెంట్ 4 లక్షలే.. ఇప్పుడు కొంటే కనీసం 15 లక్షల లాభం!



ల్యాండ్ మీద ఇన్వెస్ట్ చేయాలన్న ఆసక్తి ఉన్నవారు ఎక్కడైనా ఇన్వెస్ట్ చేయచ్చు. లాభం వస్తుందంటే అది హైదరాబాద్ అయినా.. హైదరాబాద్ శివారు ప్రాంతాలైనా..ఏపీలో అయినా ఎక్కడైనా సరే లాభం కోసమే పెట్టుబడులు పెడతారు. అయితే ఎంత తక్కువ రేటు పలుకుతున్నప్పుడు ఇన్వెస్ట్ చేస్తారో అంతకంటే ఎక్కువ లాభాలు అయితే పొందే ఛాన్స్ ఉంది. పెట్టుబడి పెట్టాలనుకుంటే మూడు రకాల ల్యాండ్స్ ఉంటాయి. డెవలప్ అయిన దాంట్లో పెట్టడం ఒకటి. డెవలప్ అవుతున్న దాంట్లో పెట్టడం ఒకటి. డెవలప్ కాబోతున్న దాంట్లో పెట్టడం ఒకటి. ఈ మూడింటిలో డెవలప్ కాబోతున్న దాంట్లో పెట్టుబడి పెడితేనే ఎక్కువ లాభాలు ఆశించవచ్చు. ఎందుకంటే చాలా తక్కువ ధరకే ఇక్కడ ల్యాండ్ అనేది దొరుకుతుంది. మధ్యతరగతి వాళ్ళు కూడా భరించగలిగేలా ఇక్కడ ల్యాండ్ రేట్లు అనేవి తక్కువగా ఉంటాయి.ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఏరియా కూడా మిడిల్ క్లాస్ బడ్జెట్ కి అందేదే. మీరు ఏపీకి చెందిన వారు అయితే ఇన్వెస్ట్ మెంట్ కి ఇది బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. విజయవాడ సిటీలో ప్లాట్ కొనాలంటే పెనమలూరులో గజం 18 వేలు ఉంది. పోరంకిలో కూడా గజం 18 వేలు ఉంది. గన్నవరంలో 17 వేలు ఉంది. కంకిపాడులో గజం 12 వేలు ఉంది. అయితే కంకిపాడు దగ్గర మాత్రం గజం 8 వేలు పలుకుతుంది. బందర్ రోడ్డు కంకిపాడు దగ్గర ప్రొద్దుటూరు విలేజ్ లో గజం 8 వేలు పలుకుతుంది. ఉయ్యూరు నుంచి పామర్రు వరకూ వెంచర్స్ ఉన్నాయి. ఏ వెంచర్ లో అయినా గజం 15 వేల నుంచి 30 వేల రేంజ్ లో ఉన్నాయి. అంటే సెంట్ (150 గజాలు) స్థలం కొనాలంటే 23 లక్షల నుంచి 45 లక్షలు అవుతుంది. విజయవాడలోని గొల్లపూడిలో 48 గజాలు (సెంట్) 30 లక్షలు పలుకుతుంది.

### సెంట్ 4 లక్షలే (గజం 8 వేలే):

ఈ లెక్కన 3 సెంట్లు కొనాలంటే 90 లక్షలు అవుతుంది. మంగళగిరి, ముస్తాబాద్ ఏరియాల్లో కూడా సెంట్ 15 లక్షలు పలుకుతుంది. 3 సెంట్లు స్థలం కొనాలంటే 45 లక్షలు అవుతుంది. ఇక బందర్ రోడ్ లో సెంట్ 10 లక్షల నుంచి 30 లక్షల రేంజ్ లో ఉంది. కంకిపాడులో సెంట్ 6,7 లక్షల నుంచి 12 లక్షలు ఉంది. మధ్యతరగతి వాళ్ళు కొనాలంటే కష్టమైన పని. అయితే కంకిపాడుని ఆనుకుని ఉన్న ప్రొద్దుటూరులో మాత్రం సెంట్ 4 లక్షలకే అమ్ముతున్నారు. అంటే గజం 8,333 రూపాయలు పడింది. 12 లక్షలకే 150 గజాలు అంటే 3 సెంట్ల స్థలం సొంతం చేసుకోవచ్చు. ప్రభుత్వ ధరే సెంట్ 5 లక్షలు ఉంది. కానీ ఇక్కడ మాత్రం 4 లక్షలకే అమ్ముతున్నారు. విద్యుత్ కనెక్షన్, నీటి సదుపాయం, విశాలమైన రోడ్లు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి.


### కనీసం 15 లక్షలు లాభం:

తక్కువ రేటు ఉన్నప్పుడే కొనుక్కుంటే తక్కువ సమయంలో డబుల్, ట్రిబుల్ అవుతుంది. బందర్ రోడ్ కి 1.5 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ తూర్పు బైపాస్ రోడ్ వస్తుంది. అది వస్తే కనుక గుంటూరు, గన్నవరం ఏరియాలకు 5 నుంచి 10 నిమిషాల్లో చేరుకోవచ్చు. గన్నవరం నుంచి ముస్తాబాద్, గొల్లపూడి ఏరియాలకు పడమర బైపాస్ రోడ్డు రాక ముందు.. అక్కడ కొన్ని ఏరియాల్లో గజం 3 వేలు, 4 వేలు ఉండేది. ఇవాళ పడమర బైపాస్ పక్కన గజం 20 వేలకు తక్కువ లేదు. 150 గజాల స్థలం 30 లక్షలు అయినట్టు. ఈ లెక్కన ఈ ఏరియాలో సపోజ్ 12 లక్షలు పెట్టి 150 గజాల స్థలం కొన్నట్లైతే తక్కువ సమయంలోనే 18 లక్షలు లాభం పొందవచ్చు. కనీసం 15 లక్షలైనా లాభం పొందవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

### మిడిల్ క్లాస్ వారికి మంచి ఛాన్స్:

విజయవాడబెంజ్ సర్కిల్ నుంచి కంకిపాడు వరకూ అనేక షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజీలు ఉన్నాయి. డాక్టర్లు, ఎన్ఆర్ఐలు ఈ ఏరియాలో స్థలాలు కొనుక్కున్నారు. ఏడాదిలో 50 శాతం నివాసాలు అనేవి పూర్తయ్యే ఛాన్స్ ఉంది. అప్పుడు స్థలాలకు డిమాండ్ అనేది పెరిగిపోతుంది. ఇక్కడ 100, 150, 200, 300 అంతకంటే ఎక్కువ చదరపు గజాలుగా విభజించి ప్లాట్స్ ని విక్రయిస్తున్నారు. విజయవాడ-బందర్ హైవేలో కంకిపాడు దగ్గర ప్రొద్దుటూరులో తక్కువ ధరకు ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉన్నాయి. మిడిల్ క్లాస్ వారికి ఇంతకంటే మంచి ఛాన్స్ దొరకదు.

# వైసీపీ అలా.. కూటమి ఇలా.. పవర్ లోకి వచ్చేది మాత్రం ఆ పార్టీనే..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత రెండు మూడు నెలల నుండి ఎలక్షన్ల కారణంతో వాడి వేడి వాతావరణం నెలకొంది. మే 13 వ తేదీన రాష్ట్రమంతటా ఎలక్షన్లు పూర్తి అయ్యాయి. దానితో ఎలక్షన్లలో ఓటింగ్ పర్సంటేజ్ ఎంత జరిగింది? దానిలో మహిళలు ఎంత? పురుషులు ఎంత? వృద్ధులు ఎంత? యువకులు ఎంత? వాటిలో ఎవరికి ఎంత శాతం ఓట్లు పడే అవకాశాలు ఉన్నాయి. ఎవరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశాలు ఉన్నాయి. ఇలా అనేక సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. ఇక ఎవరి వైపు ఆంధ్ర ప్రజలు మొగ్గు చూపారు. ఎవరు గెలిచే అవకాశాలు ఉన్నాయి అనే వివరాలను కొన్ని తెలుసుకుందాం. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి అయినటువంటి జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు మహిళలకు , వృద్ధులకు , రైతులకు అనేక పథకాలను అందించారు. ఇక వీరితో పాటు మరి కొంత మంది కి కూడా కొన్ని పథకాలను అందించారు. ఇలా వైసీపీ ప్రభుత్వం అందించిన పథకాలను అందుకుంటున్న వారు దాదాపుగా ఈ పార్టీకే ఓటు వేసే అవకాశం ఉంది. ఇక యువత ఎక్కువ శాతం పవన్ కళ్యాణ్ సైడ్ నిలబడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దానితో కూటమి సైడ్ పవన్ వల్ల ఎక్కువ ఓట్లు పడే అవకాశం ఉంది. అలాగే పవన్ కాపు సామాజిక వర్గ వ్యక్తి కావడంతో కాపు సామాజిక వర్గ ఓట్లు కూటమి సైడు వచ్చే అవకాశం ఉంది. మైనార్టీ సామాజిక వర్గ ఓట్లు వైసీపీ కి పడే అవకాశం ఉంది. కమ్మ సామాజిక వర్గం ఓట్లు కూటమి సైడ్ పడే అవకాశం ఉంది. బ్రాహ్మణ ఓట్లు బీజేపీపార్టీ వల్ల కూటమి కి పడే అవకాశం ఉంది. ఇక మొత్తం పరిస్థితులను బట్టి చూస్తే కొంత శాతం వైసీపీపార్టీ సైడ్ ఎడ్జ్ కనిపెడుతూ ఉంటే , మరొక కొంత కూటమికి ఎడ్జ్ కనబడుతుంది. మరి ఏ పార్టీ సంపూర్ణ మెజారిటీని తెచ్చుకొని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫామ్ చేస్తుంది అనేది తెలియాలి అంటే రిజల్ట్ డే వరకు వేచి చూడాల్సిందే.

# రైతు రుణమాఫీపై స్పష్టత ఇవ్వాల్సిందే..



హైదరాబాద్, : రైతుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరించారని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రైతులు అనేక రకాలుగా పంటనష్టపోయారన్నారు. నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని మొక్కుబడిగా చెప్పిన ప్రభుత్వం ఆ తరువాత పట్టించుకోలేదన్నారు. అనేక మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించలేదన్నారు. బోనస్‌పై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదని అన్నారు. గతంలో కేసీఆర్ రుణమాఫీ చేస్తానని పదేళ్ల పాటు నాన్చారని.. పదేళ్ల తరువాత కూడా ఇప్పటికీ రుణమాఫీ కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసేందుకు కొత్తగా కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చెబుతున్నారని.. కార్పోరేషన్ ద్వారా అప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎంకు మించి రుణాలు తీసుకుందని.. రుణమాఫీ ఎలా చేస్తారో స్పష్టత ఇవ్వలేక పోతున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభం దిశగా అడుగులు వేస్తోందన్నారు. రైతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్‌ను రేవంత్ రెడ్డి నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు సబ్ స్టేషన్‌లలో పర్యటించి విద్యుత్ సరఫరా విషయాలు తెలుసుకోవాలని హితవుపలికారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య బంధం ఎన్నికల్లో బయటపడిందన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కేసీఆర్ కాపాడారని తెలిపారు. బీజేపీ గెలుపు అడ్డుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని బీజేపీ నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

# సీట్ల లెక్క తేల్చిపడేసిన జగన్..?



ఏపీ ఎన్నికల ఫలితాలపై సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో ఇంకోసారి తామే అధికారంలోకి రాబోతున్నామని సీఎం వైఎస్ జగన్ అన్నారు.ఈసారి ఎన్నికల ఫలితాల్లో 22 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రశాంత్ కిషోర్ కూడా అంచనా వేయని విధంగా సీట్లు రాబోతున్నాయని జగన్ అన్నారు.జగన్ గురువారం విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని ఐ ప్యాక్ కార్యాలయంలో టీం సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ కోసం పని చేసినందుకు ఐ ప్యాక్ టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులతో మాట్లాడుతూ మరోసారి ఏపీలో అధికారంలోకి వస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ ఫలితాలు చూసి దేశం మొత్తం షాక్ కాబోతుందని ఏపీ సీఎం వైస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ప్రభుత్వంలో ఈ ఐదేళ్ల కంటే ఎక్కువగా ప్రజలకు మేలు చేద్దామన్నారు ఏపీ సీఎం వైస్ జగన్. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలానే కొనసాగుతుందని పేర్కొన్న జగన్ ఎక్కువ సీట్లే సాధించబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఈ ఐదేళ్లకు మించిన గొప్ప పాలన అందిస్తామని.ఐ ప్యాక్ టీం చేసిన సేవలు వెలకట్టలేనిదని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు ఏపీ సీఎం వైస్ జగన్. ఐప్యాక్ టీం కు సంబందించి మీరు ఏడాదిన్నరగా అద్భుతంగా పనిచేశారు. మీ కృషి వల్లే టార్గెట్‌ను సాధించగలుగుతున్నాం. రిషీ చేసిన ఎఫర్ట్ కూడా చాలా గొప్పది. చాలా మందికి ప్రశాంత్ కిషోర్ ఏం చేస్తున్నారో తెలియడం లేదు. ప్రశాంత్ కిషోర్ కన్నా రిషీ టీం చాలా వర్త్. ఏపీ రిజల్ట్స్ దేశంలోని ప్రతీ ఒక్కరిని ఆశ్చర్యపరుస్తాయి. జూన్ 4న వచ్చే నెంబర్లు గతంలో ప్రశాంత్ సాధించిన వాటికన్నా గొప్పగా వస్తాయి. ఎన్నికల తరువాత కూడా మీ టీం సేవలు కొనసాగించండి అని సీఎం జగన్ కొనియాడారు.


# సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు చోట్ల వర్షం

రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పలు చోట్ల వర్షం కురిసింది. సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు వట్‌పల్లి, కోహిర్ మండలాల్లో వర్షం కురిసింది. మెదక్ జిల్లా నర్సాపూర్,




పాపన్నపేట మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వాన పడింది. సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం కురిసింది. అరగంట వ్యవధిలో సంగారెడ్డి పట్టణం తడిసి ముద్దయింది. రోడ్లపై భారీగా పారుతున్న వరద నీటితో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట వర్షపు నీరు భారీగా నిలిచింది. పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో డ్రైనేజీలు పొంగిపొర్లుతుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గాలి దుమారానికి పలు చోట్లు చెట్ల కొమ్మలు విరిగిపడగా.. బారికేడ్లు నెలకొరిగాయి. సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వరిపొలాలు కోసి ధాన్యాన్ని కుప్పగా పోసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా చాలా ప్రాంతాల్లో ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి.

# ఉదారవాదపు సంక్షోభం



ప్రతీ రాజకీయ కార్యాచరణ ప్రక్రియా ఏదో ఒక ఒక రాజకీయ తాత్విక సిద్ధాంతం చూపే వెలుగులో కొనసాగుతూ వుంటుంది. ప్రత్యేకించి ప్రస్తుత ఆధునిక కాలంలో ప్రతీ రాజకీయ తాత్విక సిద్ధాంతమూ ప్రపంచంలో వ్యక్తం ఔతున్న ఆర్థిక ధోరణులను విశ్లేషిస్తుంది. ఆ విశ్లేషణ ఆధారంగా ఆ తాత్విక సిద్ధాంతం కొన్ని లక్ష్యాలను నిర్దేశిస్తుంది. ఆ లక్ష్యాలను సాధించడానికి పోరాడవలసి వుంటుంది. ఆ పోరాటాన్ని సంబంధిత రాజకీయ కార్యాచరణ ప్రక్రియ ద్వారా నిర్వహిస్తారు. అలా నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కష్టతరం కావచ్చు. కొన్ని పరిస్థితుల్లో చాలా కష్టం కూడా కావచ్చు. ఆ కష్టాలు ఆ రాజకీయ కార్యాచరణ ప్రక్రియకు ఆటంకంగా ఉంటాయి. కాని ఆ ఆటంకాలను బట్టి ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో పడింది అన్న నిర్ధారణకు రాలేము. ఒకానొక లక్ష్యాన్ని సాధించడంలో ఉండే కష్టాలను బట్టి ఆ సిద్ధాంతం సంక్షోభంలో ఉంది అని చెప్పలేం. ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతంలోనే పరిష్కరించలేని అంతర్గత వైరుధ్యం తలెత్తినప్పుడు, ఆ వైరుధ్యాన్ని పరిష్కరించడం కోసం ఆ సిద్ధాంతం ప్రతిపాదించే మార్గం అదే సిద్ధాంతంలోని మరో అంశానికి భిన్నంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ రాజకీయ తాత్విక సిద్ధాంతం సంక్షోభంలో ఉందని అంటాం. మార్క్సిజం ముందుకు తెచ్చిన రాజకీయ తాత్విక సిద్ధాంతం నిర్దేశించిన సోషలిజం లక్ష్యాన్ని సాధించడం ప్రస్తుత పరిస్థితులలో మరింత కష్టతరంగా మారింది. వామపక్ష శక్తుల బలహీన పడ్డాయి. కాని ఈ ఆటంకాలను బట్టి మార్క్సిజం ఒక సిద్ధాంతంగా సంక్షోభంలో చిక్కుకుంది అని నిర్ధారించడానికి లేదు. కాని ఉదారవాదం అనే రాజకీయ సిద్ధాంతం మాత్రం ఒక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఉదారవాదం మానవ స్వేచ్ఛ అనే లక్ష్యాన్ని నిర్దేశించి దానిని సాధించడానికి మార్గాన్ని ప్రతిపాదించింది. కాని ఆ మానవ స్వేచ్ఛను ఉదారవాదం తనకు ప్రాణప్రదం అయిన ప్రస్తుత వ్యవస్థ కొనసాగుతుండగా సాధించడం అసాధ్యంగా పరిణమి ంచింది. ఈ ఆర్థిక వ్యవస్థ పరిణామం చెందే క్రమంలోనే తలెత్తిన ఈ వైరుధ్యానికి ఉదారవాదం దగ్గర సమాధానం ఏదీ లేదు. ఇదే ఉదారవాద సిద్ధాంతం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సిద్ధాంత సంక్షోభపు సారం. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ కాలంలో బోల్షివిక్ విప్లవం విజయవంతం అయింది. దీనికి ప్రతిస్పందనగా ఆధునిక ఉదారవాదం ఒక సిద్ధాంతం గా ముందుకొచ్చింది. ఆ కాలంలో తలెత్తిన సంక్షోభాలకు గాని, భవిష్యత్తులో తలెత్తబోయే సంక్షోభాలకు గాని, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థ పరిధిని దాటకుండానే ఏవిధంగా పరిష్కరించవచ్చునో మార్గం చూపిన సిద్ధాంతంగా ఈ ఆధునిక ఉదారవాదం ముందుకొచ్చింది. పాశ్చాత్య దేశాలలో ఉనికిలో ఉన్న ఉదార ప్రజాస్వామ్యం, పెట్టుబడిదారీ విధానం-ఈ రెండింటికీ తోడు రాజ్యం జోక్యం చేసుకుంటే అప్పుడు అది మానవ స్వేచ్ఛను సాధించగల అత్యుత్తమ చట్రం ఔతుంది అని అది విశ్వసించింది. పాశ్చాత్య దేశాలలో అమలౌతున్న ఉదార ప్రజాస్వామ్యంలోని వ్యవస్థలలో రాజ్యం అనేది ఒక 'వర్గ' రాజ్యంగా ఉండదని, అది ఒక సామాజిక హేతుబద్ధతను వ్యక్తం చేసే రూపంగా ఉంటుందని, మరే ఇతర సామాజిక వ్యవస్థలలో కన్నా ఇందులోనే ఆ హేతుబద్ధత బాగా వ్యక్తం ఔతుందని ఉదారవాదం భావించింది. అందుచేత అటువంటి ఉదారవాద ప్రజాస్వామ్య రాజ్య వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోగులుగుతుందని, ఆ విధమైన జోక్యం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థలో అప్రయత్నంగా దొర్లే లోపాలను అది సరి చేయగలుగుతుందని భావించింది. అంతేకాక, అటువంటి లోపాలు ఏవీ ఒకవేళ తలెత్తకపోయినా, సామాజిక హేతుబద్ధత కోరుకునే విధంగా అందుకు కట్టుబడి వ్యవహరించేలా పెట్టుబడిదారీ వ్యవస్థ ను కట్టడి చేయగలుగుతుందని భావించింది. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవాడు జాన్ మేనార్డ్ కీన్స్. ఈ ఆంగ్లేయ ఆర్థికవేత్త ఈ సిద్ధాంతానికి నయా ఉదారవాదం అని నామకరణం చేశాడు. అంతకు ముందు కాలంలో ఉదారవాదం అనే సిద్ధాంతం ఉనికిలో ఉంది. ఆ పాత ఉదారవాదానికి ఈ కొత్త ఉదారవాదం భిన్నంగా ఉంటుంది. పాత ఉదారవాద సిద్ధాంతాలన్నీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం వీలైనంత పరిమితంగానే జోక్యం కల్పించుకోవాలని చెప్పాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఎప్పుడూ "దాదాపు పూర్తి స్థాయి"లో ఉపాధి కల్పన కల్పిస్తూ వుంటుందన్న పొరపాటు అభిప్రాయంతో ఆ పాత సిద్ధాంతాలు ఉండేవి. ఉదారవాదపు ప్రస్తుత కొత్త రూపం ఎంతవరకూ సహేతుకమైనది అని గాని, ఈ వాదం పెట్టుబడిదారీ వ్యవస్థ చట్రం లోపల చెల్లుతుందా లేదా అన్నది కాని నేనిప్పుడు చర్చించబోవడం లేదు (నిజానికి ఈ నయా ఉదారవాదం ఇప్పుడు ఎంత మాత్రమూ చెల్లదు. ఎందుకంటే ఈ నయా ఉదారవాదం సామ్రాజ్యవాదం అనే ఒక పెట్టుబడిదారీ దశను ఏ మాత్రమూ పరిగణనలోకి తీసుకోలేదు, దానిని గుర్తించలేదు, ఊహించనూ లేదు.). కాని ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడి యావత్తూ ప్రపంచీకరించబడ్డాక ఈ సిద్ధాంతం ఏ మాత్రమూ చెల్లదు. నయా ఉదారవాదం ప్రకారం దేశ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం జోక్యం చేసుకోవాలి. ఈ రాజ్యం ఎప్పుడూ జాతి రాజ్యంగానే ఉంటుంది. ఏ దేశానికి ఆ దేశం ఒక రాజ్య వ్యవస్థను కలిగి వుంటుంది. ఒకసారి ద్రవ్య పెట్టుబడి ప్రపంచీకరించబడిన తర్వాత ఈ పెట్టుబడి చెప్పినట్టు దానికి లోబడి ఆ యా జాతి రాజ్యాలు వ్యవహరించాలే తప్ప ఆ రాజ్యాల నియంత్రణకు ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి లోబడి నడుచుకోదు. ఒకవేళ ఏ రాజ్యం అయినా నియంత్రించడానికి పూనుకుంటే, ద్రవ్య పెట్టుబడి అక్కడి నుంచి పలాయనం చిత్తగిస్తుంది. అందుచేత రాజ్యం ఇంకెంత మాత్రమూ సామాజిక హేతుబద్ధతకు ప్రతిరూపంగా వ్యవహరించలేదు. నయా ఉదారవాదం ప్రతిపాదించబడినప్పుడు ఆ యా దేశాల పరిధుల్లోనే అక్కడి పెట్టుబడి కార్యకలాపాలు ప్రధానంగా కొనసాగేవి. కీన్స్ తన సిద్ధాంతాన్ని గురించి చర్చిస్తున్న కాలంలో ఈ విషయాన్నే ప్రత్యేకించి చెప్పేవాడు. కాని పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరించడం పెరిగాక ఈ ప్రాతిపదిక ఇంకెంత మాత్రమూ పనికిరాకుండా పోయింది. ఇప్పుడు ఒకవేళ దేశంలో ప్రజలందరూ కోరుతున్నారు గనుక సామాజిక హేతుబద్ధత ప్రాతిపదికన మన దేశం వరకూ ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిని నియంత్రిద్దాం అని ప్రభుత్వం భావించినా, అందుకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒప్పుకోదు. అందుచేత ఉదారవాద సిద్ధాంతపు ప్రస్తుత సంక్షోభపు మూలాలు ప్రపంచీకరణ అనే ప్రక్రియలో ఉన్నాయి. ఐతే నయా ఉదారవాద సంక్షోభం ఫలితంగా భారీ స్థాయిలో నిరుద్యోగం తలెత్తినప్పుడే ఈ సిద్ధాంతమూ సంక్షోభంలో చిక్కుకుందన్న సంగతి స్పష్టంగా బైటపడింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆయువు పట్టు అంతా ఈ నిరుద్యోగ సమస్య దగ్గరే ఉంటుందని కీన్స్ కూడా భావించాడు. రాజ్యం జోక్యం చేసుకుని దానిని గనుక పరిష్కరించకపోతే బోల్షివిక్ విప్లవం తరహాలో మొత్తం పెట్టుబ డిదారీ వ్యవస్థలో విప్లవాలు సంభవిస్తాయని హెచ్చరించాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలో మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు మించి జరిగే అధికోత్పత్తి ఫలితంగా ఏర్పడే సంక్షోభానికి పరిష్కా రంగా డిమాండ్‌ను పెంచాలని కీన్స్ సూచించాడు. డిమాండ్‌ను పెంచేవిధంగా రాజ్యం జోక్యం ఉండాలని ప్రతిపాదించాడు. అందుకోసం రాజ్యం తన ఖర్చును పెంచాలని, ఆ ఖర్చుల కోసం అవసరమైన ఆదాయాన్ని, పన్నులను పెంచడం ద్వారా రాబట్టాలని చెప్పాడు. సంపన్నుల మీద అదనంగా పన్నులను వేయడం సాధ్యం కాకపోతే ప్రభుత్వం లోటు బడ్జెట్ ద్వారా ఖర్చు పెంచాలని చెప్పాడు. శ్రామిక ప్రజల మీద అదనంగా పన్నులను విధిస్తే వారు మామూలుగా సరుకులను కొనుగోలు చేయడానికి వినియోగించే సొమ్ము నుంచే ఆ పన్నులు చెల్లించవలసి వస్తుంది. అప్పుడు మార్కెట్‌లో డిమాండ్ తగ్గుతుంది. అందుచేత శ్రామిక ప్రజల మీద అదనపు పన్నులను విధించడం వలన డిమాండ్ పెరగదు. సంక్షోభమూ నివారించబడదు. ఐతే రాజ్యం డిమాండ్‌ను పెంచడం కోసం చేయవలసిన అదనపు ఖర్చుకు సరిపడా ఆర్థిక వనరులను సమీకరించడానికి కీన్స్ ప్రతిపాదించిన రెండు మార్గాలూ ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి అంగీకారం కావు. అది సంపన్నుల మీద అదనపు పన్నులను విధించడానికీ ఒప్పుకోదు, బడ్జెట్‌లో ద్రవ్య లోటు పెంచడానికీ ఒప్పుకోదు. అంటే సంక్షోభ నివారణకు రాజ్యం ఏ విధంగానూ జోక్యం చేసుకోరాదన్నదే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి భావిస్తుంది. అందుచేత కీన్స్ ప్రతిపాదించిన నయా ఉదారవాదం పెట్టుబడి ప్రపంచీకరణ జరిగిన ప్రస్తుత కాలంలో పనికిరాకుండా పోయింది. నయా ఉదారవాద విధానాలు కొనసాగడానికి ముందు దారి లేకుండా మూసుకు పోయింది. ఇది నయా ఉదారవాద రాజకీయ, తాత్విక సిద్ధాంతానికి పట్టిన సంక్షోభం. ఈ ఆర్థిక సంక్షోభం ఏవిధంగా పరిణమిస్తోందో యూరప్‌ను పరిశీలిస్తే బాగా బోధపడుతుంది. 1970 దశకం మధ్య కాలం వరకూ (అంటే సుమారు 1975 వరకూ) యూరోపియన్ యూనియన్ దేశాలలో నిరుద్యోగం 3 శాతంగా చాలా కాలంపాటు కొనసాగింది. 1970 దశకం చివరి నుండీ, 1980 దశకం అంతా ఈ నిరుద్యోగం క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఈ కాలంలోనే అక్కడ ప్రపంచీకరణ క్రమం అమలు మొదలైంది. అలా పెరిగి 7 శాతానికి నిరుద్యోగం చేరింది. (ప్రస్తుతం ఇది 15 శాతంగా ఉంది) అక్కడి ప్రభుత్వాలు జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినా, నిరుద్యోగం తగ్గలేదు. ప్రపంచీకరణ అమలులో ఉన్నాక, ఏ ఒక్క ప్రభుత్వమో విడిగా తన దేశంలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి జోక్యం చేసుకునేందుకు పూనుకుంటే అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో తలపడవలసి వస్తుంది. అప్పుడు ఆ ద్రవ్య పెట్టుబడి సదరు దేశాన్ని విడిచిపెట్టి బైటకు పోతుంది. దానివలన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ చిక్కుల్లో పడుతుంది. ఇలా జరగకుండా ఉండడానికి అన్ని దేశాలూ ఒక దగ్గరకు వచ్చి ఒకే విధమైన విధానాన్ని అమలు చేస్తే అప్పుడు ద్రవ్య పెట్టుబడి బైటకు పోయే అవకాశాలకు చెక్ పెట్టవచ్చు. అన్ని దేశాలూ తమ ఆర్థిక వ్యవస్థల్లో జోక్యం పెంచుకుని నిరుద్యోగాన్ని తగ్గించేందుకు పూనుకోవచ్చు. ఈ విధంగా చేయాలంటే కాస్త ముందో, వెనుకో, ఆ దేశాలు తమ వాణిజ్యం మీద కూడా నియంత్రణ చర్యలు చేపట్టాలి. కొన్ని ఆంక్షలు విధించాలి. ఈ విధంగా చేయడం అంటే అది పెట్టుబడి తన ఇష్టం వచ్చినట్టు సంచరించగల పరిస్థితి లేకుండా చేయడమే ఔతుంది. దీనిని అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి మొత్తంగా వ్యతిరేకిస్తుంది. ఐనా లెక్క చేయకుండా ప్రభుత్వాలు ముందుకు సాగాలంటే, ఆ ప్రభుత్వాలు అంతర్జాతీయ గుత్త పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా తక్కిన వర్గాలను కూడగట్టి ప్రత్యామ్నాయాన్ని రూపొందించాల్సి వుంటుంది. ఆ విధంగా ప్రపంచ దేశాల నడుమ ఒక నిజమైన సమన్వయం ఏర్పడి ఆ యా ప్రభుత్వాలు తమ తమ ఆర్థిక వ్యవస్థల్లో బలంగా జోక్యం కల్పించుకోవాలంటే ఒకవిధమైన అంతర్జాతీయత అవసరం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక స్వతఃసిద్ధమైన లక్షణం ఉంది. ముందుగా అభివృద్ధి చెందిన దేశాలు తమకన్నా వెనుకబడిన దేశాల మీద ఆధిపత్యాన్ని చెలాయిస్తాయి. ఈ మాదిరి ఆధిపత్యం కొనసాగుతున్నంత కాలమూ పెట్టుబడిదారీ విధానంలో అంతర్జాతీయ సమన్వయం, సహకారం నిజమైన అర్థంలో సాధ్యం కాదు. మహా అయితే, సంపన్న పెట్టుబడిదారీ దేశాల వరకూ తమలో తాము ఒకమేరకు సహకరించుకుంటూ, రెండోపక్క వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలలో తాము నిర్దేశించిన ద్రవ్య నియంత్రణ చర్యలు కొనసాగేట్టు చేయగలుగుతాయి. అంటే సామ్రాజ్యవాదం మూడో ప్రపంచ దేశాల మీద తన పట్టును మరింత బిగిస్తుంది. మరి ఆవిధంగా కొన్ని దేశాల మీద సామ్రాజ్యవాదపు పట్టు బిగించడం అంటే ఉదారవాదం ప్రబోధించే మానవ స్వేచ్ఛకు విఘాతం కాదా? అంటే ఉదారవాదం ప్రబోధించే మానవ స్వేచ్ఛకు, పెట్టుబడిదారీ విధానం కొనసాగడానికి నడుమ పొంతన లేకుండా పోవడమే కదా? ఇలా ఎటూ తేల్చుకోలేకుండా ఉన్న పరిస్థితి ఉదారవాద సిద్ధాంత సంక్షోభపు సారాంశం. నిరుద్యోగం విపరీతంగా పెరుగుతూ వున్నప్పుడు, దాని ఫలితంగా శ్రామికుల వేతనాలు కూడా తగ్గిపోతూ వున్నప్పుడు, ఇదంతా కలిసి శ్రమజీవుల జీవితాలను అంతకంతకూ దుర్భరం చేస్తున్నప్పుడు మానవ స్వేచ్ఛ వర్ధిల్లుతోందని ఉదారవాదం చెప్పుకోలేదు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే నయా ఉదారవాద చట్రం పరిధి నుండి బైటపడి ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థను రూపొందించాలి. అంటే ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను దాటి సమాజాన్ని ఒక కొత్త దశ వైపు నడిపించే ప్రత్యామ్నాయ శక్తుల కలయిక జరగాలి (అలా కాకుండా మళ్ళీ నయా ఉదారవాద దశకు ముందు ఉన్న దశవైపు వెనక్కి పోవాలనే వాదన కూడా ఉంది. కాని అలా వెనక్కి పోవడం అంటే మళ్ళీ స్వేచ్ఛాయుత పోటీ నెలకొన్న పెట్టుబడిదారీ దశకు పోవాలని అర్థం. మరి ఆ పోటీ లోంచే కదా గుత్త పెట్టుబడిదారీ దశ వచ్చింది? అక్కడి నుండే కదా ప్రస్తుత సమస్యలన్నీ వచ్చాయి? అందుచేత అది పరిష్కారం కాజాలదు. పోనీ, వెనుకబడ్డ దేశాలను మినహాయించి సంపన్న దేశాల వరకూ సహకరించుకుంటూ నిరుద్యోగాన్ని అదుపు చేయాలనుకుంటే, అది ఉదారవాద ఆదర్శాలకే భిన్నం కదా గతంలో మహా మాంద్యం నెలకొన్నప్పుడు సాంప్రదాయ ఉదారవాదం దిక్కు తోచని స్థితిలో నిస్సహాయంగా ఉండిపోయింది. మళ్ళీ ప్రస్తుతం నెలకొన్న మహా మాంద్యంలో నయా ఉదారవాదం అదే మాదిరిగా నిస్సహాయంగా ఉంది. మరి వేరే ఇతర ఉదారవాదమూ పరిష్కారం చూపడానికి ముందడుగు వేయడం లేదు. అది సాధ్యం కూడా కాదు. ఈ పెట్టుబడిదారీ చట్రాన్ని యథాతథంగా కొనసాగిస్తూ ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం చూపగలిగే మందు ఎక్కడా లేదు.

# నాయకులు బహుపరాక్!



'పురుషులందు పుణ్య పురుషులు వేరని వేమన చెప్పినదానికి లింగబేధాల్లేవు. వేమన అర్థంలో పురుషులంటే మనుషులేనని శాస్త్రకారులు ఎప్పుడో ఖరారు చేసేశారు. కాని ప్రస్తుత సందర్భం వేరు. పాలక పార్టీల నాయకులుగా ఉన్న పురుష పుంగవులు ప్రస్తుత ఎన్నికల్లో తమ తమ పార్టీలను సంక్షోభం నుండి బయట పడేసేం దుకు చేస్తున్న విన్యాసాలు చూస్తే వేమన చెప్పిన పుణ్య పురుషులు వీరు కారని మాత్రం ఘంటాపథంగా చెప్పచ్చు. మొదటి మూడు దశల్లోనే బీజేపీ అడుగు జారినట్టు స్పష్టమైన సంకేతాలొచ్చాయి. నిన్నటి నాలుగో దశతో 378 పూర్తయ్యాయి. దాదాపు బీజేపీ ఆశలు ఆవిరయ్యాయి.ఏ పార్టీ అయినా తమ కేడర్లో ఊపు నింపడానికి కొన్ని ప్రత్యేక డైలాగులు కొట్టడం కద్దు. దాన్ని తప్పుపట్టలేం. కాని అడ్డదారులు తొక్కి మరీ మాట్లాడుతున్న విషయాలు ఇరవై ఒకటో శతాబ్దపు జోకులుగా పేలుతున్నాయి. జనం నవ్వుకుంటున్నారు. గెలిచిన 303 మందిలో 110 మందిని ఈసారి మార్చాల్సిన దౌర్భాగ్యం బీజేపీది. సరిగా పనిచేయలేదని కాదు సుమా! ఈడిలు, సీబీఐల ద్వారా వెంటాడి, వేటాడి తమ వాషింగ్ మెషిన్లో శుభ్రం చేసుకున్న 105 మంది ఇతర పార్టీల జంప్జిలానీలకు టికెట్లివ్వడం కోసం. ఇదేంటని బీజేపీలోనే కుంపటి రగుల్తోంది. గుజరాత్, యూపీల్లో పోలింగ్ 57-58 శాతం మధ్య అఘోరించడమే మోడీ భవిష్యత్తును సీల్ చేసేసింది. తాజాగా పది సీట్లున్న హర్యానా సంక్షోభం అదనం. మొన్న మన రాష్ట్రానికొచ్చిన అమిత్షా ఈసారి దక్షిణాదిన తుడిచి పెట్టేస్తామని ఊదర గొట్టడం చూసి జనం పక్కున నవ్వుకున్నారు. హత్రాస్ ఘటన వంటివి, రగులుతున్న రైతు ఉద్యమం, కేజ్రీవాల్ అరెస్టు, ఉత్తర భారత దేశంలోనే కాదు, చివరికి ఉత్తరప్రదేశ్లో సైతం బీజేపీకి నూకలు చెల్లేట్టున్నాయి. ఇక దక్షిణాదిన స్వీప్ చేయడమేంటని బీజేపీ కార్యకర్తలే ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ ఫ్రస్ట్రేషన్ అంతా బీజేపీ నేతల ఉపన్యాసాల్లో కనపడుతోంది. పచ్చిహిందూ మతోన్మాదుల్లా మాట్లాడు తున్నారు. ఇరవైకోట్ల ఉద్యోగాల గిన్నె బోర్లించేశారు, రైతుల ఆదాయం రెట్టింపు హామీ మట్టిలో కలిసిపోయింది. ప్రభుత్వ రంగాన్ని చంపేస్తానన్న వాగ్దానం మాత్రం విజయవంతంగా అమలైపోయింది. దాంతో పాటు ప్రభుత్వ విద్య, వైద్య రంగాలు కూడా నాశనమై సామాన్యులు అప్పుల పాలౌతున్నారు. లేదా వారి పొదుపు తగ్గిపోయింది. ఇదే తాజా (2022-23) హౌస్హోల్డ్ కన్జంప్షన్ ఎక్స్పెండిచర్ సర్వే బహిర్గతం చేసింది. ఇలాంటి ఆర్థికాంశాల వైతరణిని దాటడానికే రామ్లల్లా ప్రాణ ప్రతిష్ట జరిపింది మోడీ సర్కార్. అయినా ఓట్ల వర్షం కురిసేలా లేదు. పాపం! ఏం చేస్తారు? తెలుగు రాష్ట్రాల్లో కాషాయ జెండాకు ఎదురు లేదని మోడీ, అమిత్షాలు పల్లవిలంకించుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ బుట్ట ఖాళీ అవుతూనే ఉంది. కొందరు బీజేపీలోకి, మరెందరో కాంగ్రెస్లోకి సర్దుకుంటున్నారు. పదవుల ఆశచూపి పోగేసిన జనం ఆపదవే లేకుండా పోయిన తర్వాత ఎందుకుంటారు? అధికారంలో ఉన్నప్పుడు ఫెడరల్ ఫ్రంట్ అన్నారు. ఆ తర్వాత ఏ ప్రత్యామ్నాయ విధానాలూ లేకుం డానే' తృతీయ ప్రత్యామ్నాయం' అన్నారు. తెలంగాణ అస్థిత్వం మీద ఆధారపడ్డ పార్టీని ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి చేశారు. దాని కోసం రెండు, మూడు రాష్ట్రాల్లో ఉమ్మారు, జక్కారు లాంటి ఊడగొట్టిన నాగటి దుంపల్ని పోగేశారు. బీఆర్ఎస్ అధినేతను దగ్గరగా చూసినవారు ఇదంతా క్యాడర్ను నిలబెట్టుకోవడానికే గాక తనను తాను శక్తివంతునిగా చూపడానికేనంటారు. ఆయన పార్టీ ఆయనిష్టం అని కొందరు వాదించచ్చు. దాన్ని కాసేపు ఒప్పు కుందాం. మొదటి మూడు దశల పోలింగు అయిపోగానే బీజేపీ హవాలేదని అర్థమై, రానున్నది ప్రాంతీయ పార్టీల కూటమి ప్రభుత్వమేననీ, 'దేవుడు మేలుచేస్తే' తానూ ప్రధాని రేసులో ఉన్నానని ఉద్ఘాటించి నవ్వుల పాలైనాడు కేసీఆర్. ఎందుకు నగుబాటుకు గురైనాడో ఆయనకు అర్థం కాకున్నా నాలుగు కోట్ల తెలంగాణ వాసులకు తెలియాలి. 37 ప్రాంతీయ, జాతీయ పార్టీలు కాంగ్రెస్తో కలిసి 'ఇండియా' కూటమిలో ఉన్నాయి. మరో 40 దాకా ఎన్డీయేలో భాగస్వాములై బీజేపీతో కలిసున్నాయి. ఏ ప్రాంతీయ పార్టీల గురించి కేసీఆర్ చెప్పేది? చంద్రబాబు, పవన్కళ్యాణ్ల గురించా? బీజేపీతో రహస్య ంగా బాదరాయణ సంబంధం నెరుపు తున్న జగన్మోహన్ రెడ్డితో కేసీఆర్ ఉంటాడా? ఊసరవెల్లిగా రుజువైన నితీష్తోనా? ఆప్, డీఎంకేలు, సమాజ్వాద్ పార్టీ, ఆర్జేడీలు 'ఇండియా' కూటమిలో నుండి బయటికి దూకి కేసీఆర్ చంకనెక్కుతారనుకుంటున్నారా? అసలు ఇప్పటికీ ఫలానా పార్టీని వ్యతిరేకిం చాలనే చిత్తశుద్ధి కేసీఆర్కుందా తాను ప్రధాని అవడం సంగతి ఎలా ఉన్నా.. తాడో లేదో గాని కనీసం బీఆర్ఎస్ను ఒక పార్టీగానైనా మిగల్చాలంటే 'అడ్ హాకిజం' కాకుండా నికరంగా బీజేపీ వ్యతిరేక కూటమిలో నిలబడితే ఆయింత పరువైనా మిగులుతుంది. మన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కేరళకుపోయి విజయన్పై అవాకులు చెవాకులు పేలినా రాష్ట్ర సీపీఐ(ఎం) మాత్రం తాము పోటీ చేసే భువనగిరి తప్ప మిగిలిన పదహారింటా కాంగ్రెస్నే బలపరుస్తామనడం లక్ష్యం నుండి తమ కన్ను తిప్పకపోవడానికి సంకేతం.

# ధోనీ "గాడ్ ఆఫ్ చెన్నై": రాయుడు



హైదరాబాద్: జట్టులో మహేంద్ర సింగ్ ధోనీ ఉంటే చాలు ఆ అభిమానం ఆకాశం తాకుతుంది. ధోనీ ఇప్పటికే భారత్‌కు రెండు వరల్డ్ కప్‌లు అందించడంతో పాటు చెన్నైసూపర్ కింగ్స్ జట్టుకు ఐదు ఐపిఎల్ టైటిళ్ళు అందించాడు. ధోనీ మైదానంలోకి దిగడాంటే చాలు అభిమానానికి హద్దులు అనేవి ఉండవు. ఈ సందర్భంగా చెన్నై మాజీ ఆటగాడు అంబటి రాయుడు మీడియాతో ముచ్చటించారు. తాము సిక్స్, ఫోర్ కొట్టినా అంతగా అభిమానుల నుంచి స్పందన కనిపించదు కానీ ధోనీ సిక్స్ కొట్టడంటే చాలు స్టేడియంలో హంగామా కనిపిస్తుందని రాయుడు తెలిపారు. రవీంద్ర జడేజా ఫోర్, సిక్స్, వికెట్ తీసిన క్రికెట్ అభిమానుల నుంచి స్పందన అంతంత మాత్రమే ఉంటుందని వివరించారులో అతడి కోసం తప్పకుండా గుడులు కడుతారని, మైదా. ధోనీ అభిమానులే సిఎస్‌కెకు అభిమానులు మారారని స్పష్టం చేశారు. గాడ్ ఆఫ్ చెన్నై అంటేనే ధోనీ అని, భవిష్యత్తునంలో ఆటగాళ్లపై పూర్తి నమ్మకం ఉంచే వ్యక్తి అతడు అని రాయుడు కొనియాడారు. అందుకే అతడిని కూల్ అని పిలుస్తారన్నారు. ఐపిఎల్ 2024లో ధోనీ చివరి ఓవర్లలో బ్యాటింగ్ చేస్తూ సిక్స్‌లు, ఫోర్లతో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. ధోనీని చూసేందుకే ప్రేక్షకులు స్టేడియాలకు తరలి వస్తున్నారని చెప్పారు.

## ధోనీ రిటైర్మెంట్‌పై ఓ క్లారిటీ వచ్చింది భయ్యా

# లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌పైనా




ఐపీఎల్ 2024లో భాగంగా ఈ శనివారం మరో హైఓల్టేజ్ మ్యాచ్ జరుగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్‌ను ఢీ కొట్టబోతోంది. ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే- ఈ రెండు జట్లకూ గెలిచి తీరాల్సిన మ్యాచ్ ఇది. ఈ రెండు జట్లకూ ఇదే చివరి మ్యాచ్. ఇందులో ఓడితే ఆర్సీబీ ప్రస్థానం 12 పాయింట్ల వద్దే స్తంభించిపోతుంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరువ అవుతుంది. ఈ మ్యాచ్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు- ఈ ఉదయం బెంగళూరుకు చేరుకుంది కూడా. ఈ రెండు రోజులూ నెట్ ప్రాక్టీస్‌లో మునిగి తేలనున్నాయి ఆర్సీబీ, సీఎస్‌కే. ఈ పరిస్థితుల్లో సీఎస్‌కే బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ.. స్పోర్ట్స్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఆటతీరు, మాజీ కేప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ సహా.. పలు అంశాలను ప్రస్తావించాడు. ప్రత్యేకించి- ధోనీ రిటైర్మెంట్ గురించి తనకు ఉన్న అంచనాలను వెల్లడించాడు. ధోనీ ఇప్పటికీ తన ఛరిష్మాను కోల్పోలేదని, ఇదివరకట్లాగే బ్యాటింగ్ చేస్తోన్నాడని మైక్ హస్సీ పేర్కొన్నాడు. ఈ సీజన్ అంతా ఫామ్‌లో ఉన్నాడని గుర్తు చేశాడు. డెత్ ఓవర్లల్లో ఎలా ఆడాలో సరిగ్గా అలాంటి ఆటే ప్రదర్శిస్తోన్నాడని చెప్పాడు. గత ఏడాది మోకాలికి శస్త్రచికిత్స చేసుకున్నప్పటికీ.. ఈ సీజన్ ఆరంభం నుంచీ దూకుడుగా ఆడుతున్నాడని ప్రశంసించాడు. ధోనీ మరో రెండు ఐపీఎల్ సీజన్లు ఆడొచ్చని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు చెప్పాడు మైక్ హస్సీ. మరో రెండు సీజన్లల్లో ఆడగలిగే ఫిట్‌నెస్‌కు ధోనీ ఉందని చెప్పాడు. ఆడాలని కూడా తాను ఆశిస్తున్నట్లు చెప్పాడు. అతను నిర్ణయం ఏమిటనేది వేచి చూడాల్సి ఉంటుందని, ఒక ఫైన్ మార్నింగ్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తాడని వ్యాఖ్యానించాడు. మోకాలి శస్త్ర చికిత్స వల్ల ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు రావట్లేదని వివరణ ఇచ్చాడు మైక్ హస్సీ. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు రావాలని అభిమానులు కోరుకుంటోన్నారనే విషయం తనకు తన దృష్టికి వచ్చిందని, సర్జరీ వల్ల తాము నిర్ణయం ఆ నిర్ణయం తీసుకోవట్లేదని చెప్పాడు. డెత్ ఓవర్లల్లోనే వస్తాడని, ధోనీలాగా చివరి ఓవర్లల్లో క్లీన్ హిట్ ఎవరూ చేయలేరని అన్నాడు. కేప్టెన్సీ మార్పు వ్యవహారం తనకూ ఆశ్చర్యపరిచిందని మైక్ హస్సీ వ్యాఖ్యానించాడు. సీఎస్‌కే కేప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ అపాయంట్ అవుతున్నట్లు చివరి వరకూ తనకు తెలియదని చెప్పాడు. కేప్టెన్సీ బదిలీ వ్యవహారం సజావుగా సాగిందని, ఎక్కడా ఎలాంటి అసమ్మతి తలెత్తలేదని అన్నాడు.

# కీపర్ బ్యాటర్ గా పంత్ కే ఛాన్స్..



మరికొన్ని రోజుల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ మహా సమరానికి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ సారి విశ్వవిజేతగా నిలవడం కోసం 20 జట్లు పాల్గొంటున్నాయి. ఇక వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న టీమిండియా ఈ సారి పొట్టి కప్‌ను ఎట్టిపరిస్థితుల్లో మిస్ కావొద్దని కసిగా బరిలోకి దిగుతోంది. ఈ మెగా టోర్నీ కోసం రోహిత్ శర్మ సారథ్యంలో 15 మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. వికెట్ కీపర్ స్థానం కోసం కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, దినేశ్ కార్తీక్ నుంచి తీవ్ర పోటీ ఎదురైనప్పటికీ అంతిమంగా రిషభ్ పంత్, సంజు శాంసన్ జట్టులో చోటు సంపాదించారు. రోడ్డు ప్రమాదానికి గురై 15 నెలల పాటు ఆటకు దూరమైన పంత్ ఐపీఎల్‌తో రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే టీ20 వరల్డ్ కప్ భారత తుది జట్టులో పంత్, శాంసన్‌లలో ఎవరు చోటు దక్కించుకుంటారనే చర్చ మొదలైంది. దీనిపై స్పందించిన గౌతమ్ గంభీర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. శాంసన్‌కు నిరాశే మిగులుతుందని, పంత్ తుది జట్టులో చోటు సంపాదించుకుంటాడని చెప్పాడు. శాంసన్‌కు బదులుగా పంత్‌వైపే టీమిండియా మేనేజ్మెంట్ ఎందుకు మొగ్గుచూపుతుందో గంభీర్ వివరించాడు. "పంత్, శాంసన్ ఇద్దరూ ఎంతో నాణ్యమైన క్రికెటర్లు. ఇద్దరికీ అద్భుతమైన నైపుణ్యం సొంతం. అయితే వారిద్దరిలో ఒకరిని ఎంచుకోవాల్సి వస్తే, నేను పంత్‌ను సెలక్ట్ చేస్తా. ఎందుకంటే పంత్ సహజంగా మిడిలార్డర్ బ్యాటర్. మరోవైపు శాంసన్ టాప్ ఆర్డర్ బ్యాటర్. ఐపీఎల్‌లో శాంసన్ మూడో స్థానంలో ఆడుతున్నాడు. కానీ పంత్ మాత్రం అయిదు, ఆరు, అవసరమైతే ఏడో స్థానంలోనూ బ్యాటింగ్‌కు వస్తున్నాడు" "అంతేగాక టీమిండియా కాంబినేషన్‌లో వికెట్ కీపర్‌ను టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా ఉపయోగించరు. మిడిలార్డర్ బ్యాటర్‌గా వాడుకోవాలని చూస్తారు. అందుకే పంత్‌ను ఎంపిక చేశా. అలాగే పంత్ ఎడమచేతి వాటం బ్యాటర్ కావడం వల్ల మిడిలార్డర్‌లో లెఫ్ట్-రైట్ హ్యాండ్ కాంబినేషన్ ఉంటుంది" అని గంభీర్ అన్నాడు. కాగా, ఐపీఎల్-2024లో శాంసన్ 504, పంత్ 446 పరుగులు సాధించారు.

## రిటైర్మెంట్ ప్రకటించిన ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రి



భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. మే16 గురువారం రోజున అంతర్జాతీయ ఫుట్‌బాల్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. జూన్ 6న కోల్‌కతాలో కువైట్‌తో జరిగే FIFA వరల్డ్ కప్ క్వాలిఫైయర్ గేమ్ తనకు చివరి అంతర్జాతీయ ఆట అని చెప్పుకొచ్చాడు. ఫుట్‌బాల్ నుంచి తప్పుకుంటున్న విషయాన్ని సునీల్ ఛెత్రీ సుమారు 10 నిమిషాల నిడివి ఉన్న ఇదే వీడియోలో చెప్పడం విశేషం. 19 ఏళ్ల పాటు ఇండియన్ ఫుట్‌బాల్ కు అతడు సేవలందించాడు. ఇన్నేళ్లలో దేశం కోసం ఇన్ని మ్యాచ్ లు ఆడతానని తాను కలలో కూడా ఊహించలేదని ఈ సందర్భంగా ఛెత్రీ చెప్పాడు. కువైట్ తో జరగబోయే మ్యాచే నా కెరీర్లో చివరిది అని అతడు తెలిపాడు. 2005లో ఫుట్‌బాల్ కెరీర్ లోకి అడుగుపెట్టిన సునీల్ ఛెత్రి.. 150 అంతర్జాతీయ స్థాయి మ్యాచ్ లలో భారత్ తరపున 94 గోల్స్ చేశాడు. పాకిస్థాన్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లోనే తన తొలి అంతర్జాతీయ గోల్‌ను కూడా సాధించాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అత్యధిక గోల్స్ చేసిన టాప్-5 స్కోరర్ల జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు సునీల్ ఛెత్రి. 2022లో ఛెత్రీ ఘనతలను గౌరవిస్తూ ఫిఫా అతని పేరిట కెప్టెన్ ఫెంటాస్టిక్ అనే టైటిల్ తో ఓ డాక్యుమెంటరీ కూడా రూపొందించింది.

# హైదరాబాద్ సన్ రైజర్స్ కీలక పోరుకు వానముప్పు!



హైదరాబాద్ రాజీవ్ స్టేడియం వేదికగా సన్ రైజర్స్ ఆడే ఐపీఎల్ ప్రస్తుత సీజన్ ఆఖరి లీగ్ మ్యాచ్ కు వానముప్పు పొంచి ఉంది. మాజీ చాంపియన్ హైదరాబాద్ సన్ రైజర్స్ ను ఓ వైపు ప్లే-ఆఫ్ బెర్త్ ఊరిస్తుంటే..మరోవైపు వరుణదేవుడు భయపెడుతున్నాడు. హోంగ్రౌండ్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఈ రోజు రాత్రి 7-30కి ప్రారంభం కావాల్సిన ఈ కీలక పోరులో మరో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ ప్రత్యర్థిగా ఉంది.

## 66వ మ్యాచ్ కు హైదరాబాద్ ఆతిథ్యం...

ప్రస్తుత సీజన్ డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ లో భాగంగా జరిగే 66వ మ్యాచ్ కు హైదరాబాద్ రాజీవ్ స్టేడియం వేదికగా నిలిచింది. అంతేకాద..హైదరాబాద్ వేదికగా జరిగే ప్రస్తుత సీజన్ ఆఖరి హోమ్ మ్యాచ్ కూడా ఇదే కావడం విశేషం. ఇప్పటి వరకూ ఆడిన మొదటి 12 రౌండ్ల మ్యాచ్ ల్లో 7 విజయాలు, 5 పరాజయాలతో 14 పాయింట్లు సాధించిన సన్ రైజర్స్..చివరి రెండు రౌండ్లలో మరో 2 పాయింట్లు సాధించినా ప్లే- ఆఫ్ రౌండ్ చేరుకోగలుగుతుంది. తన మొదటి 13 రౌండ్లలో 5 విజయాలు, 7 పరాజయాలతో 10 పాయింట్లు సాధించడం ద్వారా ఇప్పటికే ప్లే-ఆఫ్ రేస్ నుంచి నిష్క్రమించిన గుజరాత్ టైటాన్స్ కు ప్రస్తుత సీజన్లో ఇదే ఆఖరి లీగ్ మ్యాచ్ కానుంది. ప్లే-ఆఫ్ రౌండ్ చేరకున్నా..ఆఖరి మ్యాచ్ ను విజయంతో ముగించాలన్న పట్టుదల శుభ్ మన్ గిల్ నాయకత్వంలోని గుజరాత్ టైటాన్స్ లో కనిపిస్తోంది.

## వారంరోజుల విరామం తరువాత...

గత వారం రోజుల విశ్రాంతి తరువాత హైదరాబాద్ సన్ రైజర్స్ తన 13వ రౌండ్ మ్యాచ్ కు సిద్ధమయ్యింది. మే8న చివరిసారిగా లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడి..10 వికెట్ల విజయం సాధించిన సన్ రైజర్స్ తగిన విశ్రాంతితో ఇప్పుడు పవర్ ఫుల్ గుజరాత్ టైటాన్స్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ లో గుజరాత్ ను ఓడించగలిగితేనే సన్ రైజర్స్ కు ప్లే-ఆఫ్ రౌండ్ అవకాశాలు మెరుగవుతాయి. గత మ్యాచ్ లో తమ జట్టు విజయలక్ష్యం 167 పరుగుల్ని కేవలం 9.4 ఓవర్లలోనే సాధించిన సన్ రైజర్స్ ఓపెనింగ్ జోడీ ట్రావిస్ హెడ్- అభిషేక్ శర్మ..ఈ రోజు జరిగే ఈ కీలక పోరులో ప్రధానపాత్ర వహించబోతున్నారు. మొదటి వికెట్ కు ఈ ఇద్దరూ ఇచ్చే మెరుపు ఆరంభంపైనే సన్ రైజర్స్ జయాపజయాలు ఆధారపడి ఉన్నాయి. ఇప్పటికే కోల్ కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ ప్లే-ఆఫ్ బెర్త్ లు ఖాయం చేసుకోగా..మిగిలిన రెండు స్థానాల కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ జట్లు ఢీ అంటే ఢీ అంటున్నాయి. ఆఖరి రెండురౌండ్ల మ్యాచ్ ల్లో కనీసం ఒక్క విజయం సాధించినా సన్ రైజర్స్ కు ప్లే-ఆఫ్ రౌండ్ చేరే అవకాశం ఉంది.

## భయపెడుతున్న వాన...

సన్ రైజర్స్- గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ కు వర్షంతో అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. మ్యాచ్ రోజున మధ్యాహ్నం నుంచే వానపడడంతో..రాజీవ్ స్టేడియం సిబ్బంది..వికెట్ తో పాటు అవుట్ ఫీల్డ్ ను సైతం కవర్లతో కప్పి ఉంచారు. గ్రౌండ్లో నీరు నిలిచినా అత్యుత్తమ డ్రైనేజీ సదుపాయం ఉండడంతో మ్యాచ్ సకాలంలో ప్రారంభించగలమన్న ధీమాను నిర్వాహక హైదరాబాద్ క్రికెట్ సంఘం వ్యక్తం చేస్తోంది. ఒకవేళ మ్యాచ్ నిర్ణిత సమయానికి ప్రారంభంకాకున్నా..18 లేదా 16 ఓవర్లకు కుదించి నిర్వహించే అవకాశాలు సైతం లేకపోలేదు. ఈ మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ ఓడినా వచ్చిన నష్టం ఏమీలేదు. అదే సన్ రైజర్స్ ఓడితే మాత్రం ప్లే-ఆఫ్ బెర్త్ క్లిష్టం గా మారిపోతుంది. ఇంపాక్ట్ సబ్ స్టిట్యూట్ నిబంధనను రెండుజట్లూ ఈ మ్యాచ్ లో పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని విజేతగా నిలవాలన్న పట్టుదలతో ఉన్నాయి. హైదరాబాద్ వేదికగా సన్ రైజర్స్- గుజరాత్ టైటాన్స్ తలపడటం ఇదే మొదటిసారి. రెండుజట్ల ఫేస్ టు ఫేస్ రికార్డులు చూస్తే సన్ రైజర్స్ ఒక్కగెలుపుతో ఉంటే..గుజరాత్ 3 విజయాల రికార్డుతో ఉంది. గుజరాత్ స్పిన్ జోడీ రషీద్ ఖాన్, నూర్ మహ్మద్ సత్తాకు హైదరాబాద్ బ్యాటర్లు పరీక్షకానున్నారు. సన్ రైజర్స్ డాషింగ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ సాధించిన మొత్తం 583 పరుగుల్లో 66 శాతం పరుగులు పవర్ ప్లే ఓవర్లలో సాధించినవే కావడం ఓ రికార్డు గా మిగిలిపోతుంది. ట్రావిస్ హెడ్ 385 పరుగులు పవర్ ప్లే ఓవర్లలో సాధించగలిగాడు. మరో ఓపెనర్ అభిషేక్ 71.07 శాతం పరుగులు పవర్ ప్లే ఓవర్లలో సాధించడం ద్వారా సన్ రైజర్స్ విజయాలలో ప్రధాన పాత్ర వహించాడు.

## ఫోర్లు, సిక్సర్ల బాదుడులో రికార్డు..

ప్రస్తుత సీజన్లో రెండు అత్యధిక రికార్డు స్కోర్లు సాధించిన సన్ రైజర్స్ ఫోర్లు, సిక్సర్ల బాదుడులోనూ రికార్డుల మోత మోగించింది. ప్రస్తుత సీజన్ లీగ్ మొదటి 12 రౌండ్ల మ్యాచ్ ల్లో సన్ రైజర్స్ 171 ఫోర్లు, 146 సిక్సర్లతో సరికొత్త రికార్డు నమోదు చేసింది. అభిషేక్ శర్మ 35 సిక్సర్లతో..నంబర్ వన్ సిక్సర్ హిట్టర్ గా నిలిచాడు. ఈ కీలక పోరు గుజరాత్ టైటాన్స్ కు చెలగాటం..సన్ రైజర్స్ కు ప్లే-ఆఫ్ సంకటంగా మారింది. అయితే..హోంగ్రౌండ్ రాజీవ్ స్టేడియంలో ఆడుతున్న కారణంగా సన్ రైజర్స్ స్థాన బలంతో చెలరేగిపోయే అవకాశాలున్నాయి.

# నీరజ్ చోప్రాకు అలవోకగా బంగారు పతకం!




బల్లెంవీరుడు నీరజ్ చోప్రా స్వదేశీ గడ్డపై మూడేళ్ల తరువాత తొలి బంగారు పతకం సాధించాడు. 2024 -ఫెడరేషన్ కప్ లో తిరుగులేని విజేతగా నిలిచాడు. ప్రపంచాన్నే జయించినోడికి దేశాన్ని జయించడం ఓ లెక్కా అన్నట్లుగా ఉంది మన బల్లెం వీరుడు, ప్రపంచ, ఒలింపిక్ క్రీడల విజేత నీరజ్ చోప్రా పరిస్థితి. 2024- పారిస్ ఒలింపిక్స్ కు సన్నాహాలలో భాగంగా భువనేశ్వర్ వేదికగా జరుగుతున్న ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ పోటీల బరిలో నీరజ్ నిలవడం ద్వారా..ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

## 2021 తరువాత స్వదేశంలో...

టోక్యో ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన తరువాత నుంచి నీరజ్ చోప్రా విదేశీ టోర్నీలకు మాత్రమే పరిమితమయ్యాడు. స్వదేశీ టోర్నీలకు దూరంగా ఉంటూ వచ్చాడు. చివరిసారిగా 2021 ఫెడరేషనకప్ టోర్నీలో పాల్గొన్ననీరజ్ ఆ తర్వాత మూడేళ్ల విరామం తరువాత ప్రస్తుత 2024- ఫెడరేషనకప్ టోర్నీ బరిలో నిలిచాడు. కేవలం భారత్ ప్రత్యర్థులతో మాత్రమే తలపడిన నీరజ్ మొదటి మూడు ప్రయత్నాలలో సత్తా చాటుకోలేకపోయాడు. మొదటి మూడు రౌండ్లలో మరో భారత అథ్లెట్ డీపీ మను 82.06 మీటర్లతో అగ్రస్థానంలో కొనసాగాడు. అయితే..నీరజ్ చోప్రా తన నాలుగో ప్రయత్నంలో 82.27మీటర్ల రికార్డుతో అగ్రస్థానానికి దూసుకుపోడమే కాదు..బంగారు పతకం సైతం కైవసం చేసుకోగలిగాడు. 82.06 మీటర్ల రికార్డుతో మను రజత, 75.49 మీటర్లతో ఉత్తమ్ బాలా సాహెబ్ పాటిల్ కాంస్య పతక విజేతలుగా నిలిచారు. 2021 ఫెడరేషన్ కప్ టోర్నీలో 87.80 మీటర్ల రికార్డుతో స్వర్ణ పతకం సాధించిన నీరజ్..2024 టోర్నీలో మాత్రం 82.27 మీటర్ల రికార్డుతో బంగారు పతకం దక్కించుకోడం విశేషం.

## 90 మీటర్ల రికార్డే లక్ష్యంగా...

ప్రస్తుత ఏడాదిలోనే 90 మీటర్ల రికార్డు సాధించడం తన లక్ష్యమని నీరజ్ ప్రకటించాడు. సొంత గడ్డపై మూడేళ్ల తరువాత ఫెడరేషన్ కప్ టోర్నీలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నీరజ్ ప్రకటించాడు. గతవారమే దోహా వేదికగా జరిగిన డైమండ్ లీగ్ తొలి అంచె టోర్నీలో 88.36 మీటర్ల రికార్డుతో రజత పతకం సాధించిన నీరజ్..పారిస్ ఒలింపిక్స్ లో సైతం బంగారు పతకం సాధించాలన్న పట్టుదలతో ఉన్నాడు. 2018 ఆసియాక్రీడల్లోనే 88.06 మీటర్ల దూరం విసిరిన తనను 90 మీటర్ల లక్ష్యం ఎప్పుడు సాధిస్తావని అభిమానులు అడుగుతున్నారని, ఈ ఏడాదే 90 మీటర్ల లక్ష్యం చేరుకోడానికి ప్రయత్నిస్తానని తెలిపాడు. ఫిట్ నెస్ ను కాపాడుకొంటూ..నిరంతర సాధనతో తన సన్నాహాలు సాగుతున్నాయని, పారిస్ ఒలింపిక్స్ లో గట్టి పోటీ ఉంటుందని, గత ఒలింపిక్స్ లో సాధించిన బంగారు పతకాన్ని ప్రస్తుత ఒలింపిక్స్ లో సైతం నిలుపుకోడమే తనముందున్న లక్ష్యమని చెప్పాడు. పారిస్ ఒలింపిక్స్ జులై 26 నుంచి ఆగస్టు 11 వరకూ జరుగనున్నాయి. పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనే భారత అథ్లెట్ల బృందానికి నీరజ్ నాయకత్వం వహించనున్నాడు.


# ధోని వ్యాపారాలు అన్నిన్ని కాదయా!



ఐపీఎల్ ఎవర్ గ్రీన్ స్టార్ మహేంద్ర సింగ్ ధోనీ క్రికెట్ ఫీల్డ్ లో మాత్రమే కాదు..వెలుపలా రాణిస్తూ తన సంపద విలువను వందల కోట్ల మేరకు పెంచుకోగలిగాడు.భారత క్రికెట్ కు 15 సంవత్సరాలపాటు అసమాన సేవలు అందించి..ఐపీఎల్ ప్రస్తుత సీజన్ తో తన పరిపూర్ణ రిటైర్మెంట్ ను ప్రకటించడానికి 42 సంవత్సరాల మహేంద్ర సింగ్ ధోనీ తహతహలాడుతున్నాడు. తన కెప్టెన్సీలో చెన్నై ఫ్రాంచైజీకి ఐదు ఐపీఎల్ ట్రోఫీలు అందించిన మొనగాడిగా గుర్తింపు పొందిన ధోనీ..ప్రస్తుత 17వ సీజన్ తో తన కెరియర్ కు స్వస్తి పలుకనున్నట్లు ప్రచారం జోరందుకొంది. భారత క్రికెట్ కు కొద్ది సంవత్సరాల క్రితమే రిటైర్మెంట్ ప్రకటించిన ధోనీ..ఐపీఎల్ నుంచి విరమించుకొంటే..క్రికెటర్ గా ధోనీ కెరియర్ పరిసమాప్తమయినట్లే అవుతుంది.

## ధోనీ గొప్ప బిజినెస్ మ్యాన్....

ధోనీ ఓ క్రికెటర్ గా ఫీల్డ్ లో ఎంత సమర్థవంతంగా, అసాధారణ తెలివితేటలతో ఉంటాడో..బిజినెస్ మ్యాన్ గా తన వ్యాపార నిర్వహణలో అంతే విజయవంతంగా ఉంటూ వస్తున్నాడు. జార?ండ్ లోని ఓ దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి..క్రికెట్ నే వృత్తిగా చేసుకొన్న ధోనీ గత రెండు దశాబ్దాల కాలంలో వివిధ రూపాలలో 1040 కోట్ల రూపాయల మేర సిరి సంపదలు కూడబెట్టాడు. క్రికెటర్ గా తాను చెమటోడ్చి ఆర్జించిన ప్రతి ఒక్క రూపాయిని లాభసాటి వ్యాపారంలో పెట్టుబడిగా పెట్టి తన వ్యాపారసామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోగలిగాడు. విభిన్నరకాల వ్యాపారాలలో పెట్టుబడులు.. ధోనీ తన ఆర్జనను భిన్నరకాల వ్యాపారాలలో పెట్టుబడిగా ఉంచి..గట్టిగానే సంపాదించగలిగాడు. తెలివైన, విజయవంతమైన వ్యాపారవేత్తగా గుర్తింపు పొందాడు. వివిధ రకాల వ్యాపారాలలో పెట్టుబడులతో పాటు.. బ్రాండ్ ఎండార్స్ మెంట్లు, సోషల్ మీడియా వేదికలను వ్యాపారమార్గాలుగా చేసుకొని తన సంపదను వృద్ధి చేసుకోగలిగాడు. ఐపీఎల్ లో సీజన్ కు ఆరువారాలపాటు చెన్నై ఫ్రాంచైజీకి ఆడుతూ 12 కోట్ల రూపాయల చొప్పున ధోనీ వేతనంగా అందుకొంటూ వస్తున్నాడు. సోషల్ మీడియా వేదికల ఎండార్స్ మెంట్ల కోసం కోటి రూపాయల నుంచి 2 కోట్ల రూపాయల వరకూ, బ్రాండ్ ఎండార్స్ మెంట్ల కోసం 4 కోట్ల నుంచి 6 కోట్ల రూపాయల వరకూ ఫీజుగా అందుకొంటూ రెండు చేతులా సంపాదిస్తున్నాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూనే..సొంతంగా ఓ దుస్తుల బ్రాండ్ ను సైతం ప్రారంభించాడు. సెవెన్ అన్న బ్రాండ్ తో దేశవ్యాప్తంగా దుస్తుల వ్యాపారం మొదలు పెట్టాడు.



## రాంచీలో హోటెల్ వ్యాపారం..

తన సొంత నగరం రాంచీలో హోటెల్ మహీ రెసిడెన్సీ పేరుతో రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నాడు. ఏయిర్ బిఎన్బీ, ఓయో, మేక్ మై ట్రిప్ బ్రాండ్ అంబాసిడర్ గా మాత్రమే కాదు..బెంగళూరు నగరంలో ఓ గ్లోబల్ స్కూలును నిర్వహిస్తున్నాడు. 7 ఐఎన్ కె బ్రూవ్స్ కంపెనీ ద్వారా చాక్లెట్లు, శీతల పానీయాల వ్యాపారం సైతం చేస్తున్నాడు. దేశవ్యాప్తంగా 200 కేంద్రాలలో ధోనీ స్పోర్ట్స్ ఫిట్ పేరుతో జిమ్ చైన్ ను నిర్వహిస్తున్నాడు. చెన్నైకి చెందిన ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కు వైస్ ప్రెసిడెంట్ గా సేవలు అందిస్తూనే..చెన్నైయాన్ ఫుట్ బాల్ క్లబ్ కు కో-ఓనర్ గా వ్యవహరిస్తున్నాడు. కార్ -24 బ్రాండ్ తో కార్ల రీసేల్ బిజినెస్ ను సైతం విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాడు.

## మోటార్ బైక్ లంటే ప్రాణం...

ధోనీకి ఖరీదైన, పురాతనమైన మోటార్ బైక్ లను సేకరించడం అంటే చెప్పలేని ఇష్టం. రాంచీలోని ధోనీ గరాజ్ లో ఉన్నన్ని అపురూపమైన బైక్ లు మరే వ్యక్తి వద్ద లేవంటే ఆశ్చర్యపోవాల్సిందే. ధోనీ దగ్గర ఉన్న విశ్వవిఖ్యాత బైక్ లలో నోర్టాన్ జూబ్లీ 250, కవాసకీ నిన్జా, కాన్ఫెడరేట్ ఎక్స్ 132, హెలీక్యాట్ సైతం ఉన్నాయి. ఇక ఖరీదైన, విలాసవంతమైన కార్లు, జీప్ లు సైతం ధోనీకి ఉన్నాయి. 1980లో మార్కెట్లోకి విడుదలైన రోల్స్ రాయిస్ సిల్వర్ రెయిత్ -2, నిస్సాన్ ఎస్ యూవీ, లాండ్ రోవర్3, వ్యాగన్ సిరీస్, గ్రాండ్ చెరోకీ జీప్ లాంటివి ధోనీ గరాజ్ లో ఉన్నాయి. ధోనీ తెలివిగల క్రికెటర్ మాత్రమే కాదు..తాను సంపాదించిన ప్రతి రూపాయినీ అంతే తేలివితేటలతో పలు రకాల వ్యాపారాలలో పెట్టుబడులుగా ఉంచుతూ..విజయవంతమైన వ్యాపారగా కూడా నిలవటం విశేషం.